# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 170 | బుధవారం 18-06-2025 | పేజీలు : 12 | వెల-3





# కొత్త వైద్య కాలేజీలకు వైసీపీ శాపం

**జగన్ ప్రభుత్వ మితిమీరిన నిర్లక్ష్యంతో ఐదు వైద్య కళాశాలల్లో సౌకర్యాల లేమి**

**పూర్తిస్థాయిలో లేని బోధనా సిబ్బంది**

**అభ్యంతరం వ్యక్తంచేసిన మెడికల్ కౌన్సిల్**

**లోపాలు సరిదిద్దని అప్పటి జగన్ ప్రభుత్వం**

**అడ్మిషన్లకు ముందు సరిచేస్తామని హామీ**

**ఆ తర్వాత పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం**

**ఎన్ఎంసీ నుంచి సర్కారుకు లేఖ**

**వచ్చి వివరణ ఇవ్వాలని ఆదేశం**

**ఢిల్లీ వెళ్లిన సెక్రటరీ, డీఎంఈ**

రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొత్త మెడికల్ కాలేజీలు గత వైసీపీ సర్కారు నిర్వాకం కారణంగా కొరగాకుండా పోయాయి. ప్రచార ఆరాటం కోసం ఏర్పాటు చేసిన ఈ కళాశాలల్లో కనీస వసతులు, సౌకర్యాలు కల్పించకపోవడంతో ఇప్పుడు అనేక సమస్యలు చుట్టుముట్టాయి. వైసీపీ మరో ఏడాదిలో అధికారం కోల్పోతుందనగా హడావుడిగా 5 మెడికల్ కాలేజీలకు నేషనల్ మెడికల్ కౌన్సిల్(ఎన్ఎంసీ) నుంచి అనుమతులు తీసుకువచ్చారు. అయితే.. ఈ అనుమతులు ఇచ్చేందుకు ఎన్ఎంసీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. మెడికల్ కాలేజీలకు అవసరమైన భవనాలు నిర్మించలేదని, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు లేవని పేర్కొంటూ తొలుత ఆయా కాలేజీలకు అనుమతి ఇవ్వలేదు. అయితే, అప్పటి జగన్ ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల మెడికల్ కాలేజీలకు అనుమతులు తెచ్చింది. అలా అనుమతులు తెచ్చుకునే సమయంలో.. ఆయా కాలేజీలకు రెండేళ్లలో భవనాలు పూర్తి చేస్తామని, ఫ్యాకల్టీని నియమిస్తామని, క్లినికల్, నాన్ క్లినికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఎన్ఎంసీ ఆ ఐదు మెడికల్ కాలేజీల్లో అడ్మిషన్లకు కండిషనల్‌గా అనుమతులిచ్చింది. కానీ, ఆ తర్వాత.. ఎన్ఎంసీ పెట్టిన కండిషన్లపై వైసీపీ ప్రభుత్వం ఏమాత్రం




**భర్తీ కానీ కీలక పోస్టులు**

**బదిలీలపై ఆశలన్నీ ఆవిరి**

**జిల్లా సహకార అధికారి పోస్టు ఖాళీ**

**రెవెన్యూ, పరిశ్రమలు, దేవదాయ శాఖల్లో ఖాళీలు అనేకం**

# అధికారులు కావలెను!

ప్రభుత్వ శాఖల్లో ఒకేచోట ఐదేళ్లు పూర్తి చేసిన వారు, మూడేళ్లు దాటిన వారికి గత నెల 16 నుంచి ఈ నెల 9 వరకు బదిలీ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఏలూరు జిల్లా నుంచి కొంత మంది అధికారులు వెళ్లడం తప్ప, ఆయా స్థానాల్లో ఎవరూ నియమితులు కాలేదు. వివిధ కార్యాల యాల్లో అధికారులు, సిబ్బందిని కొత్తగా ఏర్పాటైన జిల్లాలకు పంపించారు. ఇక్కడ అవరమైన పోస్టులు భర్తీ కాకపోవడం తో ఉన్నతాధికారులకు తలనొప్పిగా మారింది.

**ఇన్‌చార్జిలతో సరి..!** జిల్లా సాంఘిక సంక్షేమశాఖ జేడీ జయప్రకాష్ బదిలీలకు ముందే రాష్ట్ర కార్యాలయానికి వెళ్లిపోగా, ఆయన స్థానంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎం.ముక్కంటి ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు.



## జాతీయ స్థాయికి మించి పెరిగిన ఏపీ తలసరి ఆదాయం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (%ూూ జవీ చీుతీు జష్ట్రుఅనతీుఝుఎబ చీుఅనబ%) ఇవాళ(మంగళవారం) ప్రణాళిక శాఖపై రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపీ సీఎస్ విజయానంద్, సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఏపీ ఎకానమీ, గ్రోత్ డ్రైవర్స్, జీఎస్డీపీ ప్రొజెక్షన్స్, కీ పెరామేన్స్ ఇండికేటర్లపై సమీక్షించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జాతీయ స్థాయికి మించి ఏపీ తలసరి ఆదాయం పెరిగిందని అధికారులు వెల్లడించారు. 2024-25కు జాతీయ స్థాయిలో సరాసరి తలసరి ఆదాయం 8.7 శాతంగా ఉంటే.. ఏపీ ఆదాయం 11.89 శాతం నమోదు చేసిందని అధికారులు సీఎం చంద్రబాబుకి వివరించారు. తలసరి ఆదాయం, జీఎస్డీపీ, రాష్ట్ర ఆదాయాలు ఎలా పెరుగుతాయనే అంశంపై అధికారులు అంచనాలు రూపొందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# స్థానికంపై బీజేపీ గురి



**ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అధిష్టానం**

**పల్లె, పట్టణం బాట పట్టాలని నేతలకు సూచన**

**కేంద్ర ప్రభుత్వ పథకాలతో జనంలోకి**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. రిజర్వేషన్లు, తదితర అంశాలపై చర్చించిన మంత్రివర్గం, ఏ క్షణమైనా ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికలను అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. ఈ ఎన్నికల్లో సత్తా చాటి రానున్న రోజుల్లో మరింత పట్టు సాధించేందుకు



## ఢిల్లీ చేరుకున్న లోకేశ్

**ఉపరాష్ట్రపతి, కేంద్ర మంత్రులతో నేడు భేటీ**

రెండు రోజుల పర్యటన నిమిత్తం ఢిల్లీ బయలుదేరిన రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి లోకేశ్ మంగళవారం రాత్రి అక్కడికి చేరుకున్నారు. బుధ, గురువారాల్లో ఆయన ఢిల్లీలోనే ఉంటారు. బుధవారం ఉదయం ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌తో లోకేశ్ సమావేశం అవుతారు. అనంతరం కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, ధర్మేంద్ర ప్రదాన్, అర్జున్‌రామ్ మేఘవాల్‌ను కలుస్తారు. గురువారం కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవియాతో భేటీ తర్వాత.. బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో లోకేశ్ సమావేశం అవుతారు.



**విద్యా ఖర్చు.. ఏడాదికి రూ.150కోట్లు**

## కుప్పం మహిళ శిరీషను ఫోన్‌లో పరామర్శించిన సీఎం చంద్రబాబు



**కుప్పంలో దారుణ ఘటన**

**అప్పు తీర్చకుండా ఇంటి నుంచి వెళ్లిపోయిన భర్త భార్యను చెట్టుకు కట్టేసిన వైనం**

**రూ.5 లక్షల ఆర్థికసాయం ప్రకటించిన సీఎం చంద్రబాబు**

**పిల్లలను బాగా చదివించాలని సూచన**

చిత్తూరు జిల్లా కుప్పం మండలం నారాయణపురం గ్రామంలో అప్పు తీర్చలేదని మహిళను చెట్టుకు కట్టేసి అమానుషంగా వ్యవహరించిన ఘటనలో బాధితురాలు శిరీషతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. ఫోన్‌లో మాట్లాడి శిరీషను పరామర్శించి, ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో ఎప్పుడైనా వారి నుంచి వేధింపులు ఎదురయ్యాయా? అని అడిగారు. పలు సందరాల్లో తమను ఇబ్బందిపెట్టారని ఆమె చెప్పింది. ఈ ఘటనలో పిల్లలు, తాను

## యోగా.. ప్రపంచ ఐక్యత స్ఫూర్తికి ప్రతిబింబం



# కొత్త వైద్య కాలేజీలకు వైసీపీ శాపం

దృష్టి పెట్టలేదు. దీంతో ఆయా కాలేజీలు ఎక్కడి గొంగళి అక్కడే అన్నట్టుగా మారాయి. ఆయా కాలేజీల్లో ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం భవన నిర్మాణాలు చేపట్టకపోవడం, ఫ్యాకల్టీ అందుబాటులో లేకపోవడంతో పాటు విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కొరత ఉండడంతో ఎన్ఎంసీ అధికారులు తాజాగా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తాము ఎన్నిసార్లు హెచ్చరించినా కాలేజీల్లో సౌకర్యాల కల్పన చేయడం లేదని, వెంటనే దీనికి సమాధానం చెప్పాలని పేర్కొంటూ ఈ నెల 13న ప్రభుత్వానికి, డీఎంఈకి లేఖలు సంధించారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(డీఎంఈ)ను నిశితంగా ప్రశ్నించారు.

**సమయం ఇస్తారా?** ఎన్ఎంసీ లేఖ నేపథ్యంలో మంగళవారం ఉదయం ఆరోగ్యశాఖ సెక్రటరీ డాక్టర్ మంజుల, డీఎంఈ డాక్టర్ నరసింహం ఆగమేఘాల మీద ఢిల్లీకి పరుగులు తీశారు. బుధవారం ఢిల్లీలో జరిగే సమావేశంలో పాల్గొని ఐదు కాలేజీల్లో ఇప్పటి వరకు చేసిన పనులు, ఫ్యాకల్టీ నియామకం గురించి వివరించనున్నారు. ఐదు మెడికల్ కాలేజీలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, లోపాలను సరిదిద్దేందుకు కొంత సమయం కావాలనీ ఎన్ఎంసీకి విన్నవించనున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం జరిగే సమావేశంలో ఎన్ఎంసీ ఎలాంటి నిర?యం తీసుకుంటుందో చూడాలి. ఎన్ఎంసీ లేవనెత్తిన లోపాలను సరిదిద్దకపోతే విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారనుంది. ఇప్పటికే రెండేళ్ల అడ్మిషన్లు పూర్తి చేశారు. ఇప్పుడు ఐదు మెడికల్ కాలేజీల్లో కలిపి 1,500 మంది ఎంబీబీఎస్ విద్యార్థులున్నారు. ఈ ఏడాది మరో 750 మంది విద్యార్థులు ఆయా కాలేజీల్లో చేరనున్నారు. ఇప్పుడు లోపాలపై ఆగ్రహంతో ఉన్న ఎన్ఎంసీ.. ఆయా కాలేజీల్లో అడ్మిషన్లకు అనుమతి ఇవ్వకపోతే విద్యార్థుల భవిష్యత్తు ఏమిటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**హామీ ఇచ్చి తప్పించుకున్నారు!** ఏ ప్రభుత్వం అయినా ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం కొత్త మెడికల్ కాలేజీల భవనాలు పూర్తి చేసి, ఫ్యాకల్టీని నియమించి, సౌకర్యాలను కల్పించాల్సి ఉంటుంది. ఆ తర్వాతే ఆయా కాలేజీలకు అనుమతుల కోసం అభ్యర్థించాలి. కానీ అప్పటి జగన్ ప్రభుత్వం ఫ్యాకల్టీని నియమించకుండా, భవన నిర్మాణాలు కూడా పూర్తి చేయకుండా, విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా అడ్మిషన్ల ప్రక్రియకు తెరదీసింది. పైగా ఎన్ఎంసీ అనేకసార్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినా.. అక్కడి అధికారులపై ఒత్తిడి తెచ్చి మరీ అనుమతులు తీసుకువచ్చారు. పైగా తాము ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చి మరీ వచ్చారు. ఎన్ఎంసీ అనుమతులు ఇచ్చిన తర్వాత కనీసం ఆ కాలేజీల వైపు కన్నెత్తి చూడలేదు. దీంతో అప్పటి నిర్లక్ష్యం ఇప్పుడు వైద్య విద్యార్థులకు శాపంగా మారింది.

# అధికారులు కావలెను!

జిల్లాలో పది మందికి పైగా తహసీల్దా ర్లు, 14 మంది డిప్యూటీ తహసీల్దార్లు ఇన్‌చార్జులే కొనసాగు తున్నారు. జిల్లా కేంద్రమైన ఏలూరు తహసీల్దార్‌గా డిప్యూ టీ తహసీల్దార్ గాయత్రికి ఇన్‌చార్జిగా పూర్తి అదనపు బా?ధ్య తలు అప్పగించారు. జిల్లా పరిశ్రమల కేంద్రంలో సిబ్బంది కొరతతో జీఎం ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. సూపరింటెం డెంట్, క్లస్టర్ ఇన్‌చార్జులు, డిప్యూటీ డైరెక్టర్ పోస్టులు ఖాళీ గా ఉన్నాయి. కీలకమైన సహకారశాఖాధికారి పోస్టు కూడా మళ్లీ ఖాళీ అయింది. జిల్లా ఆడిట్ అధికారిగా ఉన్న ఆరిమి ల్లి శ్రీనివాస్ ఇన్‌చార్జి డీసీవోగా వ్యవహరించారు. ఆయన భీమవరం డివిజనల్ రిజిస్ట్రార్‌గా బదిలీ కావడంతో ఎవరికీ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించలేదు. సీనియర్ అయిన నూజివీడు డివిజనల్ రిజిస్ట్రార్ రవికుమార్‌కు అప్పగిస్తా రని సమాచారం. 747 దేవాలయాలు పర్యవేక్షించాల్సిన దేవదాయశాఖ కార్యాలయ సూపరింటెండెంట్ పోస్టుతో పాటు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్ పోస్టుల కొరత ఉంది. దేవదాయశాఖ ఏసీ సీహెచ్ రంరారావు బదిలీ కావడంతో కొల్లేటి కోట పెద్దింటమ్మ గుడి ఈవో కూచిపూడి శ్రీనివాస్‌కు పూర్తి అదనపు బా?ధ్యతలు అప్పగించారు. గనులశాఖ అసిస్టెంట్ జియాలజిస్ట్, ఒక టెక్నికల్ అసిస్టెంట్ పోస్టు భర్తీకాలేదు.

**ఆర్ అండ్ బీలో ఇంజనీర్ల కొరత** ఉమ్మడి జిల్లా ఆర్‌అండ్‌బి సర్కిల్‌లో 10 మంది అసిస్టెంట్ ఇంజనీర్ల పోస్టులు ఖాళీగా ఉండిపోయాయి. రహదారులు, ఇతర అంచనాల రూపొందించడం కష్టతరం గా మారింది. కనీసం సచివాలయాల్లో పనిచేస్తున్న ఇంజనీ రింగ్ అసిస్టెంట్లను అయినా తమకు కేటాయించాలని ఆర్ అండ్ బీ ఎస్ఈ కలెక్టర్‌కు ఇటీవల రాతపూర్వకంగా కోరి నట్లు సమాచారం. దీనిపై ప్రభుత్వం, ఆయశాఖల ఉన్నతా ధికారులు ప్రత్యేక ద ృష్టి కేంద్రీకరించాల్సి ఉంది.

# స్థానికంపై బీజేపీ గురి

ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ అందగానే ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణలో అధికారాన్ని చేజిక్కించుకోవాలని అధిష్ఠానం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తోం ది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టుకోసం తిప్పలు పడుతోంది. రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లోగా రాష్ట్రంలో పార్టీని పటి ష్టం చేసేందుకు అడుగులు వేస్తోంది. పార్టీ బలోపేతం కావాలం టే ప్రధానంగా క్షేత్రస్థాయిలో నేతలు, కార్యకర్తలను తయారు చేసుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో బీజేపీ స్థానిక సంస్థలైన గ్రా మపంచాయతీ, మండల, జిల్లా పరిషత్, మునిసిపాలిటీల్లో పాగా వేసేందుకు అడుగులు వేస్తోంది. అందులో భాగంగా కేంద్ర ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివ ృద్ధి కార్యక్రమాలపై విస్త ృతంగా ప్రచారం నిర్వహిస్తూ వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర నాయకత్వం జిల్లా స్థాయి నేతలకు సూచించింది. జిల్లాల వారీగా కేంద్ర, రాష్ట్ర నాయకత్వం ప్రత్యేకంగా ఇన్‌చార్జిలను కూడా నియమించింది. ఈ నేతలం తా నిత్యం స్థానిక నేతలను సమన్వ యం చేసుకుంటూ పార్టీ అభ్యర్థుల ఎంపికతో పాటు అన్ని వ్యవహారాలను పరిశీలించనున్నారు. ఇప్పటికే జిల్లా కార్యవర్గాలతో బీజేపీ ఇన్‌చార్జిలు సమావేశాలు నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. జిల్లాలోని పదాధికారులం తా పల్లె, పట్టణం బాటపట్టాలని పార్టీ అధిష్ఠానం పిలుపునిచ్చింది. ఉమ్మడి జిల్లాల్లో రానున్న ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు కైవసం చేసుకొని బలమున్న చోట పార్టీని మరింత పటిష్టం చేసేందుకు బీజేపీ సన్నాహాలు చేస్తోంది.

**కేంద్రం పథకాలతో క్షేత్రస్థాయికి**

కేంద్ర ప్రభుత్వం పలు అభివ ృద్ధి, సంక్షేమ పథకాల కింద నిధులు విడుదల చేస్తోంది. వీటిపై క్షేత్రస్థాయిలో బీజేపీ విస్తృత ప్రచారం నిర్వహించనుంది. అందులో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని బీజేపీ నేతలు కేంద్రం నుంచి రాష్ట్రానికి పలు పథకాలకు విడుదలైన నిధుల సమాచారాన్ని జిల్లా అధికారుల నుంచి సేకరిస్తున్నారు. రాష్ట్రం, జిల్లా అభివ ృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తోందనే ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఎయిమ్స్ బోర్డు సభ్యురాలిగా ఉన్న మహమూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ఇటీవల యాదాద్రి జిల్లాలోని ఎయిమ్స్‌ను సందర్శించారు. ఎయిమ్స్‌లో జరుగుతున్న పనులపై ఆరా తీశారు. కేంద్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తోందనే ప్రచారం కల్పించేందు కు ఆమె ఎయిమ్స్‌ను సందర్శించిరు. అదేవిధంగా కేంద్ర ప్రభు త్వం ప్రధానంగా ఉపాధి హామీ పథకం, ఆయుష్మాన్‌భవ, తదితర పథకాల కింద నిధులు విడుదల చేస్తోంది. ఏ పథకం కింద ఎంత మేరకు నిధులు మంజూరు చేసిందనే అంశాన్ని జనాల్లోకి తీసుకెళ్లేందుకు బీజేపీ యత్నిస్తోంది. ఉపా?ధి హామీ పథకం కింద యాదాద్రి జిల్లాకు 63 నిర్మాణ పనులకు రూ.8.47కోట్లు, 10 గ్రామపంచాయతీల భవనాల నిర్మాణాలకు రూ.2కోట్లు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణం కోసం రూ.3.12కోట్లు, 27స్కూళ్ల ప్రహరీగోడ నిర్మాణానికి కేంద్రం రూ.3.35కోట్లు విడుదల చేసింది. వీటిపై స్థానిక బీజేపీ నేతలు క్షేత్రస్థాయిలోకి వెళ్లి ప్రచారాన్ని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

**నిధులు మంజూరుచేసిన ప్రధానికి క ృతజ్ఞతలు : డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, బీజేపీ నేత, మాజీ ఎంపీ** కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివ ృద్ధికి పలు సంక్షేమ, అభివ ృద్ధి పథకాల కింద నిధులు విడుదల చేస్తోంది. యాదాద్రి జిల్లాకు కేంద్రప్రభుత్వం ఇటీవల రూ.8.47 కోట్లు విడుదల చేసింది. ఉపాధితో హామీతో పాటు కార్యక్రమాలకు కేంద్రం నిధులు మంజూరు చేసింది. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్ అనే నినాదంతో కేంద్రం అభివ ృద్ధికి బాటలు వేస్తోంది. నిధులు మంజూరుచేసిన ప్రధానమంత్రికి బీజేపీ, జిల్లా ప్రజల తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. స్థానిక ఎన్నికల్లో పట్టుసాధిస్తాం : ఉట్కూరి అశోక్‌గౌడ్, యాదాద్రిభువనగిరి బీజేపీ జిల్లా అధ్యక్షుడు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పట్టు సా?ధిస్తుంది. పట్టణాల్లో పార్టీ బలంగా ఉంది. పల్లెల్లోనూ పార్టీని బలోపేతం చేసే దిశగా క ృషి చేస్తున్నాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అన్ని పార్టీలతో సమ ఉజ్జిగా పోరాడుతుంది. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ అడుగులు వేస్తోంది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివ ృద్ధి పథకాలపై క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని నిర్వహిస్తాం.

## జాతీయ స్థాయికి మించి పెరిగిన ఏపీ తలసరి ఆదాయం

రాష్ట్రం స్వయం సమ ృద్ధి సాధించాలంటే ఏం చేయాలనే అంశంపై డేటా అనలిటిక్స్ చేయాలని సూచించారు. సేవల రంగం అభివ ృద్ధి జరిగేలా ద ృష్టి పెడితే ఆర్థిక సుస్థిరతను సాధించగలమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గ్రామస్థాయిలో కూడా కీ-పెరామేన్స్ ఇండికేటర్లు పెడితే.. క్షేత్రస్థాయిలో పోటీతత్వం పెరుగుతోందని సీఎం చంద్రబాబు చెప్పారు. 15 శాతం వ ృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు చేయడంతో పాటు.. పనితీరును మెరుగుపరుచుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

**స్వర్ణఆంధ్ర విజన్ చర్చ** స్వర్ణఆంధ్ర విజన్ ఏ2047ని పకడ్బందీగా అమలు చేయడం కోసం సీఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ అమలు కోసం యంగ్ ప్రొఫెషనల్స్‌ను నియమించాలని సీఎం నిర?యించారు. 48 నెలల పాటు పనిచేయడానికి ప్రతి నియోజకవర్గానికి ఒక్కొక్కరి చొప్పున యంగ్ ప్రొఫెషనల్స్‌ని నియమించాలని అధికారులకు సూచించారు. ఏపీవ్యాప్తంగా 175 మంది యంగ్ ప్రొఫెషనల్స్ నియామకానికి అనుమతిస్తూ సీఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారు.

## ఏపీలో ఇకపై ప్లాస్టిక్ రహిత నగరాలు: సీఎం చంద్రబాబు

అలాగే.. సర్క్యులర్ ఎకనామి సమీక్షలో సీఎం చంద్రబాబు అధికారులతో చర్చించారు. ఏపీలో ఇకపై ప్లాస్టిక్ రహిత నగరాలు ఉండాలని నిర?యం తీసుకున్నారు. ఈ ఏడాది అక్టోబర్ 2వ తేదీ లోగా ఏపీలోని విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి, 4 ప్రధాన నగరాలతో పాటు మరో 17 కార్పొరేషన్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ని పూర్తిగా అరికట్టాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ నగరాల్లో క్లాత్ బ్యాగ్స్ వినియోగం పెంచాలని సూచించారు. అలాగే 87 పట?ణ ప్రాంతాల్లో 157 రెడ్యూస్-రీయూజ్-రీసైకిల్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

# విద్యా ఖర్చు.. ఏడాదికి రూ.150కోట్లు

పిల్లల ఖర్చులు తల్లిదండ్రులకు తలకు మించిన భారమవుతున్నాయి. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటుచేసినా ప్రైవేట్‌లో చదివించాలన్న తహతహ తల్లిదండ్రులకు చిల్లులు పెడుతోంది. కేవలం పాఠశాల ఖర్చులే ప్రతీ ఏడాది రూ.125 కోట్లకు పైగా ఉంటాయని విద్యారంగ నిపుణులు పేర్కొంటున్నారు. కళాశాలల ఖర్చు కలిపి రూ.25 కోట్ల వరకు ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎన్ని ప్రయాసలుపడి అయినా పిల్లలకు మంచి భవిష్యత కల్పించాలని తల్లిదండ్రులు పడుతున్న తపనను ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు సొమ్ము చేసుకుంటున్నాయి. సూర్యాపేట జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం అనేక గురుకుల పాఠశాలలను ఏర్పాటుచేసింది. ఇం దులో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపిస్తున్నారు. అయితే సీట్లు ఖాళీగా ఉండటంలేదు. ప్రతీ నియోజకవర్గంలో మైనార్టీ, జ్యోతిరావుపూలే బీసీ, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను ఏర్పాటుచేశారు. ఇవేకాక మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కస్తూర్బా, గురుకుల పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు ప్రభుత్వం ఏర్పాటుచేసింది. కొన్ని 6 నుంచి 10వ తరగతి వరకు ఉంటే మరి కొన్ని 5-8వ తరగతి వరకు, మరికొన్ని ఇంటర్ వరకు విద్యనందిస్తున్నాయి. గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో విద్యార్థి ప్రవేశం పొందితే ఇంటర్ వరకు ఉచితంగా చదువుకోవచ్చు. భోజనం, వసతి సౌకర్యం పొందవచ్చు. విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలు మాత్రమే కొనుగోలు చేయాలి. గురుకుల పా ఠశాలలకు ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తారు. వీటి లో సీటు లభించని విద్యార్థులంతా ప్రభుత్వ పాఠశాలలకు మొగ్గు చూపకుండా ప్రైవేట్ వైపు వెళ్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో గతంలో కన్నా నాణ్యమైన విద్యను అందజేస్తున్నా విద్యార్థుల తల్లితండ్రులకు నమ్మకం కలగడంలేదు. ప్రైవేటు వెళ్లే విద్యార్థుల కోసం తల్లిదండ్రులు వెచ్చించే ఖర్చు తారాస్థాయికి చేరింది. అయినప్పటికీ పిల్లల భవిష్యత కోసం ఎంతో ఖర్చు చేస్తున్నారు.

**యూనిఫాం కోసమే రూ.2500** ఇంగ్లీష్ మీడియంలో చదివించాలన్న తల్లిదండ్రుల ఆసక్తిని గమనించిన పాఠశాల యాజమాన్యాలు ముక్కుపిండి వసూలు చేస్తున్నాయి. నర్సరీ తరగతులకు రూ.15వేలు వసూలు చేస్తున్నారు. ఇక పదవతరగతి విద్యార్థికి రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు వసూలు చేస్తున్న విద్యాసంస్థలూ ఉన్నాయి. యూనిఫాం కోసం రూ.2,5 00, పెన్నులు, స్టేషనరీ ఖర్చుల కోసం రూ.1000, పుస్తకాల కోసం రూ. 4 వేల నుంచి రూ.5వేల వరకు, హాస్టల్‌లో ఉంచితే కనీసం రూ.60 వేల నుంచి రూ.80వేలు వరకు ఒక్కో విద్యార్థి నుంచి వసూలు చేస్తున్నారు. ఇద్దరు పిల్లలు ఉంటే ఖర్చు రూ.లక్ష దాటుతోంది. వీటికి తోడు కొన్ని పాఠశాలలు 5వ తరగతి నుంచి మెడిసిన్, ఐఐ టీ ఫౌండేషన అంటూ అధికంగా ఫీజులు వసూ లు చేస్తున్నారు. ముందస్తు కోచింగ్‌ల పేరుతో ఫీజులు వసూలు చేస్తున్నారు. ఇంత వసూలు చేస్తున్నా పిల్లల భవిష్యత కోసం తల్లిదండ్రులు రాజీ పడుతున్నారు.

**అదిరిపోతున్న ఖర్చు** జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ పాఠశాలలో 3వ తరగతి విద్యార్థికి కేవలం పుస్తకాల ఖర్చు రూ.5000 వసూలు చేశారు. ఇవే పుస్తకాలను బయట మార్కెట్లో కొనుగోలు చేస్తే రూ.1200 మించవు. కేవలం ఆ పాఠశాలల్లోనే తీసుకోవాల నే నిబంధనతో నాలుగు రెట్లు అదనంగా చెల్లించాల్సి వస్తోంది. టై, బెల్ట్‌ల ఖరీదు కూడా విపరీతంగా వసూలు చేస్తున్నారని, నర్సరీకి కూడా రూ.25 నుంచి రూ.30 వేల ఫీజులు వసూలు చేసే పాఠశాలలు కూడా జిల్లా కేంద్రంలో ఉన్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. సూర్యాపేట, కోదాడలో ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులను చదివించాలంటే తల్లిదండ్రులు అప్పులు చేయాల్సిన పరిస్థితి తలెత్తింది. 6-10వ తరగతి వరకు వివిధ రకాల ఫౌండేషన్ పేరుతో వసూ లు చేస్తున్న ఫీజులు అధికంగా ఉన్నాయి.

**జిల్లాలో 52 వేల మంది** జిల్లాలో 370 ప్రైవేట్ పాఠశాలలు కొనసాగుతున్నాయి. అనధికారికంగా మరికొన్ని ఉంటాయని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇందులో 1 నుంచి 10వ తరగతి వరకు విద్యనందిస్తున్నారు. ఇం దులో 1వ తరగతికి రూ.40 వేలు తీసుకుంటున్న పాఠశాలలు కూడా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో కొంత తక్కువ మొ త్తంలో ఫీజులు ఉంటుండగా, పట్టణాల్లో ఫీజులు రూ.వేలల్లో వసూలు చేస్తున్నారు. మొత్తం జిల్లాలో 52 వేల మంది ప్రైవేట్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నారు. ఒక్కో విద్యార్థిపై సరాసరి రూ.30 వేల వరకు వసూలు చేస్తున్నారు. ఇందులో అత్యధికంగా ఫీజు ఉంటుండగా, ఆ తర్వాత బస్ చార్జీలు ఉంటున్నాయి.

**ఫీజుల పేరుతో దోపిడీ** ఫీజుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి దోపిడీ చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి. పాఠశాల్లోనే పుస్తకాలు విక్రయిస్తున్న వారిని గుర్తించి గుర్తింపును రద్దుచేయాలి. విద్యాశాఖ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు. ప్రతీ ఏడాది ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల నుంచి రూ.లక్షల్లో వసూలు చేస్తున్నారు. విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి. అధిక ఫీజులను నియంత్రించాలి.

## కుప్పం మహిళ శిరీషను ఫోన్‌లో పరామర్శించిన సీఎం చంద్రబాబు

భయపడుతున్నామని ముఖ్యమంత్రికి బాధితురాలు గోడు వెళ్లబోసుకుంది. ఇటువంటి ఘటన దురద ృష?కరమని, ఇలాంటి వాటిని సహించే ప్రసక్తే లేదని సీఎం స్పష్టం చేశారు. మానవత్వం లేకుండా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చానని చంద్రబాబు అన్నారు. ఇక, శిరీష పిల్లలు ఏం చదువుతున్నారో కూడా సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. వారిని బాగా చదివించాలని సూచించారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటానని....ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. అప్పుల బాధ, ఆర్థిక ఇబ్బందులతో బిడ్డలను చదివించుకోవడానికి ఇబ్బంది పడుతున్న శిరీష పరిస్థితిని తెలుసుకున్న ముఖ్యమంత్రి... అప్పటికప్పుడు ఆమెకు రూ.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ముగ్గురు పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని శిరీషకు ఫోన్‌లో సీఎం హామీ ఇచ్చారు. ఘటన, తదనంతర పరిణామాలపై తనకు నివేదిక ఇవ్వాలని, బాధిత కుటుంబానికి అందుబాటులో ఉండి అవసరమైన సాయం పూర్తిగా అందేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు.

## యోగా.. ప్రపంచ ఐక్యత స్ఫూర్తికి ప్రతిబింబం

యోగా వ్యక్తిగత ఆరోగ్యానికి మాత్రమే కాకుండా.. మానవత్వం, పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ ఐక్యత సూర్తేని కూడా ప్రతిబింబిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మోదీ సందేశంతో కూడిన లేఖను మంగళవారం విడుదల చేశారు. దేశవ్యాప్తంగా ముఖ్యంగా గ్రామీణ ప్రజలందరూ యోగా కార్యక్రమాల్లో పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. 'యోగా మన గొప్ప సాంస్క ృతిక వారసత్వంలో అంతరాగేం. శరీరం, మనస్సు మధ్య సంపూర? సమతుల్యతను సాధించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా సమగ్ర, ప్రశాంత, సంత ృప్తికరమైన జీవనశైలి వైపునకు మార్గనిర్దేశం చేస్తుంది. శారీరకంగా, మానసికంగా సాధికారత పొందిన పౌరులు దేశ నిర్మాణంలో అత్యంత ప్రభావవంతమైన పాత్ర పోషిస్తారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవడంలో యోగా ఒక శక్తివంతమైన సాధనం. యోగా ద్వారా మనం స్వావలంబన, అభివ ృద్ధి చెందిన భారతదేశం అనే మన జాతీయ సంకల్పాన్ని మరింత బలంగా, వేగంగా సాధించగలుగుతాం' అని ప్రధాని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 21న విశాఖపట్నంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోనున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రతి పంచాయతీ పరిధిలో జరిగే ఈ కార్యక్రమంలో ఎక్కువ మంది భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ మహోత్తర కార్యక్రమంలో అందరూ పాల్గొనేలా బహిరంగ ప్రదేశాల్లో సామూహిక యోగా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా పంచాయతీ భవన్, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వంటి ప్రదేశాల్లో నిర్వహించాలని సూచించారు. దీని వల్ల పిల్లలు, యువత, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలు యోగా ప్రయోజనాలు పొంది, ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరుచుకోగలరన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేద్దామని ప్రధాని పిలుపునిచ్చారు.

## ఎయిరిండియా డ్రీమ్ లైనర్లకు క్లియరెన్స్ ఇచ్చిన డీజీసీఏ

ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానాల్లో తరచూ తలెత్తుతున్న సాంకేతిక సమస్యలు, కొన్ని సర్వీసుల రద్దు, అంతరాయాల నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ప్రత్యేక ద ృష్టి సారించింది. ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి, ముఖ్యంగా సుదూర మార్గాలకు వెన్నెముకగా ఉన్న ఈ విమానాల నిర్వహణ సామర్థ్యంపై సమీక్షించింది."మొత్తం 24 బోయింగ్ 787 విమానాలకు అవసరమైన భద్రతా తనిఖీలు నిర్వహించాం. అవన్నీ ప్రస్తుత విమానయాన భద్రతా ప్రమాణాలకు అనుగుణంగానే ఉన్నట్లు తేలింది" అని డీజీసీఏ ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో ప్రయాణికుల భద్రత విషయంలో పెద్దగా ఆందోళనలు లేవని స్పష్టమైంది.అయితే, విమానాల నిర్వహణకు సంబంధించి కొన్ని కీలక లోపాలను డీజీసీఏ గుర్తించింది. ముఖ్యంగా విడిభాగాల లభ్యతలో కొరత, అలాగే ఇంజనీరింగ్, గ్రౌండ్ హ్యాండ్లింగ్ మరియు ఆపరేషన్స్ విభాగాల మధ్య అంతర్గత సమన్వయ లోపాలను ఎత్తి చూపింది. ఈ సమస్యలను తక్షణమే సరిదిద్దుకోవాలని, తద్వారా విమాన ప్రయాణాల్లో జాప్యాలను తగ్గించి, సేవల విశ్వసనీయతను మెరుగుపరచాలని ఎయిర్ ఇండియాకు డీజీసీఏ సూచించింది. టాటా గ్రూప్ ఆధ్వర్యంలో ఎయిర్ ఇండియా పునరుజ్జీవన వ్యూహంలో భాగంగా అంతర్జాతీయ కార్యకలాపాలను విస్తరిస్తోంది. యూరప్, ఉత్తర అమెరికా వంటి కీలక మార్గాల్లో సేవలందిస్తున్న డ్రీమ్‌లైనర్ విమానాలు సంస్థ లక్ష్యాలకు చాలా కీలకం. కోవిడ్ అనంతర ప్రయాణాల రద్దీ నేపథ్యంలో, ఈ విమానాలు నిరంతరాయంగా పనిచేసేలా చూడటం ఎయిర్‌లైన్‌కు అత్యంత అవసరమని, నిర్వహణలో స్థిరత్వాన్ని కాపాడుకోవాలని డీజీసీఏ స్పష్టం చేసింది.

# కీటక జనిత వ్యాధుల నియంత్రణ ప్రోగ్రాం సమీక్ష సమావేశం



## వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 17 :**
ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో కీటక జనిత వ్యాధుల నియంత్రణ ప్రోగ్రాం సమీక్ష సమావేశాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు నిర్వహించారు. గత సంవత్సరం మలేరియా డెంగ్యూ వ్యాధులు ఎక్కువగా నమోదైన గ్రామాలలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలతో ఫీవర్ సర్వే, ఆంటీ లార్వా స్ప్రే, మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ, నీటి నిలువలపై మూతలు పెట్టడం, నీటి గుంటలలో ఆయిల్ బాల్ వేయడం లాంటి చర్యలతో మలేరియా డెంగు వ్యాధులపై నిరంతర నిఘా పెట్టాలని, జిల్లాలో ఏ గ్రామంలోనైనా మలేరియా, డెంగు వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే లార్వాలను తొలగించడం, ఆంటీ లర్వస్ప్రే చేయడం, మెడికల్ క్యాంపులు నిర్వహించడం లాంటి చర్యలు వెంటనే చేపట్టాలని, కీటక జనిత నియంత్రణ కార్యక్రమంలో పనిచేస్తున్న సబ్ యూనిట్ ఆఫీసర్స్ కు సూచించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆంటీ లార్వాస్ప్రే టీనోపాస్ మరియు మలేరియా చికిత్స మందులను అందుబాటులో ఉండేటట్లు చూడాలని తెలిపారు. అంతేగాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మలేరియా పరీక్షలు చేసే మైక్రోస్కోప్ ల పనితీరును సమీక్షించాలని వివరించారు. మండలాల వారిగా పంచాయతీరాజ్ శాఖలోని గ్రామాలలో పనిచేస్తున్న కార్యదర్శులకు కీటక జనిత వ్యాధులైన మలేరియా డెంగు దోమల పుట్టుక మరియు అరికట్టే చర్యలపై , మీటింగ్ నిర్వహించి వివరించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ల నైపుణ్యాన్ని పెంపొందించడానికి అవసరమైన వారికి శిక్షణ కూడా ఇప్పించాలని తెలియజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తలకు మరియు ఆశా కార్యకర్తలకు దోమలు కుట్టకుండా మరియు పుట్టకుండా చేయు చర్యలపై నిరంతర అవగాహన కల్పించే బాధ్యత సబ్ యూనిట్ ఆఫీసర్లదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో కీటకజనిత నియంత్రణ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ చంద్రకాంత్ తల్లి ఆరోగ్యం మరియు పోషకాహార జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ డెమో సంపత్ ఏ ఎం ఓ దుర్గారావు , సురేష్ బాబు సబ్ యూనిట్ ఆఫీసర్స్ డిఇఓ సతీష్ పాల్గొన్నారు.



# "వెన్నుపోటు" పుస్తక ఆవిష్కరణ

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నందవరం, పల్లె వెలుగు జూన్ 17** ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు నందవరం మండల కేంద్రంలో "వెన్నుపోటు" పుస్తక ఆవిష్కరణ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జే. శివారెడ్డి ఆధ్వరంలో మండలంలోని మూడు రోడ్ల కూడలిలో రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె.ఆర్. లక్ష్మీకాంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి, జెడ్పీటీసీ నిఖిల్ చక్రవర్తి, మండల సీనియర్ నాయకులు కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు చాంద్ భాష, మండల ఉపాధ్యాయులు కోటేశ్వర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి పేట శ్రీనివాస్ రెడ్డి తదితరులు పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఏడాది గడుస్తున్నా అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అని విమర్శించారు. సంక్షేమ పాలనను విస్మరించి కక్షసాధక ధోరణితో ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అభివ ృద్ధి, సంక్షేమం పేరుతో అధికారంలోకి వచ్చి, అరాచక పాలనకు తెరలేపిన ప్రభుత్వం రాష్ట్రాన్ని హత్యలు, అత్యాచారాలు, నేరాలకు కేంద్రంగా మార్చిందని పేర్కొన్నారు. ప్రజలపై దాడులు చేసిన టీడీపీ నేతలపై ఒక్క కేసు కూడా నమోదు కాలేదని, వైయస్సార్ కాంగ్రెస్ నేతలపై పాత కేసులను తెరచి జైళ్లకు పంపిస్తూ ప్రజలను రెడ్ బుక్ పాలన పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం సదుపాయాలైన పింఛన్ పెంపు, రైతు భరోసా, నేతన్న నేస్తం, నిరుద్యోగ భ ృతి, ఉచిత బస్సు సేవలు వంటి హామీలను పూర్తిగా విస్మరించిందని, హామీలు కేవలం మాటలకే పరిమితమైపోయాయని తెలిపారు. ఉచిత బస్సు సేవలు జిల్లాలకే పరిమితమై ఉండటం దారుణమని పేర్కొన్నారు. నాడు-నేడు, ఆరోగ్యశ్రీ వంటి ప్రజాప్రయోజన పథకాలు సక్రమంగా అమలుకావడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఒకే ఏడాదిలో రూ.1.54 లక్షల కోట్ల అప్పు చేసిన ఈ ప్రభుత్వం ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా పూర్తిగా అమలు చేయలేదని ఆరోపించారు. గతంలో కోవిడ్ వంటి సంక్షోభ సమయంలోనూ సంక్షేమంపై రాజీపడని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనను గుర్తు చేస్తూ, ప్రస్తుత ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నాశనం చేసిందని విమర్శలు గుప్పించారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటలకు కట్టుబడి ఉండాలని, పాలనలో పారదర్శకత, ప్రజా అనుకూల ధోరణి పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నందవరం సర్పంచ్ సావిత్రి, మిట్ట సోమాపురం సర్పంచ్ నరసింహులు, పెద్ద కొత్తిలి సర్పంచ్ శివన్న, ఎంపీటీసీ కోతి ఈరన్న, హెచ్. బాపురం హరి రెడ్డి, గురూజాల నరసింహ రెడ్డి, రాయిచోటి నరసింహ రెడ్డి, పల్లె శంకర్ రెడ్డి, చిన్న కొత్తిలి సోమన్న, జగ్గాపురం నరసరాజు,ఎల్లా గౌడ్,మీసలా సంపత్ గౌడ్,ధర్మపురం సుధాకర్,యువనాయకులు సూర్యప్రకాష్ రెడ్డి,ఇబ్రహీంపురం ప్రకాష్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.



# అర్ధ శాస్త్రం లో పిహెచ్డి పొందిన దగ్గుపాటి రామాంజులు



**నంద్యాల ప్రతినిధి. జూన్ 17. పల్లె వెలుగు :**అర్థ శాస్త్ర అధ్యాపకుడు దగ్గుపాటి రామాంజులు వెంకటేశ్వర విశ్వ విద్యాలయం నుండి అర్థ శాస్త్రం లో అత్యున్నత డిగ్రీ అయిన పిహెచ్డి పట్టా పొందారు.ఆంధ్రప్రదేశ్ లో పర్యాటక రంగం పాత్ర కర్నూలు జిల్లాలో ఎంపిక చేసిన పర్యాటక కేంద్రాల ప్రత్యేక అధ్యయనం". అనే అంశం పై పరిశోధన చేసి థిసిస్ సమర్పించారు. అర్థ శాస్త్ర ఆచార్యులు డి. క్రిష? మూర్తి ( రిటైర్డ్) పర్యవేక్షణ లో పరిశోధన పూర్తి చేశారు. 2002 నుండి 2021 వరకు దాదాపు రెండు దశాబ్ధా లు ఉమ్మడి కర్నూలు జిల్లాలో బండి ఆత్మకూరు, గోస్పాడు జూనియర్ కళాశాలలో, కోవెలకుంట్ల మరియు నంద్యాల డిగ్రీ కళాశాలలో అర్థ శాస్త్ర అధ్యాపకుడు గా పని చేసారు.కర్నూలు జిల్లా పై అభిమానంతో ఆ జిల్లా పైనే పరిశోధన చేసి జిల్లా పర్యాటక రంగ ప్రాధాన్యతను, జిల్లా అభివ ృద్ధి అవకాశాలను ప్రపంచానికి పరిచయం చేయాలన్న ఉద్దేశంతో పిహెచ్డి కోసం ఈ టైటిల్ ఎన్నుకున్నారు. ప్రస్తుతం చిత్తూరు జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాల నగరిలో అర్థ శాస్త్ర అధ్యాపకులు గా పని చేస్తున్నారు.ఈ సందరరేగా తోటి అధ్యాపకులు, ఉమ్మడి కర్నూలు జిల్లా మిత్రులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు. ఇందుకు సహకరించిన జిల్లా పర్యాటక శాఖ వారికి, ప్రతి ఒక్కరికీ రామాంజులు ధన్యవాదాలు తెలిపారు.

# ఆదర్శ పాఠశాలలో ఆగిన అభివ ృద్ధి పనులు

### పుస్తకాల కిట్లను పంపిణీ చేసిన" ముమ్మడి"



**బండిఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 17 :** బండి ఆత్మకూరులోని ఆదర్శ పాఠశాలలో పీఎం శ్రీ ( ప్రధానమంత్రి స్కూల్స్ రైజింగ్ ఫర్ ఇండియా) చేపట్టాల్సిన అభివ ృద్ధి పనులు వారం రోజుల కిందట ఆగిపోయాయి. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ముమ్మడి రామక ృషా?రెడ్డి పాఠశాలలో పంపిణీకి వచ్చిన సందరరేగా ఈ విషయం విలువలోకి వచ్చింది. పాఠశాలలో అభివ ృద్ధి పనులకు చేపట్టేందుకు గాను స్థానికేతర్లకు ఇక్కడి పనులను అప్పగించడం జరిగింది. సదరు వ్యక్తి వారం రోజుల క్రితమే ఇక్కడ పనులను ప్రారంభించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదర్శ పాఠశాలకు వెళ్లి అక్కడ పనులను నిలుపుదల చేయించారు. స్థానికులకు కాకుండా స్థానికేతర్లకు పనులు ఎలా ఇస్తారని పార్టీ నాయకులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ ద ృష్టికి తీసుకువెళ్లినట్టుగా తెలుస్తోంది. ఇక్కడ స్థానికేతర్లకు పనులు ఎవరు అప్పగించారని ఎమ్మెల్యే బుడ్డా కూడా ఆగ్రహం వ్యక్తం చేసినట్లుగా తెలుస్తోంది. ఆనాటి నుండి ఇక్కడ పనులు జరగడం లేదు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఆబుదూర్ రాఫీ ఈ విషయాన్ని సర్వ శిక్ష అభియాన్ ఏపీసి ద ృష్టికి తీసుకుని వెళ్లినట్లుగా తెలుస్తూ ఉంది. స్థానికేతర్లు పనులు చేసిన వరకు బిల్లులను మంజూరు చేయించి, మిగతా పనులను స్థానికులతో చేయించమని ఏపీసి ప్రిన్సిపాల్ కు సూచించినట్లుగా తెలుస్తోంది. మండల అధ్యక్షుడు ముమ్మడి క ృషా?రెడ్డి ఈ విషయంపై స్థానిక నాయకులతో మంగళవారం ఆదర్శ పాఠశాల లోనే చర్చించారు. ఆదర్శ పాఠశాలలో వీలైనంత తొందరగా పనులను ప్రారంభించి పూర్తి చేసుకోవాలని ముమ్మడి నాయకులకు సూచించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలతో కూడిన కిట్లను పంపిణీ చేశారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శిక్షకులు నాగేశ్వరరావు ఆదర్శ పాఠశాలలో యోగాసనాలను వేయించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆబుదూర్ రఫీ, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు బైరెడ్డి లక్ష్మిరెడ్డి, కో క్లస్టర్ బైరెడ్డి మధుసూదన్ రెడ్డి యూనిట్ ఇన్చార్జి జాకిర్ ఖాన్, బూత్ కన్వీనర్లు అంజాద్, నందయ్యలు పాల్గొన్నారు.

# యోగ మన వారసత్వ సంపద



### విద్యార్థులు విద్యతో పాటు యోగాభ్యాసం చేయాలి

### రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి. జి.భరత్

**(పల్లె వెలుగు) కర్నూలు బ్యూరో:** వేల సంవత్సరాల నుండి వస్తున్న యోగా మన వారసత్వ సంపద అని చదువుతోపాటు ఆరోగ్యంగా ఉండడం కూడా ముఖ్యమని రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి. జి.భరత్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం కర్నూలు నగరం లోని అవుట్ డోర్ స్టేడియం లో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు, విద్యార్థులు %చీజజ% విద్యార్థులు, మహిళలు, అధికారుల భాగస్వామ్యంతో 5 వేల మంది తో నిర్వహించిన థీమాటిక్ యోగా ప్రదర్శన నిర్వహించారు.. యోగా శిక్షకులు మునిస్వామి యోగా ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు వేయించారు.. యోగ కార్యక్రమం నిర్వహణ తరువాత మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతూ యోగా కార్యక్రమం లో పాల్గొనేందుకు దాదాపు 11 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకుని, కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని అభినందించారు. యోగా ఐదు వేల సంవత్సరాల నుండి మనకు వారసత్వంగా వస్తోందని, యోగా వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుందని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు యోగా చేయడం అలవర్చుకోవాలని తెలిపారు..ప్రజలకు యోగా పట్ల అవగాహన కల్పించి, ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో మే 21 నుండి జూన్ 21 వరకు నెల రోజుల పాటు యోగా కార్యక్రమాలు నిర్వహించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారన్నారు. ఈనెల 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందరరేగా దేశ ప్రధానమంత్రి ముఖ్యమంత్రి విశాఖపట్నం సముద్రతీరంలో ఐదు లక్షల మందితో నిర్వహించనున్న యోగా కార్యక్రమంలో పాల్గొంటున్నారని, ఈ యోగా కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు లో స్థానం సంపాదించేలాగా ఉంటుందని మంత్రి తెలిపారు. కర్నూలు అవుట్డోర్ స్టేడియం అభివ ృద్ధికి, అవసరమైన చర్యలు చేపడుతున్నామని, అందులో భాగంగా వాకింగ్ ట్రాక్ తదితర సదుపాయాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు... గ్రీన్ కో ద్వారా సీ ఎస్ ఆర్ నిధులు రూ.4 కోట్లతో టిడ్ కో గ ృహ సముదాయాల దగ్గర అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ స్టేడియం ను నిర్మించే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ అభివ ృద్ధి కార్యక్రమాల నిర్వహణలో కర్నూలు జిల్లా అగ్రగామిగా ఉందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వఛ్ఛ ఆంధ్ర , స్వర? ఆంధ్ర కార్యక్రమాలను చేపట్టారని, అవి విజయవంతం అయ్యాయని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఒక నెల రోజుల పాటు" యోగాంధ్ర" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమానికి ప్రజలందరూ సహకరిస్తున్నారని తెలియజేశారు. జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా కార్యక్రమం కూడా విజయవంతం చేయాలని, అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్రంలోనే జిల్లాను మొదటి స్థానంలో నిలిపేలా సహకరించాలని కోరారు.జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో 10 లక్షల 96 వేల మంది కర్నూలు జిల్లా నుండి రిజిస్ట్రేషన్ చేసుకోవడం



జరిగిందని , ఇది రాష్ట్రంలోనే అత్యధిక నమోదు అని తెలిపారు. కర్నూలు జిల్లా వాసులు ప్రతి కార్యక్రమంలోనూ ముందుండి విజయవంతం చేయాలన్న తపన తో సహకరిస్తున్నారని, ఇందువల్ల ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో కర్నూలు జిల్లా మొదటి ఐదు స్థానాల్లో ఉంటోందని తెలిపారు..

ఈనెల 21వ తేదీ న విశాఖపట్నంలో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటున్నారని, 5 లక్షల మందితో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. కర్నూలు జిల్లాలో జూన్ 21 న జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ 2 లక్షల 40 వేల సింహ భాగం రిజిస్ట్రేషన్లు కర్నూలు మున్సిపల్ శాఖ ద్వారా నమోదు కావడం గర్వంగా ఉందని తెలిపారు. పారిశుధ్య కార్మికుల చే యోగా నిర్వహణ అందరి సహకారంతో విజయవంతం చేశామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్, సీఈవో సెట్కూర్ వేణుగోపాల్, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి , ఎన్ సి సి కల్నల్ ప్రసాద్, డిస్ డి ఓ భూపతి రావు, కార్పొరేటర్ పరమేష్, ఆయుష్ డాక్టర్ ప్రసాద్ , మునిస్వామి , జిల్లా యోగా సంఘం కార్యదర్శి అవినాష్, జిల్లా అధికారులు మున్సిపల్ శాఖ సిబ్బంది మెప్మా సిబ్బంది ఎన్సిసి విద్యార్థులు, సాధారణ ప్రజలు యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు..







# జనసేన కార్యకర్తకు సీఎం సహాయనిధి నుంచి ఆర్థిక సహాయం.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల 28వ వార్డు నర్సు క్వాటర్స్ కు చెందిన బాలు అనే వ్యక్తి గత కొద్దిరోజులుగా రెండు కిడ్నీల్లో రాళ్లు ఉండగా ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నాడు. విషయం తెలుసుకున్న జనసేన నాయకులు నంద్యాల టిడిపి జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్ ద ృష్టికి తీసుకెళ్లి అవార్డు జనసేన నాయకుడు సింహాసనం నగేష్ చికిత్సకు అయిన ఖర్చును సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లై చేయించి రూ.78 వేలు మంత్రి ఫరూక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్ సహకారంతో బాధితుడి ఇంటికి వెళ్లి సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు. బాధిత కుటుంబం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ,మంత్రి ఫరూక్ కు క ృతజ్ఞతలు తెలిపారు.

# యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 17:** మేలైన యాజమాన్య పద్ధతుల ద్వారా రైతులు అధిక దిగుబడిని సాధించవచ్చునని బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఈర్నిపాడు గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ మండలంలో 6955 మంది రైతులు అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులని రైతులు ఈ కేవైసీ కొరకు రైతు సేవా కేంద్రాలకు గ్రామ సచివాలయం తిరగాల్సిన అవసరం లేదని ఈకేవైసీ అప్డేట్ అయిందని ఏవో తెలిపారు. 365 రోజులు భూమిని పంటలతో కప్పించడం ద్వారా భూమి యొక్క సేంద్రియ కర్బనం శాంతాన్ని పెంచుకోవచ్చునని అన్నారు. ఒకే పంట బదులు పాలు పంటల విధానంతో పంటల వైవిధ్యం ద్వారా వివిధ పోషకాలు అందుబాటులోకి వచ్చి పంట దిగుబడి పెరగడమే గాక చీకటి పీడల వల్ల కలిగే నష్టాన్ని నివారించవచ్చునని అన్నారు. అవసరం మేరకు మాత్రమే రసాయనక ఎరువులు పురుగుల మందులు కలుపు మందులు వాడాలని సాధ్యమైనంత వరకు సేంద్రియ వ్యవసాయం చేపట్టాలని ఏవో తెలిపారు. రైతులు సాగు చేయి పంటలకు సిఫార్సు చేయబడిన పంట యాజమాన్య పద్ధతుల అమలులో అంతర పంటలుగా కంది సజ్జలసంద సరిహద్దు పంటలుగా జొన్న మొక్కజొన్న ఎరుపంటలుగా బంతి అమ్ముదము ఆవాలు సాగు చేసే లింగాకర్షణ బుట్టలు పసుపు తెలుపు మరియు నీలం జిగురు పల్లాలు మరియు వేపక ఛాయ వంటివి ఉపయోగించి తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందాలని రైతులకు వ్యవసాయాధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారితో పాటు గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు వ్యవసాయ విస్తరణ సిబ్బంది సాగ్రమాట్ నాగరాజు పలువురు రైతులు పాల్గొన్నారు

# బెళగల్ మండల కేంద్రం నందు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ప్రారంభించిన మండల వ్యవసాయ అధికారి



**సి బెళగల్ పల్లె వెలుగు జూన్ 17** సి బెళగల్ మండల కేంద్రం నందు పొలం పిలుస్తుందనే కార్యక్రమాన్ని మండల వ్యవసాయ జీ. మల్లేష్ కుమార్ అధ్యక్షతన ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా సి బెళగల్ మండల కేంద్రం లోని రైతులు సాగుచేసిన పంట పొలాలను పరిశీలించారు. పత్తి పంటలో శనగపచ్చ పురుగు రసం పిల్చే పురుగుల గమనించడం జరిగింది. వ్యవసాయ అధికారి దీని నివారణకు వేప నూనె కషాయం మరియు మోనో క్రోటోఫాస్ లేదా ఇమిడా క్లోరోఫిడ్ ని ఒక లీటర్ నీటికి కి పిచికారి చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. అదేవిధంగా రైతులు వ్యవసాయ యాంత్రికరణ పనిముట్ల కు సంబంధించి సబ్సిడీ ద్వారా అందించే పరికరాల గురించి తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం వారు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద సంవత్సరంనకు 14000/- రూపాయల పెట్టుబడి కింద రైతులకు అందజేయడం జరుగుతుంది. అదేవిధంగా రైతులకు 40 శాతం సబ్సిడీ పైన వేరుశనగ విత్తనాలను 30 కేజీల ఒక బ్యాగ్ ధర సబ్సిడీ పోను 1675/- రూపాయలు చెల్లించి తీసుకొని పోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఏఈవో హిమబిందు,వివిఎ ఆసీఫ్ తో పాటు మండల నాయకులు ధనుంజయ, బాలాజీ రైతులు రామాంజనేయులు, తిమ్మప్ప రైతులు పాల్గొన్నారు.

# దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ చేసిన సిరివెళ్ల మండలధర్మ ప్రచారక్ నాగ మల్లేశ్వర రెడ్డి.

### పెళ్లిరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలలో పాల్గొన్న నాగమల్లేశ్వర రెడ్డి దంపతులు.

**శిరివెళ్ల : (పల్లెవెలుగు )** సిరివెళ్లమండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల ఎంపీపీ స్కూల్ నందు దానధర్మా ట్రస్ట్ ఆధ్వర్యంలో 3,4,5, తరగతుల విద్యార్థినీ విద్యార్థులకు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ సిరివెళ్ల మండల ధర్మ ప్రచారక్ నాగమల్లేశ్వర రెడ్డి రుక్మిణి దంపతులు చేతుల మీదుగా పుస్తకాలు అందజేయడం జరిగింది. అదేవిధంగా వారి మొదటి వివాహ వార్షికోత్సవ సందరరేగా అక్కడే చదివే విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు పంపిణీ, విద్యాసామాగ్రి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దానాధర్మ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు. మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# నంద్యాల జిల్లాలో వేధిస్తున్న స్టాంపుల కొరత.

**బ్లాక్ మార్కెట్లో జోరుగా సాగుతున్న స్టాంపుల దందా.**
**లాభపడుతున్న విక్రయదారులు.**
**నష్టపోతున్న రైతులు, కొనుగోలుదారులు.**
**అధికారుల పర్యవేక్షణ శూన్యం.**

పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లాలో స్టాంపుల కొరత తీవ్రంగా వేధిస్తున్నది. బ్లాక్ మార్కెట్లో స్టాంపుల దందా మూడు పువ్వుల ఆరు కాయలు లాగా జోరుగా కొనసాగుతుంది. స్టాంపులు విక్రయిదారులు లాభాల బాటలో దూసుకుపోతున్నారు. స్టాంపులు కొనుగోలుదారులు, రైతులు, వ్యాపారాలు చాలా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్టాంపుల కొరతపై జిల్లా అధికారుల పర్యవేక్షణ ఏమాత్రం లేదని జిల్లా ప్రజల నుండి విమర్శలు గుప్పుమంటున్నాయి. నంద్యాల జిల్లాలో స్టాంపులు బ్లాక్ మార్కెట్లో జోరుగా అమ్మకాలు జరుగుతున్నా జిల్లా అధికారులకు తెలిసిన కూడా ఏం తెలియనట్టు వ్యవహరిస్తున్నారని పలువురు నుండి విమర్శలు వస్తున్నాయి. జిల్లాలో స్టాంప్ వెండర్ల వద్ద స్టాంపులు భారీగా బ్లాక్ మార్కెట్లో అమ్మకాలు జరుగుతున్నాయి. 10 రూపాయల స్టాంపు 100 రూపాయలు, 20 రూపాయల స్టాంపు 150 రూపాయలు, 50 రూపాయల స్టాంపు 250 రూపాయలు, 100 రూపాయలు స్టాంపు 500 రూపాయలు మార్కెట్లో ధరలు పలుకుతున్నాయని పలువురు వాపోతున్నారు. స్టాంపులు అధిక ధరకు భారీగా జిల్లాలో స్టాంపులు అమ్మకాలు జరుగుతున్న విషయం అధికారులకు తెలిసిన కూడా అధికారులు నిమ్మకు నీరెక్కినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు . ఈ స్టాంపు పేపర్ విక్రయదారులు కూడా స్టాంపు అమ్మకాలపై తమ ఆదాయ




వనరులు ఏమాత్రం తగ్గకుండా అధికారులకు తెలియకుండా తమ తమ జాగ్రత్తలతో ఈ స్టాంపు పేపర్లు బ్లాక్ మార్కెట్లో భారీగా విక్రయాలు జరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయలలో స్టాంప్ వెండర్లు స్టాంపుల కొరత వస్తుందని ముందుగానే పసిగట్టి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో వారికి ఉన్న పలుకుబడితో నంద్యాల జిల్లాలో ఇద్దరు, ముగ్గురు స్టాంపు వెండర్లు మొత్తం సబ్ రిజిస్టర్ కార్యాలయలలో ఉన్న స్టాంపులు వారి స్వాధీనం చేసుకుని వారు ఇష్టానుసారముగా బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విక్రయాలు చేస్తు, అధికారులు ఏమాత్రం పర్యవేక్షించకుండా సబ్ రిజిస్టర్ కార్యాలయానికి పర్సంటేజ్ రూపంలో ముడుపులు చెల్లిస్తున్నట్లు బాహాటముగా విమర్శలు వస్తున్నాయి. జిల్లాలో స్టాంపుల కొరత ఇంత వేధిస్తున్న అధికారులకు తెలిసి కూడా తెలియనట్టు నటిస్తున్నారని వారి స్టాంపు వెండర్లు పంపుతున్న మామూళ్ల సరిపెట్టుకుంటూ ఫెవికిక్కుల వారు కుర్చీలకే అతుక్కుపోయారని విమర్శలు వస్తున్నాయి. జిల్లాలో స్టాంపులు కొరత ఇంత వేధిస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం కారణమేమిటిని ? అధికారుల వద్ద ఉన్న స్టాంపులు వారికి అనుకూలంగా ఉన్న స్టాంప్ వెండర్ లా వద్ద ఉంచి అమ్మకాలు చేస్తున్నట్లు కూడా విమర్శలు గుప్పు మంటున్నాయి. జిల్లా అధికారులు స్పందించి బ్లాక్ మార్కెట్లో స్టాంపులు విక్రయాలు చేస్తున్న స్టాంపు వెండర్లను, బ్లాక్ మార్కెట్లో స్టాంపులు అమ్ముకోమని వెండర్లను

**నంద్యాల జిల్లాలో స్టాంపుల కొరత వాస్తవమే.**
**త్వరలో స్టాంపుల కొరతా తీరుస్తాం.**
**జిల్లా అధికారి సిహెచ్ జానకి దేవి.**



నంద్యాల జిల్లాలో స్టాంపులు కొరతా ఉన్నది వాస్తవమేనని, జిల్లాలో త్వరలో స్టాంపులు కొరత తీరుస్తామని జిల్లా అధికారి సిహెచ్ జానకి దేవి తెలిపారు. ఈ సందరరేగా జిల్లా అధికారి మాట్లాడుతూ నంద్యాల జిల్లాకు త్వరలో నాసిక్ నుండి 50 రూపాయలు, 100 రూపాయల స్టాంపులు ప్రభుత్వం సప్లై చేస్తుందని, హైదరాబాదు నుండి 10 రూపాయలు, 20 రూపాయల స్టాంపులు సప్లై చేస్తుందని తెలిపారు. నంద్యాల జిల్లాలో స్టాంప్ వెండర్లు అధిక ధరలకు అమ్ముతున్న వారిని గుర్తించి వారి లైసెన్సులు రద్దు చేస్తానని తెలిపారు. నంద్యాలలో ఒక స్టాంపు వెండర్ వద్ద ఉన్న స్టాంపులు 20 రూపాయల స్టాంపు 150 రూపాయలకు అధిక ధరలకు అమ్ముతున్నట్లు వారి ద ృష్టికి రావడంతో జిల్లా అధికారి నంద్యాల సబ్ రిజిస్టర్ కు ఫోన్ చేసి వారి వద్ద ఉన్న స్టాంపులు, రిజిస్టర్ స్వాధీనం చేసుకోవాలని తెలిపారు.




## అధిపత్య కాంక్షతోనే పాలస్తినా, ఇరాన్ ల పై ఇజ్రాయిల్ యుద్ధం.

**సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎం ఎల్ న్యూడేమోక్రసి.**




పల్లె వెలుగు నంద్యాల రూరల్. యుద్ధం వద్దు- శాంతి ముద్దు ఇజ్రాయిల్ దేశం పాలస్తీనా పై ఇరాన్ లపై చేస్తున్న యుద్ధ దమనకాండ ను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సంఘీభావ దినంగా నంద్యాల పట్టణం లోని పద్మావతి నగర్ సెంటర్లో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పట్టణ కార్యదర్శి%ం% లక్ష్మణ్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు జిల్లా నాయకులు పుల్లా. నరసింహ, జిల్లా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఫక్రుద్దీన్, సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ నాయకులు చౌడప్ప, రాంబాబు, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం,మౌలాలి, సీనియర్ నాయకులు తోట మద్దులు, పట్టణ కమిటీ సభ్యులు గోపాల్ సిపిఎం ప్రజాసంఘాల నాయకులు ఎం. ఆర్.నాయక్, శివలింగం, లతోపాటు వామపక్ష పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఇజ్రాయిల్ దేశం పాలస్తీనా దేశం పైన యుద్ధం 200 రోజులుగా చేస్తుందని, ఇప్పటికే 55,000 మందికిపైగా చిన్న పిల్లలు, వ ృద్ధులు, పౌరులు చనిపోయారని, రెండు లక్షల మందికి పైగా అన్ని కోల్పోయి నిరాశ్రయులుగా ఉండిపోయారని, అధిపత్యం కోసం యుద్ధాన్ని చేపట్టి ఇబ్బందులకు ఆ దేశ ప్రజానీకాన్ని గురి చేయడం చాలా దుర్మార్గమని, అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గి అమెరికా అండతో ఈ దుశ్చర్యకు పాల్పడం సరైనది కాదని, ఇరు దేశాల మధ్య సయోధ్యతోనే అభివ ృద్ధి జరుగుతుందని, అలా కాకుండా విధ్వంసం స ృష్టిస్తే ఆదేశాల మనగడకే ప్రమాదమని,శాంతి చర్చలతో యుద్ధాన్ని ముగించాలని అన్నారు. అదేవిధంగా ఇరాన్ పైన ఇజ్రాయెల్ యుద్ధం చేయడం ఆ దేశ పౌరులను భయభ్రాంతులకు గురి చేయడం ఆ దేశ ప్రధాని చంపాలి అనే ప్రకటన చేయడం ఇజ్రాయిల్ అధ్యక్షునికి ఎంత దురహంకారమో అర్థమవుతుందని, ఇరదేశాలు సంయమనం పాటించి యుద్ధాన్ని ఆపివేసి ప్రపంచ శాంతిని నెలకొల్పేలా చర్చలు జరపాలని అన్నారు. ఇప్పటికైనా ఇజ్రాయిల్ దేశం పాలస్తీనా పైన, ఇరాన్ పైన చేస్తున్న యుద్ధ దమనకాండను ఆపివేయాలని, ప్రపంచ శాంతిని వర్ధిల్లెలా చూడాలని అన్నారు. ఇటీవల భారతదేశంలోని పహాల్గంలో జరిగిన దాడి వలన ఇరుదేశాలు యుద్ధానికి సిద్ధమైతే అమెరికా ఇరుదేశాలు సమయమనం పాటించాలని, చర్చలు జరిపి శాంతిని నెలకొల్పినామని చెప్పుకుంటూ ఉందని, అమెరికా అధిపత్యానికి భారతదేశ యుద్ధాన్ని ఆపివేయడం జరిగిందని తెలిపారు . అదేవిధంగా ఇజ్రాయిల్ దేశం పాలస్తీనా పైన ఇరాన్ పైన చేస్తున్న యుద్ధ కార్యకలాపాలు శాంతి చర్చలతో ముగించేలా ప్రయత్నం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎందుకు చేయడం లేదని అన్నారు. ప్రపంచ దేశాలంతా చర్చలతో శాంతిని నెలకొల్పి అభివ ృద్ధి బాటగా పయనించాలని వామపక్ష పార్టీలుగా కోరుతున్నామని అన్నారు.

## ఉమ్మడి జిల్లాలలో పేరుకుపోయిన నీటి తీరువా బకాయిలు

**వసూలు కావాల్సింది నాలుగు కోట్లు**
**వసూళ్లు 26 లక్షలే**
**త్వరలో రెవెన్యూ ఇరిగేషన్**
**అధికారులతో కలెక్టర్ సమావేశం**

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 17 ఉమ్మడి జిల్లాలైన నంద్యాల కర్నూలు జిల్లాలలో నీటి తీరువ బకాయిల వసూళ్లు నిలిచిపోయాయి. వసూళ్ల విషయంలో రెవెన్యూ యంత్రాంగం శ్రద్ధ చూపకపోవడం ఒక కారణం కాగా వాళ్లే అడగడం లేదు మనకెందుకులే అంటూ రైతులు సైతం మిన్నకుండిపోవడం మరో కారణంగా కనిపిస్తుంది. కర్నూల్ కడప కాలువల కింద ప్రతి ఏటా ఖరీఫ్ రబీ సీజన్లో లక్షలాది ఎకరాల్లో ఆయకట్టు రైతులు వరి పంటలను సాగు చేస్తూ ఉన్నారు. గత ఏడాది రబీ సీజన్లో ఎన్నో కష్టనష్టాలకు కోర్చి అటు శాసనసభ్యులు అధికార యంత్రంగాం రైతులకు సాగునీటిని అందివ్వడంలో సఫలీక ృతులయ్యారు. రైతులకు నీటిని అందించడంలో సఫలీక ృతులయ్యారే కానీ ఇందుకు సంబంధించి నీటి తీరువా వసూళ్ల విషయంలో మాత్రం రెవెన్యూ యంత్రాంగం ఈ విషయాన్ని విస్మరించింది. గడచిన ఐదేళ్ల వైఎస్ఆర్ ప్రభుత్వ పాలనలో రైతుల నుండి నీటి తిరువ పన్నువసుళ్ల విషయంలో అలసత్వాన్ని నిర్లక్ష్యాన్ని ప్రదర్శించింది. దీంతో జిల్లాలలో నీటి తీరువా వసూళ్లకు అంతరాయం ఏర్పడింది. గత పది నెలల కాలం నుండి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ప్రస్తుతం నీటి తీరువా వసుళ్లపై ప్రత్యేక ద ృష్టి సారించింది. ఈ మేరకు గత మూడు రోజుల నుండి రెవిన్యూ యంత్రాంగం రైతులకు నీటి తీరువ పనులు చెల్లించాలంటూ డిమాండ్ నోటీసులు ఇచ్చే ప్రక్రియలో మునిగితేలుతూ ఉంది. ప్రస్తుతం 1430, 1431,



1432, 1433, 1434 ఫసలీలకు సంబంధించి పనులు చెల్లించాలని డిమాండ్ నోటీసులలో పేర్కొంటున్నారు. ఖరీఫ్ కు సంబంధించి ఎకరాకు 200 రూపాయలు రబీ సీజన్ కు 150 రూపాయలు చొప్పున మొత్తం 350 రూపాయలు నీటి తీరువ పన్ను చెల్లించాలని డిమాండ్ నోటీసులలో పేర్కొంటూ ఉన్నారు. దీనివల్ల ఒక్కో రైతు 5 ఫసలీలకు సంబంధించి ఎకరాకు 1750 రూపాయలు చొప్పున పన్ను చెల్లించాల్సి ఉంటుంది. నీటి తీరువ పన్నును ఆయా సచివాలయాల్లో చెల్లించాలని రెవెన్యూ యంత్రాంగం రైతులకు సూచిస్తూ ఉంది. గత ఐదేళ్ల కాలం నుండి పన్ను వసూళ్లకు అంతరాయం ఏర్పడడంతో కర్నూలు కడప కాలువల అభివ ృద్ధి ప్రశ్నార్థకంగా మారింది. గత ఐదేళ్ల కాలంలోనూ కూడా కర్నూలు కడప కాలువలో ఒక అభివ ృద్ధి పని కూడా జరగలేదన్నది బహిరంగ రహస్యం. గత ప్రభుత్వం కాలువల అభివ ృద్ధి విషయాన్ని పూర్తిగా విస్మరించింది. నిధులు లేకపోవడంతో కర్నూలు కడప కాల్వకు సంబంధించి చాలా ప్రాంతాల్లో స్లూయిసులు, షెటర్లు చాలా వరకు దెబ్బతిన్నాయి. కాలువలను అభివ ృద్ధి చేసుకునే విషయంలో ఈస్ట్ వెస్ట్ ప్రాంతాలు చాలా ముందంజలో ఉన్నాయని అధికార యంత్రాంగం పేర్కొంటూ ఉంది. ఆ ప్రాంతాలలో పన్ను వసూలు చేసుకోవడంతోపాటు కాలువలు అభివ ృద్ధి చేసుకునే విషయంలో కూడా ఆ ప్రాంత రైతులు ముందంజలో ఉన్నారని తెలుస్తోంది. ఇదే తరహాలో రాయలసీమ జిల్లాలలో కూడా ఇటీవల సాగునీటి వినియోగదారుల ఎన్నికలు జరగటంతో కాలువలు చెరువుల అభివ ృద్ధి విషయంలో వారిని భాగస్వామ్యం చేయాలని ప్రభుత్వం భావిస్తూ ఉంది. ఇప్పటికే శ్రీశైలం నియోజకవర్గానికి కర్నూలు కడప కాలువ తో పాటు తెలుగంగ ప్రాజెక్టు కింద అభివ ృద్ధి కింద రెండు కోట్లను ప్రభుత్వం కేటాయించిందని తెలుస్తోంది. ఈ మేరకు కేసి కాల్వ కింద 8 వర్కులకు గాను 8 లక్షల చొప్పున తెలుగుగంగ చెరువులకు ఒక వర్కుకు 9 లక్షల రూపాయల చొప్పున అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. మరోవైపు పన్నువసూలను కూడా తీవ్రతరం చేసే విషయంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా త్వరలో ఇరిగేషన్ రెవెన్యూ అధికారులతో ఒక సమావేశాన్ని నిర్వహించాలని సమాలోచనలు చేసినట్లుగా తెలుస్తోంది. సమావేశం అనంతరం నీటి చెరువు పన్నువసూలను ముమ్మరం చేసి కర్నూలు కడప కాలువ తోపాటు తెలుగు గంగ కాలువల కింద ఉన్న చెరువులను అభివ ృద్ధి చేసుకోవాలని నిర?యించుకున్నట్లుగా తెలుస్తోంది.

## రైతులు నీటి తీరువా పన్నులు చెల్లించండి



దొర్నిపాడు జూన్ 17 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడుమండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులు భూమినీటి తీరువా పన్నులు చెల్లించాలని తాసిల్దార్ సుభద్ర అన్నారు ,మంగళవారం మండల కేంద్రమైన తాసిల్దార్ కార్యాలయం నందు వీఆర్వో లతోసమావేశం నిర్వహించినట్లు ఆమెతెలిపారు, ఈ సందరరేగా మాట్లాడుతూ నీటి పన్నులు బకాయిలు ఉన్న రైతులతో డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు, భూములు కౌలుకు తీసుకొని కౌలు కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు కౌలు కార్డుఇవ్వాలని ఆమె తెలిపారు, కౌ లు రైతులు కార్డుల కొరకు దరఖాస్తు చేసుకునే విధానాన్ని రైతులకు వివరించాలన్నారు, ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ జూనియర్ అసిస్టెంట్లు ,వీఆర్వోలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ఆధార్ కార్డు లేని దిక్కులేని అనాధల పిల్లల కొరకు స్పెషల్ డ్రైవ్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి ఆదేశాల మేరకు సాథి కమిటీ మెంబర్స్ కర్నూలు వెంకటరమణ కాలనీ పంప్ హౌస్ ఎదురుగా గల ఇందిరానగర్ నందు నిర్వహించిన తనిఖీలలో 22 మంది ఆధార్ కార్డు లేని పిల్లలను గుర్తించడం జరిగింది. వీరందరినీ సాథి కమిటీ వారు కర్నూల్ న్యాయ సేవా సదన్ నందు సాథి కమిటీ చైర్మన్ అయిన లీలా వెంకట శేషాద్రి ముందు హాజరు పరిచారు జడ్జిగారు వీరిలో ఒకటి నుంచి ఐదు సంవత్సరాలు గల ఆడ పిల్లలందరిని వారి చదువు కొరకు మరియు వారి ఉజ్వల భవిష్యత్తు కొరకు పెద్దపాడు నందుగల బాలసదన్ లో మరియు మగ పిల్లలను పుల్లారెడ్డి కాలేజీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న విజ్ఞాన పీఠంలో వారందరినీ చేర్పిస్తారని వారితో చెప్పడం జరిగింది వారికి మెరుగైన విద్య అందించడంతో పాటు వారికందరికీ ఆధార్ కార్డులు ఇప్పించే ఏర్పాటు చేస్తామని చెప్పారు. అనంతరం జడ్జి మాట్లడుతూ జాతీయ న్యాయ సేవల అథారిటీ 13-05-2025న సాథి(%బూూూం×%) ప్రచార పత్రాన్ని "సర్వే ఫర్ ఆధార్ అండ్ యాక్సెస్ టు ట్రాకింగ్ %డ% హెూలిస్టిక్ ఇంక్లూజన్"ను ప్రారంభించిందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న దిక్కులేని/అనాధ పిల్లలను గుర్తించడం మరియు మద్దతు ఇవ్వడం ఈ ప్రచారం యొక్క ప్రధాన లక్ష్యం, ఆధార్ నమోదు, చట్టపరమైన సహాయం మరియు సంక్షేమ పథకాలకు అనుసంధానం చేయడం ద్వారా ఏ బిడ్డకు చట్టపరమైన గుర్తింపు లేదా హక్కులు మరియు హక్కులను పొందే అవకాశం లేకుండా ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నిర్మల డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద మొదలగువారు పాల్గొన్నారు.



## కౌలు రైతులు గుర్తింపు కార్డులు తీసుకోవాలి.

**మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి.**



మహానంది, పల్లె వెలుగు కౌలు రైతులు గుర్తింపు కార్డులు తప్పనిసరిగా తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి .నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం బోల్లవరం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ..ప్రతి మూడు సీజన్లకు ఒకసారి ఎకరాకు 20 కిలోల ముడి జింకు వరి పంటలో ఖచ్చితముగ వేసుకోవాలని,ముడి జింకును భాస్వరం ఎరువులతో కలిపి వాడరాదన్నారు. వరిలో పై పాటుగా కాంప్లెక్స్ ఎరువులు వాడరాదని, గంధకము కలిగి ఉన్న కాంప్లెక్స్ ఎరువులు అధికంగా వాడుట వలన వరి పంటలో వేర్లు కుళ్లిపోయి మొక్కలు చనిపోతాయన్నారు.దుక్కిలో భాస్వరం, పొటాష్ ఎరువులు ఖచ్చితముగా వాడాలన్నారు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడితే వ్యవసాయంలో ఖర్చు తగ్గించుకోవచ్చునని తెలిపారు. రైతులు ఈ ఖరీఫ్ సీజన్లో ముందస్తుగా వరి నాట్లు వేసుకోవాలని, తద్వారా రబీలో వేసే వరి మార్చి ఆఖరి లోపల కోత పూర్తి కావడానికి అవకాశం ఉంటుందన్నారు.మార్చి నెలాఖరులోగా వరి పంట పూర్తి అయ్యేటట్లు రైతులు ప్రణాళిక చేసుకోవాలని తెలిపారు. ఏప్రిల్ మాసంలో సహజంగా వచ్చే అకాల వర్షాలు,గాలుల బెడద నుండి పంటను కాపాడుకోవచ్చని అన్నారు. కౌలు కార్డు వలన కలుగు ప్రయోజనాలు, వరి పంటలో ముడి జింకు ప్రాముఖ్యతను గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాసరెడ్డి, వి ఏ ఏ చంద్రశేఖర్ రైతులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం సందర్భంగా ఒంగోలులో మాదిగ మహామేళా కరపత్రాలు విడుదల..



ప్రొద్దుటూరు పల్లె వెలుగు జూన్ 17 జూలై 7వ తేదీన ఎమ్మార్పీఎస్ 31వ ఆవిరావే దినోత్సవ సందరరేగా ఒంగోలు మునిసిపల్ నందు జరిగే మహామేళాను జయప్రదం చేయాలని స్థానిక ప్రొద్దుటూరులోని మున్సిపల్ గ్రౌండ్ నందు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు (బ్రహ్మయ్య మాదిగ వర్గం) గద్దం నరసింహులు మాదిగ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు..వర్గీకరణ అంశంలో తమ చిత్తశుద్ధిని చాటుకున్న ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ సభ జరుగుతుందని అంతకుముందు హెచ్ సి ఎం కాలేజీ దగ్గర నుండి ర్యాలీ జరుగుతుందని, ఎస్సీ వర్గీకరణ అమలుకై పోరాడిన అమరులైన తొలి తరం మలితరం నాయకత్వ త్యాగాలను స్మరించుకుంటూ కోట్లాది మాదిగ బిడ్డల బలిదానాలతో నిర్మించబడిన చారిత్రాత్మక ఉద్యమం గురించి ఈ సభ ఉద్దేశించి బ్రహ్మయ్య గారు మాట్లాడతారని కరపత్రాలు విడుదల సందరరేగా నాయకులు తెలియజేశారు.. రేపటినుండి జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలంలో ప్రతి పల్లెలో కరపత్రాలు విడుదల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు..కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు చెన్నమ్మ మాదిగ, శేఖర్ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు రంగనాయకులు, రమేష్ రమణ దానీ శ్రీను ప్రతాప్ పాల్గొన్నారు...

# మెడికల్ కాలేజీలోని పోస్టల్ భర్తీపై దళారుల మాట నమ్మొద్దు

## మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**" జిల్లాలోని మెడికల్ కాలేజీలో వివిధ కేటగిరీలు చెందిన పోస్టుల భర్తీ విషయంలో ఫైనల్ మెరిట్ లిస్టు పూర్తిగా నియమ నిబంధనల మేరకు తయారు చేశామని ఈ పోస్టుల భర్తీలో ఎటువంటి అక్రమాలకు తావు లేదని ఎవరైనా దళారులు ప్రలోభాల కు గురి చేస్తే నమ్మవద్దని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రలోభాలకు గురి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు అదేవిధంగా 19 జరుగుతున్న కౌన్సిలింగ్లో కార్డి యాలజీ టెక్నీషియన్పోస్టులకు కౌన్సిలింగ్ ఉండదన్నారు. కార్డియాలజీ టెక్నీషియన్ పోస్టుల కౌన్సిలింగ్ తేదీ మరలా ప్రకటిస్తామన్నారు. సర్టిఫికెట్స్ జెన్యూన్ అని తేలిన తర్వాతనే వేతనాలు చెల్లిసామనిసర్టిఫికెట్లు ఫేక్అనితేలితేవారిపై క్రిమినల్ చర్యలు కూడా తీసుకుంటామని కూడా తెలిపారు.

# పంట మార్పిడితో అధిక దిగుబడులు.

**రుద్రవరం.జూన్17 పల్లె వెలుగు :** పంట మార్పిడి పద్ధతులు పాటించడం వల్ల అధిక దిగుబడులు సాధించుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి సుమతి తెలిపారు. మంగళవారం మండలంలోని కే .కొత్తూరు, చిన్నయ్య స్వామి చెంచుగూడెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా వ్యవసాయ అధికారి కార్యక్రమానికి హాజరైన మహిళా రైతులకు వ్యవసాయానికి సంబంధించిన పలు సూచనలు ఇచ్చారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయినందున రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రెండు గ్రామాలలో మొక్కజొన్న పంట సాగు చేస్తున్నారని తెలిపారు. విత్తనాలు కొనుగోలు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా కొనుగోలు రసీదు తీసుకోవాలని సూచించారు. అలాగే పంట మార్పిడి పాటించడం వలన కొన్ని రకాల తెగుళ్లు నివారించుకోవచ్చు అని తెలిపారు. వరి సాగు చేస్తున్న రైతులు తప్పనిసరిగా నవధాన్యాలు లేదా జీలుగలు వేసి పూత దశ రాకముందే భూమిని కలియ దున్నుకోవడం వలన భూసారం పెరిగి అధిక దిగుబడి సాధించడానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి రాజు, రైతు సేవ కేంద్రాల సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.




# ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా సామాగ్రి అమ్మకాన్ని అరికట్టలేని జిల్లా విద్యాశాఖ అధికారులు అవసరమా...

## ఏ ఒక్క పాఠశాల తనిఖీ చేయని మండల విద్యాశాఖ అధికారులు

## రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ డిమాండ్...



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు జూన్ 17** జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా సామాగ్రి పుస్తకాలు యూనిఫామ్ షూ బ్యాగ్ వంటి వస్తువులను విచ్చలవిడిగా ప్రైవేట్ పాఠశాలలు అమ్ముతున్నారని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆయా స్కూల్స్ పేరుతో ముద్రించిన పుస్తకాలు యూనిఫామ్ బ్యాగ్ నోట్ బుక్స్ వంటి విద్యా సామాగ్రిని విచ్చలవిడిగా స్కూళ్లలోనే ఒక పుస్తకాల అంగడి ఏర్పాటు చేసుకొని వారికి ఇష్టం వచ్చిన విధంగా రేట్లు కేటాయించుకొని 5000 నుండి 10000 వేల వరకు పుస్తకాలు అమ్ముకుంటూ తల్లిదండ్రులను మోసం చేస్తూ లక్షల రూపాయల మాఫియాకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు విద్యార్థుల తల్లిదండ్రులకు ఫీజు కట్టడం ఒకటైతే పుస్తకాలు కొనడం కూడా స్కూల్ ఫీజు కట్టినంత భారం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు, జిల్లా విద్యాశాఖ అధికారులు కానీ మండల విద్యాశాఖ అధికారులు కానీ స్కూల్స్ తెరిచి వారం రోజులు కావస్తున్న ఇంతవరకు ఏ ఒక్క అధికారి కార్పొరేట్ ప్రవేట్ పాఠశాలలను విజిట్ చేసిన దాఖలాలు లేవని ఇంతవరకు ఏ ఒక్క పాఠశాలలో పుస్తకాల అమ్మకాన్ని అడ్డుకొని సీజ్ చేసిన దాఖలాలు లేవంటే వీరు ఏమైనా నిద్రపోతున్నారా అని వారు ఆవేదన వ్యక్తం చేశారు, దీన్ని బట్టి చూస్తే కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా సామాగ్రి అమ్మడం పట్ల విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారంటే దీని వెనుకల వీరి మధ్య ఏదో పెద్ద మాఫియా జరుగుతుందని వారు విమర్శించారు, విద్యార్థుల కోసం పనిచేస్తున్న విద్యాశాఖ అధికారులు లక్షల రూపాయలు జీతాలు తీసుకుంటూ ఆఫీసులకే పరిమితమై విద్యార్థుల సమస్యలు పట్టించుకోకుండా తెలిసినా తెలియనట్లుగా వ్యవహరిస్తున్న ఇటువంటి విద్యాశాఖ అధికారులు అవసరం లేదని తక్షణమే విధుల నుండి తొలగించాలని వీరి వల్ల విద్యార్థులకు ఎటువంటి ఉపయోగం లేదని వీరికి జీతాలు కూడా అవసరం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఇటువంటి అవినీతి జిల్లా విద్యాశాఖ అధికారులపై జిల్లా కలెక్టర్ గారు చర్యలు తీసుకొని విధుల నుండి తొలగించాలని ఈ సందరరేగా తెలియజేస్తున్నాం..

# చట్ట ప్రకారం జీఎస్టీ సజావుగా చెల్లించేలా ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** చట్ట ప్రకారం జీఎస్టీ సజావుగా చెల్లించేలా ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని క్యాంప్ కార్యాలయంలో జీఎస్టీ అంశంపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించి పన్ను చెల్లింపు దారులు సక్రమంగా జీఎస్టీ చెల్లించేలా కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ కు సహకరించాలని అధికారులను ఆదేశించారు.. రిజిస్టర్ చేసుకోకుండా వ్యాపారాలు చేసేవారు, కాంట్రాక్టర్లను రిజిస్ట్రేషన్ చేయించి జిఎస్టి పన్ను చెల్లించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. జిఎస్టి చట్ట ప్రకారం డిఫాల్టర్ల ప్రాపర్టీస్ ను గుర్తించి, రికవరీ చేయించడంలో రెవిన్యూ శాఖ అధికారులు కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ల కు తగిన సహకారం అందజేయాలని ఆదేశించారు. అలాగే నకిలీ డాక్యుమెంట్ల తో అక్రమ రవాణా చేసే వారి విషయంలో మైనింగ్ శాఖ, రవాణా శాఖ అధికారులు కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ తో సమన్వయంతో పని చేయాలని సూచించారు. అలాగే ఇంజనీరింగ్ శాఖలు ఆయా శాఖలకు సంబంధించిన కాంట్రాక్టర్లు జిఎస్టి పన్ను సక్రమంగా చెల్లించేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా ప్రైవేట్ సంస్థలు, ఔట్సోర్సింగ్, ఇతర ప్రభుత్వ శాఖల్లో పని చేసే ఉద్యోగులు ప్రొఫెషనల్ టాక్స్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. ఆయా శాఖలకు సంబంధించి జీఎస్టీ పన్ను చెల్లింపు పై సంపూర? అవగాహన కోసం సంబంధిత శాఖల అధికారులతో ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ కమర్షియల్ ట్యాక్స్ అధికారులను ఆదేశించారు. ప్రతి నెల సమన్వయ సమావేశాన్ని నిర్వహిస్తా మని, ఆ లోపు ఆయా ప్రభుత్వ శాఖలు ఎందుకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు . సమావేశంలో



కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్మెంట్ జాయింట్ కమిషనర్ సుధాకర్ రావు, డిప్యూటీ కమిషనర్ సురేష్, ఇంచార్జి డిఆర్ఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి చిరంజీవి, డ్వామా పిడి వెంకటరమణయ్య, పత్తికొండ ఆర్డీఓ భరత్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, డీపీఓ భాస్కర్, గనుల శాఖ అధికారి రవిచంద్, డిటిసి శాంత కుమారి, తదితరులు పాల్గొన్నారు..

# ఉప్పలూరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమము.



**ముద్దనూరు పల్లె వెలుగు జూన్ 17** ప్రతి పథకం గురించి అవగాహన కల్పించి రైతుల ముంగిటకే చేర్చడమే తమ (వ్యవసాయ శాఖ) లక్ష్యం అన్న వ్యవసాయ అధికారి ప్రతి రైతు పొలము పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని పథకాల గురించి అవగాహన పొంది లబ్ది పొందాలి అని తెలిపిన మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి. ముద్దనూరు మండలంలోని ఉప్పలూరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు.ఈ సంధరరేగా ఆయన మాట్లాడుతూ రైతులు స్వఛరేదముగా పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయ శాఖ ద్వారా అమలుచేసే పథకాల గురించి అవగాహన పొందాలి అన్నారు.గ్రామంలో ఉన్న సచివాలయంలో గ్రామ సభ ఏర్పాటు చేసి వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే పలు పథకాల గురించి రైతులకు వివరించారు.అన్నదాత సుఖీ భవ,పియం కిసాన్, వ్యవసాయ పరికరాలు,సూక్ష్మ పోషకాల ప్రాముఖ్యత ,చిరు సంచులు పథకం గురించి,వివిధ రకాల పంటల్లో రకాల ఎంపిక,విత్తన శుద్ధి ప్రాముఖ్యత,నూతన పద్దతుల గురించి అవగాహన కల్పించినట్లు తెలిపారు.కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే ప్రతి పథకం ప్రతి రైతుకు లబ్ది చేకూరేలా అవగాహన కల్పించడమే తమ అంతిమ లక్ష్యం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అంతిమ లక్ష్యం రైతులకు పొలం పిలుస్తోంది కార్యక్రమము ద్వారా అన్ని పథకాల గురించి అవగాహన కల్పించి,సకాలంలో సాగులో సలహాలు సూచనలు రైతులకు అందించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందేటట్లు తీర్చి దిద్ది అధిక ఆదాయం వచ్చేలా చేయడమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు వ్యవసాయ పనిముట్లు కావాలి అని అలాగే మేలు రకం విత్తనాలు కావాలి అని అడిగినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకుడు యన్.రామ సుంధర్ రెడ్డి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యావంతులుగా సత్తా చాటాలి







## - తల్లికి వందనంతో పేదలకు అండగా ప్రభుత్వం

## - టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు అసెంబ్లీ టిడిపి పరిశీలకుడు ఏవిఆర్ ప్రసాద్

**నంద్యాల ప్రతినిధి. జూన్ 17 .పల్లె వెలుగు ):** విద్యార్థి దశలో విద్యార్థులు తమ చుట్టూ ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకొని, ఉన్నత విద్యావంతులుగా సత్తా చాటాలని ఎస్పీజీ హైస్కూల్ పూర్వ విద్యార్థి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు అసెంబ్లీ టిడిపి పరిశీలకుడు ఏవిఆర్ ప్రసాద్ పిలుపునిచ్చారు.మంగళవారం ఎస్పిజి హైస్కూల్ లో సర్వేపల్లి రాధాక ృష? విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీవలత అధ్యక్షతన జరిగింది. పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా పాఠశాల చైర్మన్ ఎం జ్యోతి, పాఠశాల పూర్వ విద్యార్థిగా ఏవిఆర్ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ మన్నే క ృపాకర్ రావు హాజరయ్యారు. ఈ సందరరేగా ఏవిఆర్ ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఎస్పిజి హైస్కూల్ లో తాను చదువుకునే సమయంలో ఇందిర అనే విద్యార్థిని రాష్ట్రస్థాయి ర్యాంకుతో అప్పట్లో నంద్యాలకు పేరు ప్రఖ్యాతలు తేవడం జరిగిందని గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన తల్లికి వందనం పథకం ద్వారా అర్హులైన కుటుంబాల్లోని చదువుకునే పిల్లలందరికీ, ఒక ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం ద్వారా తల్లుల అకౌంట్లలో కి డబ్బును జమ చేసి విద్యారంగ పక్షపాత ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం నిలిచిందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యామంత్రి నారా లోకేష్ లకు క ృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సర్వేపల్లి రాధాక ృష? విద్యార్థి మిత్ర కిట్ల ను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యారంగంలో ఎస్పీజీ హై స్కూల్ కు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించాలని ఏవిఆర్ ప్రసాద్ పిలుపునిచ్చారు. మాజీ కౌన్సిలర్ క ృపాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని, వారి కుటుంబాలకు అండగా, సమాజాభివ ృద్ధిలో భాగస్వాములై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతన బ ృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం.

**రుద్రవరం.జూన్ 17 పల్లె వెలుగు :** నేడు రుద్రవరం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ 18 తేది ఉదయం గం10- 30 నిమిషాలకు ఎంపీపీ మబ్బు బాలస్వామి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. కావున ఈ సమావేశానికి పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు ,సర్పంచ్ లు, ఆయా శాఖలకు చెందిన అధికారులు వారి వారి ప్రగతి నివేదికలతో సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపిడివో తెలిపారు.



# కులగణన కోసం రోడ్డెక్కుతాం: వీహెచ్ హెచ్చరిక

కులగణన చేపట్టాలనే డిమాండ్తో అవసరమైతే రోడ్లెక్కి యుద్ధం చేయడానికి కూడా సిద్ధమని తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి. హనుమంతరావు సంచలన ప్రకటన చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కేవలం జనగణన గురించి మాట్లాడుతోందని, కులగణన ప్రస్తావన తీసుకురావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందరరేగా వీహెచ్ మాట్లాడుతూ, "కేంద్రం చేపడుతున్న జనగణన వల్ల బీజేపీకి తప్ప మరెవరికీ ప్రయోజనం ఉండదు. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాలైన బీసీలకు దీనివల్ల ఒరిగేది ఏమీ లేదు" అని అన్నారు. కులగణన ఆవశ్యకతను అన్ని రాజకీయ పార్టీలు గుర్తించి, దానికోసం గళం విప్పాలని ఆయన కోరారు. మరోవైపు, దేశంలో దాదాపు 16 సంవత్సరాల విరామం తర్వాత జరగనున్న జనగణనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ జనగణన ప్రక్రియ రెండు దశల్లో జరగనుంది. దేశ చరిత్రలో ఇది 16వ జనగణన కాగా, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత చేపడుతున్న 8వది కావడం గమనార్హం. జనగణన తొలి దశలో భాగంగా హిమాలయ ప్రాంతాలైన జమ్ముకశ్మీర్, లడక్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్లలో 2026 అక్టోబర్ 1వ తేదీ వరకు జనగణన పూర్తి చేయనున్నారు. రెండో దశలో, 2027 మార్చి 1వ తేదీ నాటికి దేశంలోని మిగిలిన అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో జనగణన పూర్తి చేయనున్నట్లు కేంద్ర హోం శాఖ స్పష్టం చేసింది. అయితే, ఈ జనగణనలో కులాల వారీగా వివరాలు సేకరిస్తారా లేదా అనే అంశంపై స్పష్టత లేకపోవడంతో వీహెచ్ వంటి నేతలు కులగణన కోసం పట్టుబడుతున్నారు.



# నేటి నుండి టిడిపి నాయకులు సచివాలయాల సందర్శన



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 17:** నేటి నుండి బండి ఆత్మకూరు మండలంలోని క్లస్టర్లు యూనిట్ ఇన్చార్జీలు బూత్ కన్వీనర్లు మూడు రోజులపాటు గ్రామ సచివాలయాలను సందర్శించనున్నారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముమ్మడి నాగ క ృషా?రెడ్డి కార్యచర్య ప్రణాళికను సిద్ధం చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. తల్లికి వందనం గ్యాస్ సబ్సిడీ పథకాల సమస్యల పరిష్కారం కొరకు ఆయా గ్రామ సచివాలయాల ప్రాంగణంలో గ్రామ అధ్యక్షులు నాయకులు పథకాలను లబ్ధి చేకూరని వారితో చర్చించడమే కాకుండా గ్రామ ప్రజల ఇతర సమస్యలను పరిష్కరించేందుకై కార్యచరణ రూపొందించి తరువాత శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి ద ృష్టికి తీసుకుని వెళ్లి సమస్యలు పరిష్కరించుకోవాలని నిర?యించినట్లుగా పార్టీ అధ్యక్షుడు ముమ్మడి క ృషా?రెడ్డి తెలిపారు. ఈనెల 18న చిన్నదేవలాపురం నారాయణపురం సంతజూటూరు, పెద్దదేవలాపురం భోజనం, పరమటూరు, బండి ఆత్మకూరు ఒకటి, బండి ఆత్మకూరు 2,సచివాలయాల ప్రాంగణంలో ప్రజలతో చర్చిస్తారు. 19న పార్నపల్లి, కాకనూరు, ఎర్రగుంట్ల,ఏ కోడూరు, బి కోడూరు,కడమల కాలువ, వెంగళ రెడ్డిపేట పేటలోను, 20న సింగవరం, రామాపురం సోమయ్యలపల్లి ఈ ర్నపాడు, లింగాపురం, జేసి పాలెం,గ్రామంలోని సచివాలయం ప్రాంగణాల్లో చర్చిస్తారు. తల్లికి వందనం గ్యాస్ సబ్సిడీ పథకాల ద్వారా లబ్ధి పొందని పేద ప్రజలు ఆయా గ్రామాలలోని సచివాలయ ప్రాంగణాల్లో పార్టీ కార్యకర్తలకు తెలియజేస్తే పథకాలు వారికి అందే విధంగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో పరిష్కరించడం జరుగుతుందని ముమ్మడి పేర్కొన్నారు.

# 33/11కేవీ సబ్ స్టేషన్ ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క





## మరో మూడు సబ్ స్టేషన్లకు శంకుస్థాపన
## పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ కావ్య, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి జూన్ 17 పల్లె వెలుగు ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు. జిల్లాలోని కొత్తపల్లి గోరి మండలం చెన్నాపూర్ లో ఏర్పాటు చేసిన 33/11కెవి సబ్ స్టేషన్ ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావుతో కలిసి స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. అనంతరం సబ్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.

**డిప్యూటీ సీఎంకు ఘన స్వాగతం..** పర్యటనలో భాగంగా జయశంకర్ జిల్లాకు చేరుకున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబుకు చెన్నాపూర్ గ్రామంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, జిల్లా అధికారులు పుష్ప గుఛరే ఇచ్చి ఘన స్వాగతం పలికారు.

**2వేల వాహనాలతో భారీ బైక్ ర్యాలీ..** చెన్నాపూర్ సబ్ స్టేషన్ ప్రారంభం అనంతరం డిప్యూటీ సీఎం రోడ్డు మార్గం ద్వారా భూపాలపల్లికి బయలుదేరారు. భూపాలపల్లి మండలం మోరాంచపల్లికి చేరుకోగానే కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. సుమారు 2వేల ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీతో భూపాలపల్లి మంజూర్ నగర్ సభా స్థలానికి చేరుకున్నారు.

**మూడు సబ్ స్టేషన్లకు శంకుస్థాపన** రూ. 2కోట్ల వ్యయంతో భూపాలపల్లి మండలం మంజూర్ నగర్, చిట్యాల మండలం నవాబుపేట, గణపురం మండలం ధర్మారావుపేటలో నిర్మించే మూడు సబ్ స్టేషన్ లకు మంజూర్ నగర్ వద్ద డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ చైర్మన్ కర్నాటి వరుణ్ రెడ్డి,సింగరేణి అధికారులు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కొమురయ్య, జిల్లా నాయకులు, పిప్పాల రాజేందర్, అప్పం కిషన్, దేవన్, దాట్ల శ్రీను, తోట సంతోష్, తోట రంజిత్, చరణ్, చుంచు మహేష్, కాంగ్రెస్, ఐఎన్టీ యూసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# మొదలైన ఆయిల్ ఫామ్ హార్వెస్టింగ్...!





## రైతు మోములో చిరునవ్వు...!
## 30 ఏళ్ళ పాటు రైతుకు నికర ఆదాయం...
## గణపురం మండలంలో ఇప్పటికే 300 ఎకరాలల్లో అయిల్ ఫామ్ సాగు...
## టన్ను ఆయిల్ ఫామ్ ధర రూ.18748/-...
## సంవత్సరానికి రూ.1,20,000/- నుండి రూ.1,50,000/- నికర ఆదాయం...
## బ్యాంకర్స్ మరియు రైతులతో త్వరలోనే సమావేశం నిర్వహిస్తాం..
## సెవెన్ ఆగ్రో ఇండస్ట్రీస్ ఎండీ గండ్ర గౌతమ్ రెడ్డి

**భూపాలపల్లి జూన్ 17 పల్లె వెలుగు ప్రతినిధి:** రైతులకు 30 ఏండ్ల పాటు నికర ఆదాయం ఇచ్చే పంట ఆయిల్ ఫామ్ అని రైతులందరూ వరి మిర్చి పంటలకు ప్రత్యమ్నాయ పంటగా ఆయిల్ ఫామ్ సాగు చేయాలని కోరిన సువెన్ ఆగ్రో ఇండస్ట్రీస్ ఎం.డీ గండ్ర గౌతమ్ రెడ్డి గణపురం మండలం కొండాపూర్ గ్రామంలో రైతు అశోక్ రెడ్డి ఆయిల్ ఫామ్ తోటను పరిశీలించి,రైతులకు ఆయిల్ ఫామ్ సాగు యొక్క అవశ్యకతను వివరించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ..భారత దేశంలో ప్రతి ఒక్కరూ స్వీకరించే ఆహార పదార్థాల్లో ఎక్కువ ఆయిల్ ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర?యంతో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయిల్ ఫామ్ పంటను ప్రత్యామ్నాయ పంటగా సాగు చేయాలని రైతులకు సూచించినప్పుడు తన తండ్రి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి రైతులకు ఒక్క మంచి ఆదాయ వనరుగా ఉన్న ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన కల్పించేందుకు రైతులను అశ్వారావుపేట లోనీ ఆయిల్ ఫామ్ తోటల వద్దకు తీసుకెళ్ళి అక్కడి రైతులతో మాట్లాడించి మరియు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పరిశీలించే కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఆ తరువాత రైతులు చాలా మంది ఆయిల్ ఫామ్ సాగు పై మొగ్గు చూపడం జరిగింది. గణపురం మండలంలో ఇప్పటికే 120 మంది రైతులు 300 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగును చేపట్టడం జరిగింది. మంగళవారం కొండాపూర్ గ్రామంలోని మాజీ ఎంపీటీసీ అశోక్ రెడ్డి 14 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారు. ఇప్పటికే దాదాపు 6 టన్నుల ఆయిల్ ఫామ్ దిగుబడి రావడం జరిగింది .ఇది ప్రతి నెల ఒక్క ఉద్యోగికి నెల జీతం వచ్చినట్లు రైతులకు ప్రతి నెల నికర ఆదాయం దాదాపు 30 ఏండ్ల వరకు ఉంటుందని తెలిపారు.రైతులు చాలా మంది అశోక్ రెడ్డి,రమణాకర్ లను చూసి ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి ఆసక్తి చూపించడం చాలా సంతోషకరమైన విషయం అని తెలియచేశారు.ఆయిల్ ఫామ్ సాగుపై ఉన్న అనుమానాలు ఇప్పటికే చాలా మంది రైతులకు తొలగిపోయాయి.అదే విధంగా రైతులు అడవి పందుల తో ఇబ్బంది ఉందని, చుట్టు పెన్సింగ్ వేయడానికి సబ్సిడీ వచ్చేలా చేయమని మా ద ృష్టికి తీసుకురావడం జరిగింది.ఇట్టి విషయంపై ఇప్పటికే బ్యాంకు అధికారులతో మాట్లాడటం జరిగింది 15 రోజుల్లో బ్యాంకు వాళ్ళతో,రైతులతో సమావేశం ఏర్పాటు చేస్తామని, బ్యాంకు లోన్ వచ్చేలా చూస్తామని తెలిపారు.అనంతరం రైతులు గౌతమ్ రెడ్డిని రైతులు శాలువా కప్పి సత్కరించారు.



## వరంగల్ జిల్లా జర్నలిస్ట్స్ పిల్లలకు ఫీజు రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ
### - వరంగల్ జిల్లా కలెక్టర్, డీఈఓ కు కృత్షతలు తెలియజేసిన టీఎస్ జేయూ



**వరంగల్ జూన్ 17 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్స్ పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని టీఎస్ జేయూ వరంగల్ జిల్లా నాయకులు జిల్లా కలెక్టర్ నీ కోరగా తక్షణమే జిల్లా కలెక్టర్ జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ని కల్పించాలంటూ వరంగల్ జిల్లా డిఈఓ కి తెలియపరచగా వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం రోజున వరంగల్ జిల్లా డీఈఓ ఎం. జ్ఞానేశ్వర్ జర్నలిస్ట్స్ పిల్లలకి రాయితీ కల్పిస్తూ ప్రొసీడింగ్ కాపీని టీఎస్జేయు నాయకులకు అందజేశారు. ఈ సందరరేగా టీఎస్ జేయు వరంగల్ జిల్లా నాయకులు వరంగల్ జిల్లాలో పనిచేస్తున్నటువంటి వర్కింగ్ జర్నలిస్ట్స్ పిల్లలకి ప్రైవేట్ పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ ప్రొసీడింగ్ కాపీని ఇవ్వడం పట్ల వరంగల్ జిల్లా కలెక్టర్ మరియు డీఈఓ కి క ృతజ్ఞతలు తెలియజేశారు.

## మహిళను చెట్టుకు కట్టేసిన ఘటనపై రోజా స్పందన



ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గంలో జరిగిన సంఘటనపై వైసీపీ నేత రోజా ధ్వజమెత్తారు. కుప్పం మండలం నారాయణపురం గ్రామంలో అప్పు తీర్చలేదన్న నెపంతో ఓ మహిళను చెట్టుకు కట్టేసి, దాడి చేసి, అమానుషంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. చంద్రబాబు ఇలాకాలోనే మహిళలకు రక్షణ కరువైందని, అధికారం అండతో టీడీపీ నేతలు బరితెగిస్తున్నారని రోజా మండిపడ్డారు. అప్పు తీర్చలేదని ఒక ఆడబిడ్డను చెట్టుకు కట్టేసి చిత్రహింసలకు గురిచేసిన ఘటన దారుణమని అన్నారు. అధికారం చేతిలో ఉంటే విచక్షణ మరిచిపోయి ఇంతలా బరితెగిస్తారా అని ఆమె ప్రశ్నించారు. ఇదేనా మహిళలకు టీడీపీ ప్రభుత్వం ఇచ్చే గౌరవం అంటూ తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ ఘటనపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, బాధితురాలికి న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## ముదిరాజ్ లను బీసీ-డి బీసీ-ఏలోకి మార్చాలి
### ఉప ముఖ్యమంత్రి కి మెపా వ్యవస్థాపక అధ్యక్షులు కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ వినతి పత్రం



**భూపాలపల్లి జూన్ 17 పల్లె వెలుగు ప్రతినిధి:** ముదిరాజులను బిసి డి నుంచి బీసీ ఏలోకి మార్చాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ జయశంకర్ జిల్లాకి పలు అభివ ృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన సందరరేగా ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ముదిరాజ్ లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వారిని కోరారు. రేగొండ మండలం చెన్నాపురం గ్రామంలో ముదిరాజ్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయాలని కోరారు.వర్షాకాలం మొదలైన సందరరేగా మత్స్యకారులకు ఉచిత చేప పిల్లలు అందించే కార్యక్రమాన్ని త్వరగా చేపట్టి 100% చేప పిల్లల పంపిణీ చేయాలని వారు కోరారు. మంత్రివర్గ విస్తరణలో ముదిరాజ్ ఎమ్మెల్యే శ్రీహరి కి మంత్రి పదవి ఇచ్చిన సందరరేగా ప్రభుత్వానికి క ృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శ్రీనివాస్ ముదిరాజ్ స్వగ్రామంలో ని కుల దైవం పెద్దమ్మతల్లిని దర్శించుకోవడం జరిగింది. గ్రామంలోని ముదిరాజ్ పెద్దలతో మాట్లాడుతూ ముదిరాజుల అందరికీ త్వరలోనే మంచి రోజులు వస్తాయని అందరం ఐక్యమతంగా ఉంటే మన హక్కులు సాధించుకుంటామని ఉద్యోగ వ్యాపార రాజకీయ సాధికారత సాధ్యపడుతుందని ముదిరాజ్ లు అన్ని రంగాల్లో అభివ ృద్ధి సాధిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర అధ్యక్షులు రేగుల మొగిలి ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీస రమేష్ ముదిరాజ్, జయశంకర్ జిల్లా అధ్యక్షులు పుట్ట తిరుపతి ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కౌటం రమేష్ ముదిరాజ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ జోడు ప్రదీప్ ముదిరాజ్ నాయకులు జోడు ఈశ్వర్, పెండ్యాల వెంకటేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి అవార్డ్ గ్రహీతని సన్మానించిన తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్



**హైదరాబాద్ జూన్ 17 పల్లె వెలుగు ప్రతినిధి:** ఇటీవల రాష్ట్రపతి అవార్డ్ పొందిన ఎ టి ఆనంద్ ముదిరాజ్ ని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ వారి నివాసం లో కలిసి శాలువ తో సన్మానించారు.అదేవిధంగా ఇటీవల వారి కూతురి వివాహం జరినందున నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ముదిరాజ్,వెంకట ముదిరాజ్ మరియు స్థానిక ముదిరాజ్ సంఘ నాయకులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్ సంక్షేమానికి కృషి చేస్తుంది
### ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్



**వనపర్తి జూన్ 17 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లాలోని ఆత్మకూరు మండల ముదిరాజ్ సంఘం నాయకుల ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆత్మకూరు మండలం లో పర్యటించారు. ఈ సందరరేగా స్థానిక ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ లో సమావేశం నిర్వహించారు. స్థానిక ముదిరాజ్ కులస్థులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చైర్మన్ కి వివరించారు. ఈ సందరరేగా చైర్మన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజుల సంక్షేమానికి క ృషి చేస్తోందని కామారెడ్డి డిక్లరేషన్ లో మాట ఇచ్చిన విధంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని అదేవిధంగా కులగణన నిర్వహించి అత్యధిక జనాభా ముదిరాజులదే అని నిరూపించింది అనే విషయాన్ని గుర్తుచేశారు. అదేవిధంగా ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి ముదిరాజ్ కి మంత్రిపదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియచేశారు.ఈ సందరరేగా స్థానిక ముదిరాజ్ సంఘ నాయకులు చైర్మన్ ని శాలువా తో సత్కరించారు. చైర్మన్ తమ ఆహ్వానాన్ని మన్నించి ఆత్మకూరు మండల పర్యటన కి విచ్చేసినందుకు ఆత్మకూరు మండల ముదిరాజ్ సంఘం నాయకులు ధన్యవాదాలు తెలియచేశారు.ఈ పర్యటన సందరరేగా లక్ష్మీకాంత్ ముదిరాజ్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువజన కార్యదర్శి గారి గ ృహం లో తేనీటి విందును స్వీకరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ ముదిరాజ్ , వెంకట్ ముదిరాజ్ మరియు స్థానిక ముదిరాజ్ సంఘ నాయకులు మరియు భారీ ఎత్తున ముదిరాజ్ కులస్థులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో సంక్షేమాన్ని వెనకబడనివ్వం.. అభివృద్ధిని ఆగనివ్వం..





- ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలపై ఒక్క రూపాయి భారం మోపకుండా వేల కోట్లతో సంక్షేమ పథకాలు
- రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురాబోతున్నం..
- రాష్టానికి మేలు చేయాలన్న తపనతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం క్యాబినెట్ నిరంతరం కృషి
- చెన్నాపూర్ లో సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం,మంజూరునగర్,నవాబుపేట,ధర్మారావుపేట

## సబ్ స్టేషన్ల నిర్మాణ పనుల శంకుస్థాపన

**భూపాలపల్లి జూన్ 17 పల్లె వెలుగు ప్రతినిధి:** ప్రజా ప్రభుత్వంలో సంక్షేమాన్ని వెనకబడనివ్వం.. అభివృద్ధిని ఆగనివ్వమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈరోజు మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డీసీసీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా కొత్తపల్లిగోరి మండలం చెన్నాపూర్ గ్రామంలో నూతనంగా రూ. 140 లక్షలతో నిర్మించిన సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. అనంతరం మొరంచపల్లి నుండి మంజూరునగర్ వరకు వరకు సాగిన పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించగా, ఈ ర్యాలీలో అతిథులు ప్రచార రథంపై ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అనంతరం మంజూరునగర్లో నవాబుపేట, ధర్మారావుపేట, మంజూరునగర్ గ్రామాల్లో నూతనంగా నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలపై ఒక్క రూపాయి భారం మోపకుండా వేల కోట్లతో సంక్షేమ పథకాలు తీసుకువస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురాబోతున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం క్యాబినెట్ నిరంతరం క ృషి చేస్తుంద న్నారు.ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని అన్నారు. రూ.22,500 కోట్లు ఖర్చు చేసి 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించబోతున్నామని తెలిపారు. గత పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి, కనీసం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. మేం అధికారంలోకి రాగానే సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించామున్నారు. ఏడాదిన్నర కాలంలో 57వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం, మరో 30 వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయబోతున్నామన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు యువతను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకాన్ని తీసుకువచ్చామన్నారు. 5 లక్షల మంది నిరుద్యోగులు వారి కాళ్లపై వారు నిలబడేలా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్ల నిధులు ఖర్చు చేయనున్నామన్నారు. ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని మొదటి ఏడాదిలోనే చేసిందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ కోసం రూ. 21,500 కోట్లు ఖర్చు చేసామన్నారు. రూ.13 వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రతి నెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో సగభాగంగా ఉన్న మహిళలు రాష్ట్రంలోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి, గుడికి, లేదా పిల్లల బడికి వెళ్లేందుకు ప్రతి మహిళ ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించిందన్నారు. పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలల్లో పెద్ద సంఖ్యలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకం

### మంత్రి శ్రీధర్ బాబు



**భూపాలపల్లి జూన్ 17 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా అభివ ృద్ధిలో అధికారుల పాత్ర కీలకం అని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.మంగళవారం ఐడి ఓసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్థానిక శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, తో కలిసి జిల్లా స్థాయి సమీక్షా సమావేశం అధికారులతో నిర్వహించారు.ఈ సందరరేగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ జిల్లా అభివ ృద్ధిలో అధికారుల పాత్ర కీలకం అని ఎల్లపుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మక గా చేపట్టిన ఇందిర ఇల్లు అర్హులైన నిరుపేదలకు చెందాలని పూర్తిస్థాయిలో అధికారులు విచారణ జరిపి అనారులను గుర్తించి తొలగించాలని అన్నారు. తొందరపడి తప్పులు చేయొద్దని, రేషన్ కార్డుల జారీ చేసేందుకు విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమ ల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. సన్న బియ్యం పంపిణీలో క్వాలిటీ, క్వాన్టిటీ ఉండాలని, నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. అక్రమాలకు పాల్పడితే ఎలాంటి పైరవీలకు అవకాశం లేకుండా 6ఏ కేసు నమోదులు చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు గురించి మాట్లాడుతూ మంత్రి, ఎమ్మెల్యే లు చెప్పినా పైరవీలకు అవకాశం లేకుండా నిరూపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సూచించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని గ్రామాల్లో నిర్వహించాలని తెలిపారు. ఎలాంటి దరఖాస్తులు ప్రజల నుండి వస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఖాళీగా ఉన్న చౌక దుకాణాలు భర్తీ చేయాలని సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకంలో పాడి గేదెల యూనిట్లు ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ సమావేశంలో ఎస్పి కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## గడివేముల సహకార సంఘం మాజీ అధ్యక్షులు ఒడ్డు ప్రతాప్ రెడ్డి నాలుగో వర్ధంతి నిర్వహణ.







**పల్లె వెలుగు దినపత్రిక .** నంద్యాల జిల్లా గడివేముల మండల పరిధిలోగల పెసరవాయి గ్రామంలో జన్మించిన శ్రీ ఒడ్డు ప్రతాప్ రెడ్డి గడివేముల సహకార సంఘం మాజీ అధ్యక్షులు నేటికీ నాలుగు వర్ధంతి సందరరేగా ఆయన కుటుంబ సభ్యులు భార్య శ్రీమతి లక్ష్మీదేవి, కూతురు ప్రశాంతి, ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి సందరరేగా గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి అభిమానులు పాల్గొని మరణించిన వారిని గుర్తుచేసుకుంటూ జరుపుకునేవి వర్ధంతులు వీటిని సంవత్సరికాలు అని కూడా అంటారు, ఇవి ప్రతి సంవత్సరం వ్యక్తి మరణించిన తేది నాడు జరుపుకుంటారు. వర్ధంతిని ఆంగ్లంలో డెత్ యానివర్సరీ అంటారు. అనేక ఆసియా దేశ సంస్కృతులతో పాటు భారతదేశ సంస్కృతిలో ఒక సాంప్రదాయం వర్ధంతిని జరుపుకోవడం. పుట్టినరోజు లాగానే వర్ధంతిని ప్రతి సంవత్సరం జరుపుకుంటారు, కానీ పుట్టిన తేదీ బదులుగా ఇది ఒక కుటుంబ సభ్యుడు లేదా ఇతర ముఖ్యమైన వ్యక్తి మరణించిన తేదీ నాడు జరుపుకుంటారు. హిందూ మతానికి సంబంధించి ప్రధానంగా భారతదేశంలో వర్ధంతి నాడు హిందువులు పూర్వీకులను కొలవటం, వారి సమాధులను పూజించడం, వారి ఆశీస్సులను కోరడం వంటివి చేస్తరు, వర్ధంతిని వ్యవహారికంగా ఏడేడు అంటారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకురాలు ఒడ్డు లక్ష్మీదేవి, భోదనం మల్లికార్జున రెడ్డి,వెంకటరామిరెడ్డి, తుమ్ బాలేశ్వర్ రెడ్డి,గ్రామంలో ఉన్న అభిమానులు కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

# సింగరేణి సంస్థను బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం





## ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

**భూపాలపల్లి జూన్ 17 పల్లె వెలుగు ప్రతినిధి:** సింగరేణిసంస్థను బలోపేతమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతెలిపారు.మంగళవారం కెటికె 2 పరిశీలించారు. అనతరం జిఎం కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.ఈసందరరేగా ఆయన మాట్లాడుతూ మారిన మార్కెట్ పరిస్థితిలకు అనుగుణంగా సింగరేణి ఎదగాలని సూచించారు.బొగ్గుతోపాటు ఇతర మైనింగ్ రంగాల్లోకి విస్తరించాలని సూచించారు.45 వేలకు పైబడిన ఉద్యోగులు ఉన్న రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ, భవిష్యత్తు తరాలకు ఉపాధిని అందించే సింగరేణి బలోపేతం కావడమే ప్రభుత్వ లక్ష్యం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.సింగరేణి లాభాల్లో ఉండి సంస్థ ఉద్యోగులకు, సింగరేణి ప్రాంత ప్రజలకు, రాష్ట్ర ప్రభుత్వానికి మేలు జరగాలన్నది ప్రభుత్వ ప్రధాన ఆలోచన అని డిప్యూటీ సిఎం తెలిపారు.గతంలో బొగ్గు రంగంలో సింగరేణి, కోల్ ఇండియాలది ఏకచత్రాధిపత్యం కానీ ఇటీవలప్రపంచ వ్యాప్తంగా బొగ్గు రంగంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో మార్కెట్లో పోటీకి తట్టుకొని సింగరేణి నిలబడాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు.ప్రైవేట్ కంపెనీల బొగ్గు ఉత్పత్తి వ్యయం, ఆ కంపెనీలు బహిరంగ మార్కెట్లో బొగ్గు ఏ ధరకు అమ్ముతున్నాయి, సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి వ్యయం, బహిరంగ మార్కెట్లో సింగరేణి బొగ్గుకు ఉన్న ధర ఎప్పటి కప్పుడు అధికారులు, సిబ్బంది పోల్చుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఈ ఉత్పత్తి వ్యయం, మార్కెట్లో బొగ్గు ధరలకు సంబంధించిన వివరాలను సింగరేణి కార్మికులకు అవగాహన కలిగేలా మైన్స్ వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని, సింగరేణి కార్మికులు, అధికారులకు అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం సూచించారు.ఇదంతా ఒక భాగమైతే మైనింగ్ రంగంలో 136 సంవత్సరాల అనుభవం ఉన్న సింగరేణి కంపెనీ బొగ్గుతోపాటు ఇతర మైనింగ్ కార్యకలాపాలపై ద ృష్టి పెట్టి లాభాలు ఆర్జించే ఆలోచన చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రపంచంలో ఉన్న క్రిటికల్ మినరల్స్ ఏమిటి , వాటికి ఉన్న డిమాండ్ ఎంత అన్న అంశాలపై అధ్యయనం చేసేందుకు కన్సల్టెంట్స్ ను నియమించుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. భవిష్యత్తు గురించి ఆలోచన చేయకపోతే ముందు తరాలకు నష్టం చేసినట్టు అవుతుందని డిప్యూటీ సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. సింగరేణిలో పూర్తిగా వ్యాపారమే కాదు మానవీయ కోణం కూడా ఉండా లని తెలిపారు.సింగరేణి మైన్ కార్యకలాపాలు జరిగే ప్రాంతం మొత్తం వరకు అక్కడి ప్రజల సంక్షేమాన్ని ద ృష్టిలో పెట్టుకో వాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. భూపాలపల్లి నియోజ కవర్గంలో రెండు గ్రామాలు ప్రభావితం అవుతు న్నాయని స్థానికులు తెలిపారు, ఈ అంశంపై విచారణ చేయాలని, సింగరేణి మైన్స్ కోసం భూమి కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇవ్వాల్సిన జాబితా పై విచారించాలని అర్హుల జాబితా పంపాలని అధికారులను ఆదేశించారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యం ఇటీవల కల్పించాం, సింగరేణిలోని శాశ్వత ఉద్యోగులకే కాదు కాంట్రాక్టు కార్మికులకు కూడా బోనస్ చెల్లిస్తున్న విషయాన్ని సమావేశంలో చర్చించారు. సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, సింగరేణి సిఎండి బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సింగరేణి డైరెక్టర్ పా గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామానికి ఫీల్డ్ అసిస్టెంట్ కావాలి కనకవీడు గ్రామస్తుల డిమాండ్

**నందవరం పల్లె వెలుగు జూన్ 17** ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలంలో కనకవీడు గ్రామంలో కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం కావస్తుందని ఇంతవరకు మాకు ఫీల్డ్ అసిస్టెంట్లు లేరని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మా గ్రామంలో ప్రజలు ఉపాధి లేక వలసలు వెళ్లిపోవాల్సి వస్తుందని గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామ తీర్మానం కొరకు మేము కోరుకునే వ్యక్తి ఫీల్డ్ అసిస్టెంట్ మాకు కావాలని గ్రామస్తులు పంచాయతీ సెక్రెటరీకు మర్యాదపూర్వకంగా అర్జీ ఇచ్చారు. గ్రామసభ ద్వారా ప్రజలు ఎవరినైతే ఎన్నుకుంటారో వారిని గ్రామానికి ఫీల్డ్ అసిస్టెంట్ గా నియమించాలని గ్రామ పెద్దలు, నాయకులు అన్నారు. ఈ రోజు గ్రామ సభ కు ఎవరో రాలేదని గ్రామపంచాయతీ సెక్రెటరీ యుఆర్ డి సందీప్, ఎంపీడీవో పుల్లయ్య, గ్రామ సభ వాయిదా వేశారని గ్రామ ప్రజలు ప్రశ్నించారు. అలాగె గ్రామ ప్రజలు పంచాయతీ సెక్రెటరీ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దేశ్వరి, ఎంపిటిసి సుశీలమ్మ ,గ్రామ యువ నాయకులు పెద్ద ఈరన్న, చంద్రబాబు నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ శివయ్య, మాజీ సర్పంచ్ స్వామి దాసు, బి రాముడు, చిన్న ఈరన్న, బి కొండన్న, బి బాలయ్య, బీటి గోవిందు, బి నరసింహులు, చంద్రశేఖర్ ఆచారి, బి శ్రీనివాసులు జయరాముడు, కే మత్తయి, ఎస్ ప్రతాప్ ,ఎం కిషోర్ దానమయ్య సునీల్ ఆదాం మోజేష్ వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణలో రేపటి నుంచి టెట్ పరీక్షలు: సర్వం సిద్ధం చేసిన విద్యాశాఖ

తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహణకు సర్వం సిద్ధమైంది. రేపటి నుంచి, అంటే జూన్ 18వ తేదీ నుంచి ఈ నెల 30వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. పాఠశాల విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రకటించింది. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 66 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతీరోజూ రెండు సెషన్లలో పరీక్షలు జరుగుతాయి. మొదటి సెషన్ ఉదయం 9 గంటల నుంచి 11:30 గంటల వరకు, రెండవ సెషన్ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు కొనసాగుతుంది.వివిధ తేదీల్లోపేపర్లవారీగా పరీక్షల షెడ్యూల్ ఈ విధంగా ఉంది

పేపర్-2 పరీక్షలు జూన్ 18, 19, 24 (మొదటి షిఫ్ట మాత్రమే), 28, 29, 30 తేదీలలో జరుగుతాయి.
పేపర్-1 పరీక్షలు జూన్ 20, 23, 24 (రెండవ షిఫ్ట మాత్రమే), 27 తేదీలలో నిర్వహించనున్నారు.ఈ ఏడాది టెట్ కోసం ఏప్రిల్ 15 నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించారు.

# మహానంది క్షేత్రంలో అధికారుల పర్యవేక్షణ లోపం.





**చేతివాటం ప్రదర్శిస్తున్న సిబ్బందికి అధికారుల వత్తాసు..**

**ప్రధాన కార్యాలయం పేరుతో అక్రమ వసూళ్లు.. .**

**రెగ్యులర్ ఈవో లేక అవకతవకలు..**

మహానంది, పల్లె వెలుగు. మహానంది దేవస్థానంలో గోవులకు పశుగ్రాసం విక్రయశాల వద్ద భక్తుల నుండి ఏజెన్సీ సిబ్బంది ఒకరు డబ్బులు తీసుకొని, రసీదు ఇవ్వకుండా గోవులకు పశుగ్రాసం విక్రయించారని ఆరోపణలు వినవస్తున్నాయి. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం వల్లే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని ప్రచారం. క్షేత్రంలో పనిచేసే ఏజెన్సీ ఉద్యోగుల నుండి కాంట్రాక్టర్ ఒకరు అక్రమ వసూళ్ల దందా చేపట్టినట్లు తెలిసింది. ఏపీ రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రధాన కార్యాలయం పేరుతో అక్రమ వసూళ్లకు తెరలేపినట్లు విశ్వాసనీయ సమాచారం. ఇటీవల మహానంది దేవస్థానంలో పనిచేస్తున్న ఏజెన్సీ ఉద్యోగులకు గత మూడు నెలల నుంచి విడుదల కావాల్సిన పాత బకాయిలు కొన్ని కారణాలవల్ల చెల్లింపులు ఆగిపోయాయి. మే నెల చివరి వారంలో ఫిబ్రవరి, మార్చి రెండు నెలలకు సంబంధించి, జూన్ మొదటి వారంలో మే నెల కు సంబంధించి మహానంది దేవస్థానం అధికారులు తీసుకున్న చర్యలతో బకాయిలను చెల్లింపులు సంబంధిత ఏజెన్సీ కి బకాయిలను దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు బదిలీ చేశారు. అయితే ఇక్కడ త్రికాసు మొదలైనట్లు తెలుస్తుంది. చట్ట ప్రకారం 3 శాతం ఏజెన్సీ నిర్వాహకులు కమిషన్ రూపంలో తీసుకోవడంతో పాటు పీఎఫ్ మరియు ఇతర చెల్లింపులు పోను ఏజెన్సీ సిబ్బందికి మిగతా మొత్తాన్ని చెల్లించాల్సి ఉంది. ఇవి అన్ని పోయినా కూడా మీ యొక్క ఏజెన్సీ 6 నెలలకు ఒకసారి రెన్యువల్ చేయాలంటే రాష్ట్ర దేవాదాయ శాఖ కార్యాలయంలో ముడుపులు చెల్లించాల్సి ఉంటుందని వాటి అన్నింటిని ఏజెన్సీ సిబ్బంది భరించాలని ఏజెన్సీ నిర్వాహకులు కుండ బద్దలు కొట్టి చెప్పినట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. ఏజెన్సీ కాంట్రాక్టర్ ఏజెన్సీ సిబ్బందికి సక్రమంగా చెల్లించాల్సిన మొత్తం అక్రమంగా దేవాదాయ శాఖ నుండి కానీ, ఏజెన్సీ సిబ్బంది నుండి కానీ ఎలాంటి అనుమతులు లేకుండా వారి జీతాల్లో ముడుపుల పేరుతో కోత విధించి, వారి జీతభత్యాలు ఏజెన్సీ సిబ్బంది ఖాతాల్లోకి జమ చేశారు అనేది తీవ్ర చర్చనీయాంశంగా మారినట్లు తెలుస్తుంది. దాదాపు 82 మంది ఏజెన్సీ సిబ్బంది మహానంది దేవస్థానంలో పనిచేస్తున్నట్లు సమాచారం. ఫిబ్రవరి మాసం మధ్యలో కొత్తగా చేరిన కొంతమంది వారి 15 రోజుల జీతభత్యాలు మాయమైనట్లు తెలుస్తుంది. నెలకు 30 వేల రూపాయలు ఏజెన్సీ సిబ్బంది జీతాల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా గుట్టు చప్పుడు కాకుండా రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం పేరుతో దందా కుశ్రీకారం చుట్టడం పలు విమర్శలకు తావిస్తున్నట్లు తెలుస్తుంది. ఏజెన్సీ ఉద్యోగులకు రావాల్సిన జీతభత్యాల్లో ఏజెన్సీ నిర్వాహకులు కోత విధించి చెల్లింపులు చేపట్టారు అనే అంశం బయటికి పొక్కడంతో ఇప్పటికే ఆలయ అధికారులు ఏజెన్సీ నిర్వాహకులను తీవ్రంగా మందలించినట్లు తెలుస్తుంది. ఏజెన్సీ సిబ్బంది జీతభత్యాల్లో కోతలు వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలని తీవ్రంగా హెచ్చరించినట్లు సమాచారం.

# టీపీసీసీ చీఫ్‌కు కేటీఆర్ లీగల్ నోటీసులు

**ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఆరోపణలే ప్రధాన కారణం**

**తనపై మహేశ్ కుమార్ గౌడ్ చేసిన ఆరోపణలను తీవ్రంగా పరిగణించిన కేటీఆర్**

**కేసీఆర్, కేటీఆర్ గతంలో ఫోన్లను ట్యాప్ చేశారన్న మహేశ్ కుమార్ గౌడ్**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ లీగల్ నోటీసులు పంపారు. రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపణలు చేశారన్న కారణంతో కేటీఆర్ ఈ నోటీసులు పంపినట్లు తెలుస్తోంది. కొంతకాలంగా తెలంగాణ రాజకీయాల్లో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. పలువురు రాజకీయ నాయకులు, అధికారుల పేర్లు ఈ కేసులో వినిపిస్తున్నాయి. ఈరోజు మీడియా సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ హయాంలో ఫోన్ ట్యాపింగ్ చేసినందుకు కేసీఆర్, కేటీఆర్ సిగ్గుతో తలదించుకోవాలని అన్నారు. చట్ట వ్యతిరేకంగా ఎంతోమంది ఫోన్లను ట్యాప్ చేశారని, సిట్ దర్యాప్తులో 650 మంది కాంగ్రెస్ నాయకుల ఫోన్లను ట్యాప్ చేసినట్లు తెలిసిందని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలోనే కేటీఆర్ లీగల్ నోటీసులు పంపినట్టు తెలుస్తోంది.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదం.. ఈరోజు 6 ఎయిరిండియా విమానాలు రద్దు




గత వారం అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం నేపథ్యంలో బోయింగ్ సంస్థకు చెందిన 787-8 డ్రీమ్‌లైనర్ విమానాల భద్రతపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో ఎయిర్ ఇండియా మంగళవారం ఆరు అంతర్జాతీయ డ్రీమ్‌లైనర్ విమాన సర్వీసులను రద్దు చేసింది. విమానయాన నియంత్రణ సంస్థ డీజీసీఏ కూడా ఈ విమానాలపై ప్రత్యేక దృష్టి సారించింది. రద్దు చేయబడిన సర్వీసులలో ఏఐ 915 (ఢిల్లీ-దుబాయ్), ఏఐ 153 (ఢిల్లీ-వియన్నా), ఏఐ 143 (ఢిల్లీ-పారిస్), ఏఐ 159 (అహ్మదాబాద్-లండన్), ఏఐ 133 (బెంగళూరు-లండన్), ఏఐ 170 (లండన్-అమృత్‌సర్) విమానాలు ఉన్నాయి. వీటితో పాటు, హాంగ్‌కాంగ్ నుంచి ఢిల్లీకి బయలుదేరిన ఒక డ్రీమ్‌లైనర్ విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో పైలట్ విమానాన్ని తిరిగి హాంగ్‌కాంగ్‌కు మళ్లించాల్సి వచ్చింది. అంతకుముందు, శాన్ ఫ్రాన్సిస్కో నుంచి ముంబై వస్తున్న ఎయిర్ ఇండియా విమానం కోల్‌కతాలో షెడ్యూల్డ్ హాల్ట్ సమయంలో సాంకేతిక లోపానికి గురవడంతో ప్రయాణికులందరినీ కిందకు దించేశారు. ఢిల్లీ నుంచి పారిస్ వెళ్లాల్సిన ఏఐ 143 విమానం గురించి ఎయిర్ ఇండియా ప్రతినిధి మాట్లాడుతూ "జూన్ 17న ఢిల్లీ నుంచి పారిస్ వెళ్లాల్సిన ఏఐ143 విమాన సర్వీసును రద్దు చేశాం. విమానం బయలుదేరడానికి ముందు తప్పనిసరిగా చేసే తనిఖీల్లో ఒక సమస్యను గుర్తించాం, ప్రస్తుతం దాన్ని పరిష్కరిస్తున్నాం. అయితే పారిస్‌లోని చార్లెస్ డి గాల్ విమానాశ్రయంలో రాత్రిపూట విమాన కార్యకలాపాలపై ఉన్న ఆంక్షల పరిధిలోకి ఈ విమానం వస్తున్నందున రద్దు చేయాల్సి వచ్చింది" అని తెలిపారు. అదేవిధంగా అహ్మదాబాద్-లండన్ గాట్విక్ సర్వీసు రద్దుకు గగనతల పరిమితులు, అదనపు ముందుజాగ్రత్త తనిఖీల కారణంగా విమానం అందుబాటులో లేకపోవడమే కారణమని, ఆ విమానంలో ఎటువంటి సాంకేతిక లోపం లేదని ఎయిర్ ఇండియా స్పష్టం చేసింది. లుఫ్తాన్సా, బ్రిటిష్ ఎయిర్‌వేస్‌కు చెందిన రెండు డ్రీమ్‌లైనర్ విమానాలు కూడా ఫ్రాంక్‌ఫర్ట్ నుంచి హైదరాబాద్‌కు, లండన్ నుంచి చెన్నైకి వస్తుండగా సాంకేతిక కారణాలతో బయలుదేరిన విమానాశ్రయాలకే వెనుదిరిగాయి. జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్ గాట్విక్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ 171 డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన 40 సెకన్లలోపే కూలిపోయిన దురంటన తర్వాత డ్రీమ్‌లైనర్ విమానాలకు సంబంధించిన వరుస రద్దులు, సాంకేతిక సమస్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

# పారేస్టు పోలీసుల దౌర్జన్యాలను ఖండించండి

**ఏజెన్సీ గ్రామాల్లో దళిత గిరిజనులు నివసించే హక్కు లేదా...?**

**ఏజెన్సీ దళితుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు తిప్పనపల్లి సుదర్శన్**

ములుగు జిల్లా బ్యూరో (పల్లె వెలుగు.) జూన్ 17 : ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం నుంచి వలస వచ్చిన గుత్తి కోయలు గుంపులు గుంపులుగా వచ్చివేలాది మంది ములుగు జిల్లా లోని వివిధ మండలాల్లోనీ గ్రామాల సమీప అటవీ ప్రాంతాలలో నివాసాలను ఏర్పాటు చేసుకొని ఉంటున్నారు వలస వచ్చిన గుత్తి కోయలు వారు నివాసం ఉంటున్న అటవీ ప్రాంతంలో వందలాది ఎకరాల దట్టమైన అడవిని విచ్చల విడిగా నరికి పొడు వ్యవసాయం చేస్తున్నారు ఈ విషయం స్థానికంగా ఉండే పారెస్ట్ అధికారులకు పోలీసులకు కళ్ళకు కట్టినట్లు కనపడ్డ కూడా వారిని ఏమి అనకుండా వారిపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకుండా కళ్ళప్పగించి చోద్యం చూస్తున్నారు అంతే కాకుండా ప్రతిరోజూ పారేస్ట్ అధికారులు పోలీసులు వారు నివాసం ఉండే గూడాలను సందర్శించి వారి యోగ క్షేమాలు తెలుసుకుని వారికి కావలసిన సౌకర్యలు చేస్తున్నారు గుత్తియ గూడాలకు సోలార్ విద్యుత్ సౌకర్యం వైద్య సదుపాయం నిత్యావసర వస్తువులు ఏర్పాటు చేస్తున్నారు వారికి చేదోడు వాదోడుగా వ్యవహరిస్తున్నారు కానీ ఈ గడ్డపై పుట్టి ఈ గడ్డపై పెరిగిన ఈ ప్రాంత దళిత గిరిజనులకు ప్రజలు మాత్రం గ్రామ సమీప అటవీ ప్రాంతంలో జీవించడానికి చిన్న చిన్న గుడిసెలు వేసుకొని బ్రతుకుతుంటే మాత్రం పారస్ట్ అధికారులకు పోలీసులకు కళ్ళు కుట్టినట్లు అయి దళిత గిరిజన నిరుపేదలపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు నిరుపేదల దళిత గిరిజనుల గుడిసెలను కూల్చడానికి జేసిబిలను ఉపయోగించి కూల్చుతున్నారు వారిపై లాటిదెబ్బలు బుట్ల తన్నులు తుపాకులతో బెదిరింపులు పేదల జీవితాలను చిన్న భిన్నం చేస్తూ వారిపై కేసులు నమోదు చేసి జైళ్లకు పంపుతున్నారు.

ఇదెక్కడి న్యాయం పొరుగు రాష్ట్రం నుంచి వలస వచ్చిన గుత్తికోయలకు ఒక న్యాయం ఈ గడ్డపై పుట్టి పెరిగిన దళిత గిరిజనులకు ఒక న్యాయమా? ఇదేనా ప్రభుత్వ పక్షపాత వైఖరి ఓట్లకోసం నాటకాలు ఆడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పుడు కళ్ళు మూసుకుని పోయాయా లేక కళ్ళు నెత్తికెక్కి తమాషా లాడుతున్నారా ! అని ఏ డీ ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు తిప్పనపల్లి సుదర్శన్ అన్నారు అటవీ ప్రాంతంలో జీవిస్తున్న ఈ ప్రాంత ప్రజలపై పారెస్టు అధికారులుకాని పోలీసులు కాని దౌర్జన్యాలకు పాల్పడితే ప్రజల తిరుగుబాటు తప్పదు ఇందుకు ఏటూరునాగారం సమీపంలో జరిగిన సంఘటనే ఉదాహరణ ప్రభుత్వ వైఖరిలో మార్పు రావాలి పారెస్ట్ పోలీసుల అధికారుల తీరు మారాలి పొరుగు రాష్ట్రం నుండి వలస వచ్చిన గుత్తి కోయల జీవనం కోసం ప్రభుత్వం అధికారులు ఏ విధంగానైతే తగు చర్యలు తీసుకుంటున్నారో అదే విధంగా అటవీ ప్రాంతాలలో జీవిస్తున్న ఈ ప్రాంత దళిత గిరిజనుల పేద ప్రజలకు కూడా అదే విధమైన సౌకర్యాలు కల్పించడంలో ముందు వరుసలో ఉండాల్సిన అవసరం ఉన్నదని ఏ డీ ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు తిప్పనపల్లి సుదర్శన్ అన్నారు.



# ఇంటా బయటా నాయకత్వ శూన్యతే

ప్రపంచ రాజకీయాల్లో నాయకత్వ శూన్యం కొట్టొచ్చినట్లు కనపడుతోంది. అణు కార్యక్రమాన్ని చేపడుతోందన్న పేరుతో ఇరాన్‌పై దాడులు చేస్తున్న ఇజ్రాయెల్ దుస్సాహసానికి అడ్డుకట్ట వేసేవారు కనపడడం లేదు. ఇజ్రాయెల్ చెబుతున్నట్లు అమెరికా వింటోందా, లేక అమెరికా చెప్పినట్లు ఇజ్రాయెల్ నడుచుకుంటుందా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇజ్రాయెల్‌లో పదవి కోల్పోయే పరిస్థితిలో ఉన్న సమయంలో హమాస్‌పై దాడులు చేసి తన రాజకీయ అధికారాన్ని నిలుపుకున్న నెతన్యాహు ఇప్పుడు తన మనుగడకోసం ఇరాన్‌లో విధ్వంసానికి పూనుకుంటున్నాడు. గతంలో ఇజ్రాయెల్ ఇలాంటి దాడులకు పాల్పడినప్పుడు అమెరికా అడ్డుకట్ట వేసిన సందరాలేున్నాయి. ఇప్పుడు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పే మాటలు వినేవారెవరూ కనపడడం లేదు. ఐక్యరాజ్య సమితి ఒక నామమాత్ర సంస్థగా మారిపోయింది. నిజానికి ప్రపంచంలో అనేక దేశాలు అణ్వస్త్ర తయారీ కార్యక్రమాలను చేపట్టినప్పుడు ఏ దేశమూ మరో దేశాన్ని ఆపలేకపోయింది. ప్రస్తుత విదేశాంగమంత్రి జైశంకర్ తండ్రి, జాతీయ భద్రతా సలహా బోర్డు చైర్మన్‌గా ఉన్న రక్షణ వ్యూహ నిపుణుడు కె. సుబ్రహ్మణ్యం సలహా మేరకు భారతదేశం అణు పరీక్షలు చేపట్టిన తర్వాతే ఒక బలమైన దేశంగా రూపొందింది. అణ్వస్త్ర దేశాల శ్రేణిలో చేరినప్పుడే భారత్ ఒక బలమైన శక్తిగా మారుతుందని దీనివల్ల మనం ప్రత్యర్థులను నిలువరించగలుగుతామని సుబ్రహ్మణ్యం ఇచ్చిన సలహా అత్యంత విలువైనది. పలు దేశాలు అణు శక్తులుగా మారినప్పుడే ఒక సమతుల్యత ఏర్పడుతుందన్న అభిప్రాయానికి అన్ని దేశాలూ వచ్చాయి. అయితే ఇరాన్ అణ్వస్త్ర తయారీ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ఇజ్రాయెల్ ఆ దేశంలో రక్తపాతానికి పూనుకున్నది. ప్రపంచంలో ఏ దేశమూ ఇజ్రాయెల్‌ను ఆపలేని పరిస్థితిలో ఉన్నది. ఈ యుద్ధం ఎన్నాళ్లు కొనసాగుతుందో. ఇది ఏ పర్యవసానాలకు దారితీస్తుందో చెప్పలేము. రష్యా, చైనా, ఇస్లామిక్ దేశాల కదలికలను కూడా ప్రపంచం ఆసక్తితో గమనిస్తోంది. అమెరికా ఈ యుద్ధ నివారణలో విఫలమైతే ప్రపంచ రాజకీయాల్లో నాయకత్వ పాత్రను పూర్తిగా కోల్పోక తప్పదు. ఈ వ్యవహారంలో భారతదేశం ప్రేక్షక పాత్ర వహించక తప్పడం లేదు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఇజ్రాయెల్‌తో స్నేహం చేస్తూనే పాలస్తీనా ప్రయోజనాలను కాపాడేందుకు ప్రయత్నించారు. పాలస్తీనా విమోచనోద్యమనేత అరాఫత్‌ను భారత్‌కు అహ్వానించారు. మన విలువలకు, ప్రయోజనాలకు మధ్య ఐక్యత సాధించినప్పుడే మన విదేశాంగ విధానం విజయవంతమవుతుంది. ఇజ్రాయెల్ నుంచి ఆయుధాలు కొనుగోలు చేసినంత మాత్రాన ఆ దేశ పద్ధతులను మనం సమర్థించాలని ఎక్కడా లేదు. ప్రధాని మోదీ ప్రభావదాయక దేశాలతో స్నేహం చేసి భారత్‌ను ఒక అగ్రగామి శక్తిగా మార్చేందుకు శాయశక్తులా కృషి చేశారు. ప్రపంచ రాజకీయాల్లో ఒక నిరా?యక శక్తిగా మారేందుకు మనకు ఎన్నో అవకాశాలున్నాయి. 140 కోట్ల మంది వినియోగదారులతో బలమైన మార్కెట్ శక్తిగా అవతరించిన భారతదేశం ప్రపంచ రాజకీయాల్లో ఒక నిర్దిష్ట పాత్ర పోషించగల స్థాయికి చేరుకోవాల్సిన అవసరం ఉన్నది. విచిత్రమేమంటే అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం తర్వాత భారత రాజకీయాలు ఎందుకో స్తబ్ధంగా మారినట్లు కనిపిస్తున్నాయి. నరేంద్రమోదీ 11 సంవత్సరాల పాలనపై బీజేపీ విజయోత్సవాలు జరుపుకుంటున్న సమయంలో ఈ దురంటన సంభవించడంతో పార్టీ నేతల ఉత్సాహం నీరు కారినట్లయింది. ఆ తర్వాత మోదీ సైప్రస్‌తో పాటు మూడు దేశాల పర్యటనకు బయలు దేరితే ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ యూరప్‌లో ఏదో దేశానికి వ్యక్తిగత పర్యటన నిమిత్తం వెళ్లారు. రాహుల్ పార్టీ అధ్యక్షుడు కాకపోయినా ఆయన లేకపోతే కాంగ్రెస్ పార్టీలో స్తబ్ధత కొట్టొచ్చినట్లు కనపడుతోంది. ఆయన సోదరి ప్రియాంకాగాంధీ కేరళలో ఉప ఎన్నికల్లో తలమునకలై ఉన్నారు. భారతీయ జనతా పార్టీలోనూ, కాంగ్రెస్ పార్టీలోనూ చాలా నిర?యాలు పెండింగ్‌లో పడినట్లు ఆ పార్టీల నేతలు చెబుతున్నారు. బీజేపీకి సంబంధించి కొన్ని రాష్ట్రాల అధ్యక్షులతో పాటు జాతీయ అధ్యక్షుడు, పార్టీ ఆఫీసుబేరర్ల నియామకం ఎప్పుడు జరుగుతుందో ఎవరూ చెప్పలేని పరిస్థితిలో ఉన్నారు. కాంగ్రెస్ విషయానికి వస్తే కరా?టకలో నామినేటెడ్ ఎమ్మెల్సీలకు అభ్యర్థుల ఎంపిక నుంచి రాష్ట్రాల్లో పార్టీని పటిష‘ం చేసే కార్యక్రమం కూడా పెండింగ్‌లో పడ్డట్లు కనపడుతోంది. ఈ రెండు జాతీయ పార్టీల ప్రధాన కార్యాలయాల్లో నేతల కదలికలు పెద్దగా లేవు. ఇదిలావుంటే భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి పథంలో సాగుతున్నదని నేతలు చేస్తున్న ప్రకటనలు ఒక ఉత్సాహాన్ని కలుగచేస్తున్నాయి. భారత్ త్వరలో ప్రపంచ మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సైప్రస్‌లో వ్యాపారవేత్తలతో మాట్లాడుతూ ప్రకటించారు. సరిగ్గా నెల రోజుల క్రితం భారతదేశం జపాన్‌ను అధిగమించి నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం వెల్లడించారు. అమెరికా, చైనా, జర్మనీల తర్వాతి స్థానం భారత్‌దే అని ఆయన అన్నారు. మన దేశం నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారితే అంతకంటే కావల్సింది ఏముంటుంది? నిజంగా 4,186.43 బిలియన్ డాలర్ల జపాన్ జీడీపీతో పోలిస్తే 4,187,03 బిలియన్ డాలర్ల జీడీపీని సాధించిన భారతదేశం ఘనతను కాదనలేము. మరో మూడేళ్లలో మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి పూర్తిగా వికసిత్ భారత్‌గా భారత్ అవతరిస్తుందనే ప్రకటనలనూ కొట్టి పారేయలేము. గత 11 సంవత్సరాల్లో దేశంలో జరిగిన రహదారులు,

రేవులు, విమానాశ్రయాల నిర్మాణం, డిజిటలీకరణ వంటి సాంకేతిక అభివృద్ధి, పెరుగుతున్న వినియోగదారుల సంఖ్య, ఉత్పాదక, సేవల రంగాల విస్తృతి కూడా చెప్పుకోదగ్గది. భారతదేశం అనేక రాష్ట్రాల సముదాయం కనుక మన దేశంలో అభివృద్ధి సమానంగా ఉండదు. రాష్ట్రాల రెవిన్యూ వసూళ్లు, స్వంత పన్నుల సేకరణ చెప్పుకోదగ్గ విధంగా లేవు. అయినప్పటికీ జీడీపీ పెరుగుదల 67 శాతం మధ్య ఉంటూ వేగంగా పెరుగుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ గుర్తింపు పొందింది.

కానీ ఈ పెరుగుదల 89 శాతం మధ్య ఉన్నప్పుడే మనం లక్ష్యాలకు చేరుకోగలం. అయినా ఒక దేశంలో జరుగుతున్న అభివృద్ధికి ఆ జీడీపీ కొలమానమా అన్నప్రశ్న ఎంతో విలువైనది. ఎందుకంటే జీడీపీకి ప్రజల బాగుగోగులకూ పెద్దగా సంబంధం ఉండదు. కొనుగోలు శక్తి రీత్యా భారత జీడీపీ ఇప్పటికే 15వేల బిలియన్ డాలర్లకు చేరుకుందని నీతి ఆయోగ్ ప్రకటించింది. మౌలిక సదుపాయాల అభివృద్ధి ఎంతగా జరుగుతున్నా, దేశ శ్రామిక జనులలో 76 శాతం మంది వ్యవసాయ రంగంలోనూ, అసంఘటిత రంగంలోనూ దినసరి కూలీలుగా చాలీచాలని వేతనాలతో జీవితం గడుపుతున్న విషయం అందరికీ తెలిసిందే.

# పల్లా శ్రీనివాసరావు మాతృమూర్తిని పరామర్శించిన సీఎం చంద్రబాబు

**సీఎం చంద్రబాబు నాయుడు పల్లా శ్రీనివాసరావు నివాసానికి**

**పల్లా తండ్రి సింహాచలం చిత్రపటానికి పుష్పాంజలి**

**పల్లా కుటుంబ సభ్యులను పరామర్శించిన ముఖ్యమంత్రి**

**విశాఖ-2 ఎమ్మెల్యేగా సింహాచలం సేవలను గుర్తుచేసుకున్న చంద్రబాబు**

**సీఎం పరామర్శ తమకు మనోధైర్యాన్ని ఇచ్చిందన్న పల్లా శ్రీనివాసరావు**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును పరామర్శించారు. సోమవారం సాయంత్రం విశాఖపట్నం సీతంపేటలోని పల్లా శ్రీనివాసరావు స్వగృహానికి వెళ్లిన ముఖ్యమంత్రి, ఇటీవల మరణించిన ఆయన తండ్రి పల్లా సింహాచలం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పల్లా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందరరేగా ముఖ్యమంత్రి చంద్రబాబు... పల్లా సింహాచలం విశాఖ-2 నియోజకవర్గ శాసనసభ్యుడిగా ప్రజలకు, నియోజకవర్గ అభివృద్ధికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఈ సందరరేగా పల్లా శ్రీనివాసరావు మాతృమూర్తి మహాలక్ష్మిని, అన్నయ్య పల్లా శంకర్రావును చంద్రబాబు పరామర్శించారు. ఇటువంటి క్లిష్ట సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తమ నివాసానికి వచ్చి ఆత్మీయంగా పరామర్శించడం తమ కుటుంబ సభ్యులకు ఎంతో మనోధైర్యాన్ని ఇచ్చిందని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చూపిన అభిమానానికి తాము ఎల్లప్పుడూ కృతజ్ఞులమై ఉంటామని ఆయన సోషల్ మీడియా వేదికగా తన భావాలను పంచుకున్నారు.



# ప్రధాన కార్యాలయం పేరుతో అక్రమ వసూళ్లు...?



**నంద్యాల ప్రతినిధి జూన్ 17 (పల్లె వెలుగు.** ఏపీ రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రధాన కార్యాలయం పేరుతో అక్రమ వసూళ్లకు తెరలేపినట్లు విశ్వాసనీయ సమాచారం.మహానంది దేవస్థానంలో పనిచేసే ఏజెన్సీ ఉద్యోగుల నుండి కాంట్రాక్టర్ ఒకరు అక్రమ వసూళ్ల దందా చేపట్టినట్లు తెలుస్తుంది.ఇటీవల మహానంది దేవస్థానంలో పనిచేస్తున్న ఏజెన్సీ ఉద్యోగులకు గత మూడు నెలల నుంచి విడుదల కావాల్సిన పాత బకాయిలు కొన్ని కారణాలవల్ల చెల్లింపులు ఆగిపోయాయి. మే నెల చివరి వారంలో ఫిబ్రవరి, మార్చి రెండు నెలలకు సంబంధించి మరియు జూన్ మొదటి వారంలో మే నెల కు సంబంధించి మహానంది దేవస్థానం అధికారులు తీసుకున్న చర్యలతో బకాయిలను చెల్లింపులు సంబంధిత ఏజెన్సీ కి బకాయిలను దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు బదిలీ చేశారు. అయితే ఇక్కడ త్రికాసు మొదలైనట్లు తెలుస్తుంది. చట్ట ప్రకారం 3% ఏజెన్సీ నిర్వాహకులు కమిషన్ రూపంలో తీసుకోవడంతో పాటు పీఎఫ్ మరియు ఇతర చెల్లింపులు పోను ఏజెన్సీ సిబ్బందికి మిగతా మొత్తాన్ని చెల్లించాల్సి ఉంది. ఇవి అన్ని పోయినా కూడా మీ యొక్క ఏజెన్సీ 6 నెలలకు ఒకసారి రెన్యువల్ చేయాలంటే రాష్ట్ర దేవాదాయ శాఖ కార్యాలయంలో ముడుపులు చెల్లించాల్సి ఉంటుందని వాటి అన్నింటిని ఏజెన్సీ సిబ్బంది భరించాలని ఏజెన్సీ నిర్వాహకులు కుండ బద్దలు కొట్టి చెప్పినట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. ఏజెన్సీ కాంట్రాక్టర్ ఏజెన్సీ సిబ్బందికి సక్రమంగా చెల్లించాల్సిన మొత్తం అక్రమంగా దేవాదాయ శాఖ నుండి కానీ, ఏజెన్సీ సిబ్బంది నుండి కానీ ఎలాంటి అనుమతులు లేకుండా వారి జీతాల్లో ముడుపుల పేరుతో కోత విధించి వారి జీతభత్యాలు ఏజెన్సీ సిబ్బంది ఖాతాల్లోకి జమ చేశారు అనేది తీవ్ర చర్చనీయాంశంగా మారినట్లు తెలుస్తుంది. దాదాపు 82 మంది ఏజెన్సీ సిబ్బంది మహానంది దేవస్థానంలో పనిచేస్తున్నట్లు సమాచారం. ఫిబ్రవరి మాసం మధ్యలో కొత్తగా చేరిన కొంతమంది వారి 15 రోజుల జీతభత్యాలు మాయమైనట్లు తెలుస్తుంది. నెలకు 30 వేల రూపాయలు ఏజెన్సీ సిబ్బంది జీతాల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా గుట్టు చప్పుడు కాకుండా రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం పేరుతో దందా కుశ్రీకారం చుట్టడం పలు విమర్శలకు తావిస్తున్నట్లు తెలుస్తుంది. దీంతోపాటు ఇటీవల మహానంది దేవస్థానంలో గోవులకు పశుగ్రాసం విక్రయశాల వద్ద భక్తుల నుండి ఏజెన్సీ సిబ్బంది ఒకరు డబ్బులు తీసుకొని రసీదు ఇవ్వకుండా గోవులకు పశుగ్రాసం విక్రయించారని ఆరోపణలు వినవస్తున్నాయి. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం వల్లే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని ప్రచారం. ఏజెన్సీ ఉద్యోగులకు రావాల్సిన జీతభత్యాల్లో ఏజెన్సీ నిర్వాహకులు కోత విధించి చెల్లింపులు చేపట్టారు అనే అంశం బయటికి పొక్కడంతో ఇప్పటికే ఆలయ అధికారులు ఏజెన్సీ నిర్వాహకులను తీవ్రంగా మందలించినట్లు తెలుస్తుంది. ఏజెన్సీ సిబ్బంది జీతభత్యాల్లో కోతలు వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలని తీవ్రంగా హెచ్చరించినట్లు సమాచారం.

# టిడిపి నూతన మండల కమిటీ ఎన్నిక.

## అధ్యక్షుడి గా ఏశబోయిన ఎల్లయ్య ఏకగ్రీవం





**కేసముద్రం, జూన్ 17(పల్లె వెలుగు.):** కేసముద్రం మండల టిడిపి నూతన అధ్యక్షుడిగా మహమూద్ పట్నం గ్రామానికి చెందిన మాజీ అధ్యక్షులు ఏశబోయిన ఎల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కేసముద్రం మున్సిపాలిటీలోని హరిహర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం మహబూబాబాద్ పార్లమెంట్ అడహక్ కమిటీ కన్వీనర్ కొండపల్లి రామచందర్ రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర టిడిపి పరిశీలకులుగా హాజరైన యానాల అనంతరెడ్డి, రాష్ట్ర టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంఎల్ఏ బండి పుల్లయ్య, రాష్ట్ర మాజీ కార్యదర్శిలు ఎం.డి.ఇమామ్, వెంకట నారాయణ, మహబూబాబాద్ పార్లమెంటు మాజీ అధికార ప్రతినిధి ప్రేమ్ చంద్ లు ఎల్లయ్యకు నియామక పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల ఉపాధ్యక్షులుగా యాసారపు నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా బోడకుంట్ల సత్యనారాయణ, కార్య నిర్వాహక కార్యదర్శులుగా గూడేలు ముత్తయ్య, గుగులోత్ లక్ష్మణ్, భూక్య లచ్చిరాం, కార్యదర్శులుగా ఆవుల సారయ్య, షేక్ దలాల్, షరీఫ్, కోశాధికారిగా గుర్రాల స్వరూపాలను ఎన్నుకున్నారు. ఈ సందరరేగా మండల అధ్యక్షులుగా ఎన్నికైన ఏశబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ మండల కేంద్రంలో టిడిపి పార్టీని మరింత బలోపేతం చేసి అభివ ృద్ధి దిశగా నడిపిస్తూ రానున్న స్థానిక ఎన్నికలలో టిడిపిని మంచి స్థానంలో నిలిపేలా క ృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురవి మండల అధ్యక్షుడు వీరస్వామి, మహబూబాబాద్ మండల మాజీ అధ్యక్షులు బొమ్మ వెంకటేశ్వర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల మున్సిపాలిటీ మరో చరిత్ర సృష్టించింది.

**30 శాఖలు లేవు కానీ...27 మంది కంప్యూటర్ ఆపరేటర్లు.**

**రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా నంద్యాలలో.**

**పేరుకే ఆపరేటర్లు...నేతలు, అధికారుల సేవల్లో తరిస్తున్నారు.**

**సిబ్బంది,కాంట్రాక్టర్ల పనులకు పైసలిస్తేనే పనిచేస్తున్న ఆపరేటర్లు.**

**కర్నూల్ కార్పొరేషన్ లో 8 మంది...నంద్యాలలో 27 మంది.**

**కంప్యూటర్ ఆపరేటర్లు కదిలించే సత్తా,దమ్ము...అధికారులకు,నేతలకు లేదు.**

**కంప్యూటర్ ఆపరేటర్ల వెనకుండి నడిపించే బలమైన శక్తి ఎవరో.**

**15 ఏళ్లుగా పాతుకుపోయిన ఆపరేటర్లు.**

**అందరికంటే కొందరికి జీతాలు, గీతాలు ఎక్కువే.**

**మున్సిపల్ చరిత్ర కంప్యూటర్ ఆపరేటర్ల చేతుల్లో దాగి ఉందా.**

**పంచపాండవుల ను కదిలిస్తే మున్సిపాలిటీ బాగుపడుతుంది.**

**నంద్యాల ప్రతినిధి. జూన్ 17 . పల్లె వెలుగు.):**రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీ,కార్పొరేషన్ ల కంటే నంద్యాల మున్సిపాలిటీ చరిత్ర స ృష్టించడంలో రికార్డుల మీద రికార్డులు స ృష్టిస్తుంది.నంద్యాల మున్సిపాలిటీ ఇన్ని అవార్డులు సాధిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అవార్డులు ఎందుకు ఇవ్వడం లేదో అర్థం కానీ పరిస్థితి.అమరావతి కార్యాలయంలో కూడా ఇంత మంది ఆపరేటర్లు లేరని తెలుస్తోంది.కర్నూల్ కార్పొరేషన్ లో సైతం 8 మంది కంప్యూటర్ ఆపరేటర్లు మాత్రమే ఉన్నట్టు తెలుస్తోంది.నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో 30 శాఖలు కూడా లేవు కానీ 27 మంది కంప్యూటర్ ఆపరేటర్లు ఉండడం విశేషం.రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నంద్యాల మున్సిపాలిటీలో ఇంత మంది ఆపరేటర్లు ఉండడంతో ముక్కున వేలువేసుకుంటున్నారు.మరో విశేషం ఏమంటే వీరిలో కొందరికి మాత్రమే స్పెషల్ జీతం ఇస్తున్నట్టు తెలుస్తోంది. అంతేనా సిబ్బంది,కాంట్రాక్టర్ల పనులు చేయాలంటే లంచం లేనిదే పనులు చేయరని తెలుస్తోంది.పోస్టింగ్,జీతాలు మాత్రం ఆపరేటర్లు అని ఉంటుంది.వారు మాత్రం నేతలు, అధికారుల పనుల్లో నిమగ్నం అవుతున్నారు.మున్సిపాలిటీలో కంప్యూటర్ ఆపరేటర్లు,అటెండర్ లను ప్రసన్నం చేసుకుంటే పనులు ఇట్టే పరిష్కారం అవుతాయి.2010 నుంచి కొందరు కంప్యూటర్ అపరేటర్లుగా చేస్తూ మున్సిపాలిటీ చరిత్రను గుప్పెట్లో పెట్టుకున్నారు.మున్సిపల్ చరిత్ర వారి చెప్పు చేతుల్లో ఉండడంతో కంప్యూటర్ ఆపరేటర్లు ను అధికారులు ప్రశ్నించే సాహసం చేయడం లేదు.పొరపాటున వారిపై ఎవరైనా అధికారులకు,నేతలకు పిర్యాదు చేస్తే వారితో మా కెందుకు అనడం విశేషం.కంప్యూటర్ ఆపరేటర్లు వెనుక బలమైన రాజకీయ శక్తి ఆడిస్తుందనీ తెలుస్తోంది.ఆ నాయకుని కి చెందిన ఆపరేటర్లు మాత్రమే పని చేయాలి ,గతంలో పని చేసిన కొందరు ఆపరేటర్లు ను వేరే ప్రాంతాలకు బదులిచేశారు.15 ఏళ్లుగా పాతుకుపోయిన ఆపరేటర్లు కదిలించే దమ్ము ఎవరికి లేదు.అందరికంటే కొందరికి జీతాలు,గీతాలు ఎక్కువే అని తెలుస్తోంది.మున్సిపల్ చరిత్ర కంప్యూటర్ ఆపరేటర్ల చేతుల్లో దాగి ఉండడంతో అధికారులు,నేతలు వారి జోలికి వస్తే మా ఉద్యోగాలకు ఎదురు పడుతుందని మౌనంగా ఉంటున్నారు.కంప్యూటర్ ఆపరేటర్లకు అనుకూలమైన వారికి మాత్రం క్షణాల్లో సమాచారం గుట్టుగా ఇచ్చి క్యాష్ చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా పంచభూతాలు అని పిలవబడే కంప్యూటర్ ఆపరేటర్లు చెప్పిందే వేదం గా నడుస్తోంది.మరి కొందరు ప్రస్తుతం పని చేస్తున్న ఆపరేటర్లు మారిస్తే కొద్దిగైనా మున్సిపాలిటీ బాగుపడుతుందని పేర్కొంటున్నారు.నంద్యాల మున్సిపాలిటీలో 27 కంప్యూటర్లు లేవు కానీ 27 మంది కంప్యూటర్ ఆపరేటర్లు ఉన్నారంటే అర్థం చేసుకోండి.మున్సిపాలిటీకి ఇంత మంది అవసరమా.ఇక అవార్డులు ఎందుకు ఇవ్వాలంటే గతంలో తెలంగాణా అజెండా నంద్యాల కౌన్సిల్ లో పాస్ చేయడం,సంతలో పశువులు కొన్నట్టు సభ్యులను కొనుగోలుచేశామని మాట్లాడడం,చైర్మెన్ కంట తడి పెట్టడం, ప్రోటోకాల్ పై కౌన్సిల్ సభ్యులతో వాగ్వివాదం, 60 అడుగుల రోడ్డు 30 అడుగులకు,40 అడుగుల రోడ్డును 60 అడుగులకు పెంచడం.పన్నుల వసూళ్లలో 5 వ స్థానం ఉన్న నంద్యాల 98 స్థానానికి దిగజారడం,ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు నిధులు తగ్గించడం,కౌన్సిల్ సభ్యులు వాకవుట్ చేయడం, ప్రోటోకాల్ పాటించడం లేదని కౌన్సిల్బుబులు అడిగిన ప్రశ్నకు ,కౌన్సిల్ ను కౌన్సిల్ సభ్యులను లెక్క చేయకుండా మున్సిపల్ ఇంజనీర్ బయటికి వెళ్ళడం,నిన్న జరిగిన సమావేశంలో ఆ అధికారి రాకపోవడం,ఇలాంటి అధికారిని పై చర్యలు తీసుకోక పోవడం,కార్గిల్ యుద్ధవీరుడు అధికారుల నిర్లక్ష్యానికి మ ృతిచెందిన అధికారులపై చర్యలు లేకపోవడం, ఉరకుందా అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి అనుమతులు ఏమి లేకుండా ఇంటి నిర్మాణం చేపట్టడంతో అధికారులు ఇంటిని పగల కొట్టడానికి వెళ్లడంతో ఏకంగా అధికారుల పేర్లు చెప్పి 10 లక్షలు లంచం ఇచ్చానని మీడియా ముందు మాట్లాడినా చర్యలు శూన్యం,సాక్షాత్తు మున్సిపల్ కమిషనర్ నా వద్ద లంచం తీసుకున్నాడని బహిరంగంగా ఓ బాధితుడు చెప్పడం,ఇద్దరు మధ్య గొడవ జరగడం కేసుకూడా పెట్టారు,అసలు కమిషనర్ ను నడిరోడ్డు లో కొట్టారని సిబ్బంది సంఘీభావంగా ధర్నా చేసిన విషయం తెలిసిందే.నంద్యాల మున్సిపల్ చరిత్రలో ఒక కమిషనర్ ను నడిరోడ్డుపైంకొట్టిన సంఘటన నంద్యాలకు సొంతం.ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో విషయాలు ఉన్నా కనీసం ఇన్ని రికార్డ్స్ స ృష్టించిన నంద్యాల మున్సిపాలిటీ అధికారులకు రాష్ట్ర స్థాయిలో అవార్డులు,సన్మానం చేయాల్సిందే. ఏదీ ఏమైనా కంప్యూటర్ ఆపరేటర్లు ను కదిలించే సత్తా,దమ్ము,ధైర్యం రాజకీయ నాయకులకు,అధికారులకు లేకపోవడం విశేషం.నూతనంగా బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ శేషన్న అయినా అవసరం ఉన్న కంప్యూటర్ ఆపరేటర్లు ను ఏర్పాటుచేసుకుని మిగతావారికి వారి హోదాకు తగ్గ పనులు ఇస్తారని ఆశిస్తున్నారు.మరో వైపు జీతాలు సైతం 40 మంది సీనియర్స్ ఉంటే కొందరికే జీతాలు పెండచంపై సిబ్బంది మధ్య వ్యత్యాసాలు కూడా పరిశీలించాలని కోరుతున్నారు.ఈ రోజు సిబ్బంది సమావేశం ఉన్నట్టు తెలుస్తోంది.




# మోక్షగుండం విశ్వేశ్వరయ్య ప్రతిభ



**మంత్రాలయం జూన్ 17 పల్లె వెలుగు. ప్రతనిధి )** భారత్‌లో ఓసారి ఓ రైలు వెళ్తోంది. అందులో చాలా మంది బ్రిటిషర్లే ఉన్నారు. వారితో పాటు ఒక భారతీయుడు కూడా కూర్చుని ప్రయాణిస్తున్నాడు. నల్లటి చర్మరంగు కలిగి, సన్నగా ఉన్న ఆ వ్యక్తి తెల్లటి దుస్తులు ధరించి ఉన్నాడు. అతడిని చూసిన బ్రిటిషర్లు అతడో తెలివి తక్కువవాడని, నిరక్షరాస్యుడని వేళాకోళం చేయసాగారు. కానీ అతడు అవేమీ పట్టించుకోలేదు. కానీ, ఉన్నట్లుండి లేచి నిలబడిన ఆ వ్యక్తి రైలు చైన్ లాగాడు. వేగంగా వెళ్తున్న రైలు కొద్ది సేపట్లోనే ఆగింది. అందరూ అతడి గురించే మాట్లాడు కోసాగారు. అక్కడి కొచ్చిన గార్డు చైన్ ఎవరు లాగారని ప్రశ్నించాడు. నేనే అని ఆవ్యక్తి సమాధానం ఇచ్చాడు. ఎందుకు లాగానో చెప్పనా కొద్దిదూరంలో రైలు పట్టాలు దెబ్బతిన్నాయని నాకు ఆనిపిస్తోంది అని ఆవ్యక్తి చెప్పాడు. నీకెలా తెలుసని గార్డు మళ్లీ ప్రశ్నించాడు. రైలు సాధారణ వేగంలో వచ్చిన మార్పు, దానితో పాటు శబ్దంలో వచ్చిన మార్పును బట్టి నాకు అలా అనిపించింది అని ఆవ్యక్తి అన్నాడు. దీంతో కొద్ది దూరం నడిచి వెళ్లిచూసిన గార్డు అక్కడి ద ృశ్యాన్ని చూసి ఆశ్చర్యపోయాడు. రైలు పట్టాలు రెండూ దూరం దూరంగా పడి ఉన్నాయి. నట్లు, బోల్టులు దేనికవి విడిపోయి ఉన్నాయి. ఈ ఘటనలో చైన్ లాగిన వ్యక్తి మోక్షగుండం విశ్వేశ్వరయ్య.

# మండల ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శిగా ఉదుగూరు ముద్దరాజు



**అమరాపురం పల్లె వెలుగు. న్యూస్ జూన్ 17:** రాష్ట్ర ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షుడు సురేష్ రుద్ర పోగు మాదిగ ఆదేశాల మేరకు జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎన్ ఆర్ నరసింహులు మాదిగ, మడకశిర నియోజకవర్గం అధ్యక్షుడు ఏ గంగాధర్ మాదిగ, అమరాపురం మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఎం శివకుమార్ ఆధ్వర్యంలో అమరాపురం మండలం నూతన మండల ప్రధాన కార్యదర్శిగా ఉదుగురు ముద్ద రాజు ను అధికారికంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ మండలంలోని ఎమ్మార్పీఎస్ నూతన కమిటీకి ముఖ్యం గా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలానే నన్ను నమ్మి ఈ బాధ్యతను నాకు అప్పగించిన పెద్దలు ఎంఆర్పిఎస్ జాతీయ అధ్యక్షులు మందక ృష? మాదిగ వారికి రాష్ట్ర, జిల్లా, తాలూకా, మండలం అధ్యక్షులకు మరియు ఎమ్మార్పీఎస్ పోరాట కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్మండలప్రధాన కార్యదర్శి ఉదుకూరు ముద్దరాజు తెలి పారు.

# ఇంద్రద్యుమ్నుడి పాలన ప్రజారంజకం.

**మంత్రాలయం జూన్17 (పల్లె వెలుగు. ప్రతినిది)** పూర్వం ఇంద్రద్యుమ్నుడు అనే రాజు ఉండేవాడు. బతికినంత కాలం ప్రజలకు కష్టం తెలియ నివ్వకుండా ప్రజారంజకంగా పరిపాలించాడు. అనేక పుణ్యకార్యాలు చేశాడు. యజ్ఞయాగాలు చేశాడు. తనువు చాలించిన తర్వాత పుణ్య ప్రభావంవల్ల స్వర్గానికి వెళ్లాడు. అక్కడ అనేక సంవత్సరాలు సుఖభోగాలను అనుభవిస్తూ కాలం గడిపాడు. ఏళ్లు గడిచాక భూలోకంలో అతడి కీర్తి అంతరించింది. ఒకప్పుడు ఇంద్రద్యుమ్నుడు అనే రాజు ఉండేవాడనే సంగతిని కూడా ప్రజలు మరచిపోయారు. భూలోకంలో అతడి కీర్తి అంతరించి పోవడంతో దేవతలు ఇంద్రద్యుమ్నుడిని తిరిగి భూలోకానికి తోసేశారు. స్వర్గం నుంచి తిరిగి భూమ్మీద పడ్డ ఇంద్రద్యుమ్నుడు జరిగిన దానికి బాధపడుతూ, అడవులలో సంచరిస్తూ ఒకనాడు మార్కండేయ మహర్షిని కలుసుకున్నాడు. మహర్షీ! నేనెవరో మీకు తెలుసు కదా! నా పేరు ఇంద్రద్యుమ్నుడన్నాడు. మార్కండేయుడు అతడిని తేరిపార చూసి, నాయనా నువ్వెవరివో నాకు తెలియదు. నీ పేరు ఎన్నడూ వినలేదు. అయినా నేను తాపసిని. రాజులతోను, వారి చరిత్రల తోను నాకు పనిలేదని బదులిచ్చాడు. మహర్షి మీకంటే ముందుగా పుట్టినవారు, సజీవులుగా ఉన్నవారు ఎవరైనా మీకు తెలుసా? తెలిస్తే, వారెక్కడ ఉంటారో చెప్పండి. కనీసం వారికైనా నేను తెలుసేమో కనుక్కుంటాను అభ్యర్థించాడు ఇంద్రద్యుమ్నుడు. మంచు కొండమీద ఒక గుడ్లగూబ ఉంది. అదినాకంటే ముందు పుట్టింది. దాని పేరు ప్రావార కరు?డు. దానిని అడిగి చూడు అన్నాడు మార్కండేయుడు. ఇంద్రద్యుమ్నుడు తనతో మార్కండేయ మహర్షిని వెంటబెట్టుకుని, మంచుకొండ వద్ద గుడ్లగూబ దగ్గరకు వెళ్లాడు. 'ఓఉలూకమా! నేను ఇంద్రద్యు మ్నుడిని. నీకు నేను తెలుసునా? అని అడిగాడు. తెలియదని బదులిచ్చింది గుడ్లగూబ. కాస్త నిరాశ చెందిన ఇంద్రద్యు మ్నుడు, పోనీ నీకన్నా ముందుగా పుట్టి సజీవులుగా ఉన్నవారు ఎవరైనా నీకు తెలుసునా? అని అడిగాడు.గుడ్లగూబ కాసేపు ఆలోచించి, ఇక్కడకు దగ్గరలోనే ఒక సరస్సు ఉంది. ఆ సరస్సు లో నాడీజంఘుడు అనే కొంగ ఉంది. ఆ కొంగ నాకంటే ముందు పుట్టిందని చెప్పింది. ఇంద్రద్యుమ్నుడు ఈసారి మార్కండేయుడిని, గుడ్లగూబను వెంటబెట్టుకుని సరస్సు వద్దకు వెళ్లాడు. అక్కడ కొంగను కలుసుకుని, నీకు ఇంద్రద్యుమ్నుడు తెలుసా? అని అడిగాడు. నాకు తెలీదు గాని, నా కంటే ముందుగా పుట్టిన తాబేలు ఇదే సరస్సులో ఉంటోంది. దానికి తెలుసేమో' అంది కొంగ. దయచేసి, ఆతాబేలుని పిలుస్తావా? కనుక్కుంటాను అన్నాడు ఇంద్రద్యుమ్నుడు. తాబేలుకు కబురు పంపింది కొంగ. ముసలి తాబేలు నెమ్మదిగా తడబడుతూ సరస్సు ఒడ్డుకు వచ్చింది. కఛపేరాజమా! నీకు ఇంద్రద్యుమ్నుడు తెలుసా?' అని అడిగాడు.తాబేలు కాసేపు ఆలోచించి, ఆ మహారాజుకు తెలియక పోవడం ఏమిటి? చల్లని మహారాజు. వెయ్యియజ్ఞాలు చేశాడు. గొప్ప దానాలు చేశాడు. ఆయన పాలన సాగినన్నాళ్లు రాజ్యంలో నిత్య సంతర్పణలు జరిగేవి. ఆమహారాజు భూసురులకు వేలాది గోవులను దానం చేయడం వల్ల, గోవులు తొక్కుతూ సంచరించడం వల్లనే ఇక్కడ ఈసరోవరం ఏర్పడింది. అసలు ఈసరస్సు పేరు ఏమిటనుకున్నావు? ఇది ఇంద్రద్యుమ్న సరోవరం అని బదులిచ్చింది. హమ్మయ్య నాగురించి తెలిసిన జీవి ఒకటి ఇంకా ఈభూమ్మీద జీవించి ఉందని ఆయన మనసులో సంతోషించాడు. ఇంద్రద్యుమ్నుడు. తాబ ేలు మాటలకు ఆనంద పరశుడు అయ్యాడు. కఛపేరా జమా నేనే ఆఇంద్రద్యుమ్న మహారాజును అని చెప్పి ఆతాబే లుకునమస్కరించాడు. ఇంద్రద్యుమ్నుడి కీర్తి ఇంకా భూమ్మీద మిగిలే ఉండటంతో దేవతలు దివ్యవిమానంలో అక్కడకు చేరుకున్నారు. ఇంద్రద్యుమ్నా నీకీర్తి మాసిపోనందుకు మాకు సంతోషంగా ఉంది. నువ్వు వెంటనే మాతో వచ్చి,స్వర్గంలో ఉండాలని కోరుకుంటున్నాం అని ముక్తకంతంతో పలికారు దేవతలు.ఇంద్రద్యుమ్నుడు వారితో పాటు దివ్యమైన విమానమెక్కి స్వర్గానికి తిరిగి బయలుదేరాడు.



# కొల్లేరు ప్రజల సమస్యలు వారి ప్రస్తుత జీవన పరిస్థితులు ముఖ్యం







## కేంద్ర భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ కొల్లేరు ప్రాంత పర్యావరణాన్ని కాపాడుతాం : డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణంరాజు

ఏలూరు/ కైకలూరుచీఫ్ బ్యూరో, జూన్, 17 :పల్లె వెలుగు. కొల్లేరు ప్రాంత ప్రజలకు అండగా ఉంటూ వారి ప్రయోజనాలను కాపాడేందుకు క ృషి చేస్తామని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ చెప్పారు. కైకలూరు మండలం కొల్లేటికోట గ్రామంలో మంగళవారం సాయంత్రం కొల్లేరు ప్రజల సమస్యలు, వారి ప్రస్తుత జీవన పరిస్థితులను పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర సాధికార కమిటీ సభ్యులు కొల్లేటికోటలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రజల సమస్యలు తెలుసుకుని, వారి నుండి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కేంద్ర సాధికారిక కమిటీ సభ్యులతో కలిసి , రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామక ృష?ంరాజు, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఎమ్మెల్యేలు డా. కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతంలో 3 లక్షలకు పైగా ప్రజలు నివసిస్తున్నారని, కొల్లేరు ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణి సంరక్షణతో పాటు ఆ ప్రాంత ప్రజల జీవన స్థితిగతులు కూడా ముఖ్యమేనన్నారు. కొల్లేరు ప్రాంత ప్రజలు పర్యావరణ ప్రేమికులని, పక్షులను కాపాడుతూ అటవీ చట్టాలను గౌరవిస్తూ ఉంటారన్నారు. పర్యావరణం, పక్షులతోపాటు ఈ ప్రాంతంలోని ప్రజలు కడుపునిండా ఆహరం అందించేలా వారికి న్యాయం చేసేందుకు కృషిచేస్తామన్నారు. కొల్లేరు ప్రాంత సమస్య ఎన్నో దశాబ్దాల నాటిదన్నారు. గతంలో కొల్లేరు ఆపరేషన్ సమయంలో సరిహద్దులు సరిగ్గా గుర్తించని కారణంగా వచ్చిన గందరగోళమని, దాంతో అక్కడి ప్రజల మనుగడ ప్రస్నార్థకమైందన్నారు. ఆ ప్రాంతంలోని జీరాయితీ రైతుల హక్కులు హరించబడ్డాయన్నారు. కొల్లేరు ప్రాంతాల ప్రజల సమస్యలపై డిప్యూటీ స్పీకర్ రఘురామక ృష?ంరాజు, ఎమ్మెల్యేలు డా. కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు ప్రభ ృతులు కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్రయాదవ్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి విన్నవించగా, సుప్రీం కోర్ట్ కేంద్ర సాధికార కమిటీ ని నియమించిందని, ఇది కొల్లేరు ప్రాంత ప్రజల మొదటి విజయమన్నారు. కొల్లేరు ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణి సంరక్షణ తో పాటు ప్రజల జీవనస్థితిగతులు కూడా పరిశీలించి ఇక్కడి ప్రజలకు న్యాయం జరిగేలా కేంద్ర సాధికార కమిటీ నివేదిక ఇస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామక ృష?ంరాజు మాట్లాడుతూ కొల్లేరు ప్రాంత ప్రజల జీవన స్థితిగతులను ఈ ప్రాంత ఎమ్మెల్యే లు అందరూ కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ద ృష్టికి తీసుకువెళ్లి వారికి న్యాయం చయవలసిందిగా కోరామని, అదేవిధంగా కొల్లేరు ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణి సంరక్షణకు ఎటువంటి విఘాతం కలగకుండా ఉండేలా కొల్లేరు పరిధిని కాంటూర్ 5 నుండి 3 కు తగ్గించేందుకు కోరామన్నారు. కొల్లేరు ఆపరేషన్ సమయంలో భూములు కొల్పిన జిరాయితీ భూమిదారులకు పరిహారంగా 5వ కాంటూర్ బయట భూమి అందించాలని కోరామన్నారు. కొల్లేరు ప్రాంత ప్రజలకు న్యాయం చేసేందుకు క ృషిచేస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా కొల్లేరుప్రాంతంలో పక్షులను కాపాడుకుంటాం, పర్యావరణాన్ని పరిరక్షిస్తామని అక్కడి ప్రజల చేత రఘురామక ృష?ంరాజు ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతంలో 122 గ్రామాలున్నాయని, కొల్లేరు ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల రక్షణ, ప్రజల సమస్యలను పరిశీలించేందుకు కేంద్ర సాధికార కమిటీ సభ్యులు రెండురోజులపాటు జిల్లాలో పర్యటిస్తారన్నారు.

కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నామని, కొల్లేరు ప్రాంత ప్రజల జీవన ప్రమాణాల స్థాయి పెంచి, కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కార దిశగా క ృషి చేస్తున్నామన్నారు. ఉప్పుటేరులో ఆక్రమణల కారణంగా వర్షాకాలంలో వరదల సమయంలో కొల్లేరు ప్రాంతంలో నీరు నిలబడి కొల్లేరు ప్రాంతంలోని గ్రామాలు ముంపు భయాన్ని ప్రతీ ఏటా ఎదుర్కుంటున్నాయన్నారు. కొల్లేరు ప్రాంతంలో పర్యావరణం, వన్యప్రాణులతో పాటు ఆ ప్రాంతంలో జీవించే ప్రజల జీవన స్థితిగతులను కూడా కమిటీ సభ్యులు పరిశీలించాలని కోరారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణతో పాటు ఎన్నో దశాబ్దాలుగా కొల్లేరు ప్రాంతంలో జీవిస్తున్న ప్రజలకు కూడా రక్షణ కల్పించాలని కోరారు. వారి మనోభావాలను కూడా పరిగణనలోనికి తీసుకోవాలన్నారు. కేంద్ర సాధికార కమిటీ సభ్యులు చంద్రశేఖర్ గోయల్ మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ పరిమితులకు లోబడి కొల్లేరు ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ తో పాటు ప్రజల స్థితిగతులను కూడా పరిశీలించి నివేదిక అందించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో అటవీ శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ ప్రభ ృతులు ప్రసంగించారు కమిటీ మెంబెర్ కార్యదర్శిలు డా. జె.ఆర్. భట్, జి. భానుమతి, కమిటీ సభ్యులు సునీల్ లిమాయే, ప్రకాష్ చంద్ర భట్, అటవీ ప్రిన్సిపాల్ చీఫ్ కన్సర్వేటర్ అజయ్ కుమార్ నాయక్, మత్యశాఖ కమీషనర్ రమాశంకర్ నాయక్, ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, డిఎఫ్ఓ లు శుభం, విజయ, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కమిటీ సభ్యులకు శ్రీపర్రు, కలకుర్రు, ఆటపాక, కొల్లేటికోట, పైడిచింతపాడు, ప్రత్తికోళ్లలంక, గుడివాకలంక, మొండికోడు, చాటపర్రు గ్రామాల ప్రజల ఘనంగా స్వాగతం పలుకుతూ కొల్లేరు ప్రాంత ప్రజల సమస్యలను తెలియజేస్తూ వినతి పత్రాలను సమర్పించారు.





# హరహరమహాదేవ శివోహం

## -అరుణాచల దేవాలయానికి ప్రధాన గోపురం నిర్మించింది వల్లాలమహారాజు.



మంత్రాలయం జూన్17 పల్లె వెలుగు. (ప్రతినిధి) అరుణాచలదేవాలయానికి ప్రధాన ఇప్పటికి దానిని వల్లాల గోపురం నిర్మించింది వల్లాల మహారాజు అంటారు. ఆయనకు ఇద్దరు భార్యలు. వారికి సంతానంలేదు. గొప్పశివభక్తుడు. ఆయన నిత్యం శివార్చన చేస్తుండేవాడు సంతానం కోసం. ఈశ్వరుడి అనుగ్రహం కలిగింది. కానీ చిన్న పరీక్ష పెట్టాడు. తన ప్రథమగణాలు అన్నింటినీ ఆరాజ్యానికి పంపించాడు. వారంతా కళావంతుల ఇళ్ళకు వెళ్ళారు. వారి ఎదురుగా కళావంతులు నాట్యం చేస్తున్నారు.తరువాత శివుడు మహారాజు వద్దకు వచ్చాడు. శివుడిని చూసి ఎవరో శివభక్తుడిలా ఉన్నాడని రాజు ఆహ్వానించాడు. అప్పుడు శివుడు తాను కళావంతుల నాట్యం చూస్తానన్నాడు. రాజు కబురుచేస్తే ఒక్కరు కూడా ఖాళీగా లేరు. అందువలన ఎవరూ రాలేదు. మహారాజు శివభక్తుడికి ఇచ్చిన మాట తప్పుతానని, చిన్న భార్యను పిలిచి నీవు శివభక్తుడి వద్దకు వెళ్ళి నాట్యం చెయమని ఆదేశించాడు. ఆమె వెళ్ళి నాట్యం చేయబోతే శివుడు వచ్చి స్ప ృశించాడు. వెంటనే శివుడు పసి పిల్లవాడిగా మారిపోయాడు. ఆవిడ ఆపిల్లవాడిని ఎత్తుకొని ఆనందంతో భర్తవద్దకు వెళ్ళి వచ్చింది. అప్పుడు పిల్లవాడి రూపంలోనే శివుడు మాట్లాడాడు ఇలా రాజా! నీవు ఎందుకు కొడుకు కావాలన్నావో నాకు తెలుసు. రాజ్యానికి వారసుడి కోసం కాదు. నీవు చనిపోయాక అంత్యేష్టి సంస్కారం చేయటానికి కొడుకుకావాలని అనుకున్నావు. నీకువరం ఇస్తున్నాను. నీకు అంత్యేష్టి సంస్కారం, ప్రతీ సంవత్సరం తద్దినం నేనే పెడతానన్నాడు. అలాగే రాజు శరీరం విడిచి పెట్టాకా అంత్యేష్టి సంస్కారం శివుడే చేసాడు. ఇప్పటికీ ప్రతి సంవత్సరం పల్లికొట్టు కోట అనే ఊరికి పల్లకీలో అరుణాచల ఈశ్వరుడు, అపితకుచాంబ ఉత్సవ విగ్రహాలను తీసుకువెళ్ళి, బ్రాహ్మణులు తద్దిన మంత్రాలను చెప్పి, శివుడితో రాజుగారికి తద్దినం పెట్టిస్తారు. ఇప్పటికీ భగవంతుడు ఒక సామాన్యుడికి తద్దినం పెట్టడం ఏమిటి? అదీ భక్తవత్సలత అంటే. ఇంతకన్నా పరమేశ్వరుని క ృపకు ఏమి నిదర్శనం కావాలి.

## కేంద్ర సాధికార కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఘన స్వాగతం





ఏలూరుచీఫ్ బ్యూరో, జూన్, 17: పల్లె వెలుగు. కొల్లేరు ప్రాంతంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం ఏలూరు చేరుకున్న కేంద్ర సాధికార కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా కమిటీ గౌరవ సభ్యులు చంద్రశేఖర్ గోయల్ కు,మెంబెర్ కార్యదర్శిలు డా. జె.ఆర్. భట్, జి. భానుమతి, కమిటీ సభ్యులు సునీల్ లిమాయే, ప్రకాష్ చంద్ర భట్ లకు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. కేంద్ర సాధికార కమిటీ తో పాటు జిల్లా పర్యటనలో పాల్గొననున్న రాష్ట్ర అటవీ శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము కి కూడా పూలమొక్కను అందించి కలెక్టర్ వెట్రిసెల్వి స్వాగతం పలికారు. ఎస్పీ కె. ప్రతాప్ శివకిశోర్, ఎమ్మెల్యే లు డా. కామినేని శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు, డిఎఫ్ఓ లు శుభం, విజయ, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, ప్రభ ృతులు పాల్గొన్నారు.

## దేశంలో రైలు ప్రయాణికులకు శుభవార్త

రైలు ప్రయాణికులకు భారతీయ రైల్వే శాఖ ఒక తీపి కబురు అందించింది. దేశవ్యాప్తంగా ప్రయాణికుల సౌకర్యార్థం కొత్తగా 200 రైళ్లను నడిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష?వ్ తెలిపారు. ఈ విషయాన్ని ఆయన నేడు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. మొత్తం 200 కొత్త రైళ్లలో 50 నమో భారత్ రైళ్లు, 100 మెమూ (%వీజువీఖ%) రైళ్లు, మరో 50 అమ ృత్ భారత్ రైళ్లు ఉంటాయని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.

# కర్నూలు జిల్లా సమగ్రాభివృద్ధి కి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నాం



## క్రీడల అభివృద్ధికి స్టేడియం ల ఏర్పాటు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్

కర్నూలు, పల్లె వెలుగు.....కర్నూలు జిల్లా సమగ్రాభివ ృద్ధి కి అన్ని విధాలుగా చర్యలుతీసుకుంటున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్ పేర్కొన్నారు.మంగళవారం ఉదయం కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామం జగన్నాథ గట్టు వద్ద ఉన్న టిడ్కో గ ృహాలకు ఎదురుగా ఆరు ఎకరాల్లో గ్రీన్ కో కంపెనీ సిఎస్ఆర్ నిధులతో నిర్మిస్తున్న క్రికెట్ స్టేడియం, క్రీడా కాంప్లెక్స్ కు మంత్రి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ల, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ బాబు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ హైవే దగ్గర్లో క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమన్నారు... ఈ స్టేడియం ఏర్పాటు కర్నూలు జిల్లాలో అభివ ృద్ధికి చిహ్నంగా నిలుస్తుందన్నారు.. అదే విధంగా కోడుమూరు నియోజకవర్గంలో బాల సాయిబాబా స్కూల్ పక్కన ఉన్న ఏసీఏ క్రికెట్ గ్రౌండ్ లో కూడాస్టేడియం అభివ ృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు..క్రీడల వల్ల జీవితంలో కూడా చాలా క్రమశిక్షణ కలిగి ఉంటారని మంత్రి తెలిపారు... గ్రీన్ కో కంపెనీ పి 4 విధానం ద్వారా ముందుకు వచ్చి సి ఎస్ ఆర్ కింద స్టేడియం నిర్మించడం అభినందించాల్సిన విషయమన్నారు.. అదే విధంగా ప్రపంచంలోనే అతి పెద్దదైన పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ కర్నూలు జిల్లాలో ఏర్పాటు కావడం సంతోషంగా ఉందన్నారు..జిల్లాలో మరిన్ని మంచి పరిశ్రమలు తీసుకొని వచ్చి ఉపాధి అవకాశాలు కూడా కల్పించే విధంగా క ృషి చేస్తున్నామన్నారు.. 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు... ప్రతి నియోజకవర్గంలో ఎమ్ఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి అవకాశాల కల్పనకు ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నామన్నారు..పత్తికొండ లో ఏర్పాటు చేయనున్న టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ను కూడా త్వరలోనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలు అయిన తిరుపతి, అనంతపురం, కడప లలో మంచి స్టేడియం లు ఉన్నాయన్నారు..అదే విధంగా కర్నూలులో నిర్దిష్ట మరియు కేంద్రీక ృత స్టేడియం ఒకటి ఉండాలనే ఉద్దేశ్యంతో చర్యలు తీసుకుంటున్నామన్నారు. కోడుమూరు నియోజకవర్గంలో బాల సాయిబాబా స్కూల్ పక్కన ఉన్న ఏసీఏ క్రికెట్ గ్రౌండ్ లో రెండు స్టేడియం లను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నారని కలెక్టర్ తెలిపారు.. ప్రతి నియోజకవర్గంలో ఒక స్టేడియం ఉంటే క్రీడాకారులకు ఎంతగానో లబ్ది చేకూరుతుందన్నారు... లక్ష్మీపురం గ్రామం జగన్నాథ గట్టు వద్ద ఉన్న టిడ్కో గ ృహాలకు ఎదురుగా క్రికెట్ స్టేడియం ను అభివ ృద్ధి చేయడమే కాకుండా క్రికెట్ తో పాటు బాస్కెట్ బాల్, కబడ్డీ, ఇండోర్ స్టేడియం షటిల్, స్విమ్మింగ్ తదితర అన్ని రకాల సదుపాయాలతో అత్యుత్తమ కేంద్రంగా తీర్చిదిద్దుతామని గ్రీన్ కో కంపెనీ ముందుకు రావడం జరిగిందన్నారు... ఇక్కడ పిల్లల ప్రతిభను గుర్తించి వారికి ఆహారం, వసతి సౌకర్యాలతో పాటు 15 సంవత్సరాల వరకు 40 మంది ప్రత్యేకమైన కోచ్ లతో ప్రత్యేక శిక్షణ ఇచ్చి క్రీడాకారులను బయటకు తీసుకొని రావాలనే ఉద్దేశ్యంతో ఈ స్టేడియం ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి పాణ్యం నియోజకవర్గంలో పర్యటన కు వచ్చిన సమయంలో పి4 విధానం లో గ్రీన్ కో కంపెనీ వివిధ రంగాల అభివ ృద్ధికి రూ.10 కోట్లను ప్రకటించడం జరిగిందన్నారు... ఇప్పుడు రూ.4 కోట్లతో స్టేడియం ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఆరు నెలల సమయంలో స్టేడియం పూర్తి చేసే విధంగా గ్రీన్ కో కంపెనీ యాజమాన్యం చర్యలు తీసుకుంటున్నారన్నారు... స్టేడియం ఏర్పాటుకు 6 ఎకరాల భూమిని మున్సిపల్ కార్పొరేషన్ స్వాధీనం చేయడం జరుగుతుందన్నారు.. ఇక్కడ ఏర్పాటు చేయనున్న స్టేడియం ను క్రీడాకారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు... పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ కర్నూలు కి క్రికెట్ స్టేడియం రావడం చాలా సంతోషించాల్సిన విషయం అన్నారు.. కర్నూలు జిల్లా నుండి ఎంతోమంది క్రీడాకారులు బాగా రాణిస్తున్నారన్నారు.. గ్రీన్ కో వారి సహకారంతో లక్ష్మీపురం జగన్నాథ గట్టు వద్ద 6 ఎకరాలలో స్టేడియం, క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసి, క్రీడాకారులకు శిక్షణ ఇచ్చి భోజన, వసతి సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు.. గ్రీన్ కో కంపెనీ యాజమాన్యం సిఎస్ఆర్ నిధుల కింద గ్రామాల్లో అభివ ృద్ధి పనులను చేస్తున్నారన్నారు.... చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమన్నారు.. క్రీడల్లో బాగా రాణించినట్లయితే జీవితంలో స్థిరపడతారన్నారు.. విద్యార్థులందరూ తమకు ఇష్టమైన రంగాన్ని ఎంచుకొని జీవితంలో ముందుకు వెళ్ళాలని ఎమ్మెల్యే కోరారు...పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ బాబు మాట్లాడుతూ కర్నూలులో గ్రీన్ కో ఈ ప్రాజెక్ట్ చేయడం చాలా అభినందించాల్సిన విషయమన్నారు.. ఈ ప్రాజెక్ట్ ద్వారా కర్నూలు జిల్లాకు మరింత అందం చేకూరుతుందన్నారు... మండల స్థాయిలో చాలా మంది క్రీడాకారులు ఉన్నారని, వారు అవకాశాల కొరకు హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వెళ్ళేవారన్నారు.. ప్రతి ఒక క్రీడాకారునికి న్యాయం జరిగే విధంగా గ్రీన్ కో వారి ద్వారా జిల్లా కలెక్టర్ కర్నూలు లో స్టేడియం ఏర్పాటు చేయించడం గర్వించదగ్గ విషయమన్నారు... రాబోయే కాలంలో ఇలాంటి స్టేడియం లు మరిన్ని రావాలని, ఉమ్మడి జిల్లాలో ఉన్న విద్యార్థులు, క్రీడాకారులకు మరిన్ని మంచి అవకాశాలు రావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పం పి4 మోడల్ సంకల్పానికి ఇది ఒక ఉదాహరణ అన్నారు.. అధిక నెట్వర్క్ ఉన్న వ్యక్తులు ఎవరైతే ఉన్నారో వారు అందరూ సమాజానికి మంచి జరిగే విధంగా ఉండడమే పి4 మోడల్ అన్నారు...గ్రీన్ కో కంపెనీ లో ఏదైతే గ్రీన్ ఉందో అదే విధంగా ఇక్కడ ఏర్పాటు చేయనున్న స్టేడియం ను కూడా గ్రీన్ స్టేడియం గా అదుతేంగా ఏర్పాటు చేయనున్నారన్నారు.... కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ క్రీడల అభివ ృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. కర్నూలులో స్టేడియం ఏర్పాటు వల్ల ఎంతో మంది క్రీడాకారులు తయారవుతారన్నారు.. క్రీడల వల్ల విద్యార్థులకు మంచి భవిష్యత్ లభించే అవకాశం ఉందని, ఇలాంటి అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివ ృద్ధి చేయడమే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య లక్ష్యం అన్నారు.. పరిశ్రమలు ఎన్నో తీసుకొని వచ్చేందుకు మంత్రి క ృషి చేస్తున్నారన్నారు... అభివ ృద్ధి పనులకు కుడా తగిన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు.. కార్యక్రమంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, గ్రీన్ కో కంపెనీ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ రావు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, గ్రీన్ కోఅసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.








# చట్ట ప్రకారం జీఎస్టీ సజావుగా చెల్లించేలా ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలి





## జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా

పల్లె వెలుగు......చట్ట ప్రకారం జీఎస్టీ సజావుగా చెల్లించేలా ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్ లోని క్యాంప్ కార్యాలయంలో జీఎస్టీ అంశంపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించి పన్ను చెల్లింపు దారులు సక్రమంగా జీఎస్టీ చెల్లించేలా కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ కు సహకరించాలని అధికారులను ఆదేశించారు.. రిజిస్టర్ చేసుకోకుండా వ్యాపారాలు చేసేవారు, కాంట్రాక్టర్లను రిజిస్ట్రేషన్ చేయించి జిఎస్టి పన్ను చెల్లించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. జిఎస్టి చట్ట ప్రకారం డిఫాల్టర్ల ప్రాపర్టీస్ ను గుర్తించి, రికవరీ చేయించడంలో రెవిన్యూ శాఖ అధికారులు కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ల కు తగిన సహకారం అందజేయాలని ఆదేశించారు. అలాగే నకిలీ డాక్యుమెంట్ల తో అక్రమ రవాణా చేసే వారి విషయంలో మైనింగ్ శాఖ, రవాణా శాఖ అధికారులు కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ తో సమన్వయంతో పని చేయాలని సూచించారు. అలాగే ఇంజనీరింగ్ శాఖలు ఆయా శాఖలకు సంబంధించిన కాంట్రాక్టర్లు జిఎస్టి పన్ను సక్రమంగా చెల్లించేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా ప్రైవేట్ సంస్థలు, ఔట్సోర్సింగ్, ఇతర ప్రభుత్వ శాఖల్లో పని చేసే ఉద్యోగులు ప్రొఫెషనల్ టాక్స్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. ఆయా శాఖలకు సంబంధించి జీఎస్టీ పన్ను చెల్లింపు పై సంపూర? అవగాహన కోసం సంబంధిత శాఖల అధికారులతో ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ కమర్షియల్ ట్యాక్స్ అధికారులను ఆదేశించారు. ప్రతి నెల సమన్వయ సమావేశాన్ని నిర్వహిస్తా మని, ఆ లోపు ఆయా ప్రభుత్వ శాఖలు ఎందుకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు . సమావేశంలో కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్మెంట్ జాయింట్ కమిషనర్ సుధాకర్ రావు, డిప్యూటీ కమిషనర్ సురేష్, ఇంచార్జి డిఆర్ఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి చిరంజీవి, డ్వామా పిడి వెంకటరమణయ్య, పత్తికొండ ఆర్డీఓ భరత్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, డీపీఓ భాస్కర్, గనుల శాఖ అధికారి రవిచంద్, డిటిసి శాంత కుమారి, తదితరులు పాల్గొన్నారు..

# "మెడికల్ కాలేజీలోని పోస్టల్ భర్తీపై దళారుల మాట నమ్మొద్దు"



కర్నూలు పల్లె వెలుగు....జిల్లాలోని మెడికల్ కాలేజీలో వివిధ కేటగిరీలు చెందిన పోస్టుల భర్తీ విషయంలో ఫైనల్ మెరిట్ లిస్టు పూర్తిగా నియమ నిబంధనల మేరకు తయారు చేశామని ఈ పోస్టుల భర్తీలో ఎటువంటి అక్రమాలకు తావు లేదని ఎవరైనా దళారులు ప్రలోభాలకు గురి చేస్తే నమ్మవద్దని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రలోభాలకు గురి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు అదేవిధంగా 19 జరుగుతున్న కౌన్సిలింగ్లో కార్డియాలజీ టెక్నీషియన్ పోస్టులకు కౌన్సిలింగ్ ఉండదన్నారు. కార్డియాలజీ టెక్నీషియన్ పోస్టుల కౌన్సిలింగ్ తేదీ మరలా ప్రకటిస్తామన్నారు. సర్టిఫికెట్స్ జెన్యూన్ అని తేలిన తర్వాతనే వేతనాలు చెల్లిస్తామని సర్టిఫికెట్లు ఫేక్ అని తేలితే వారిపై క్రిమినల్ చర్యలు కూడా తీసుకుంటామని కూడా తెలిపారు.

## సిసి రోడ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ



అమరాపురం పల్లె వెలుగు.. .జూన్ 17: జాతీయ ఉపాధి హామీ గ్రామీణ అభివ ృద్ధి పథకంలో భాగంగా సిసి రోడ్ల నిర్మాణానికి మరియు డ్రైనేజీల నిర్మాణాలకు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వాములు భూమి పూజలు చేశారు. అమరాపురం మండలంలోని ఆలద పల్లిలో మంగళవారం స్థానిక బస్టాండ్ నందు పనులను ప్రారంభించారు. గ్రామంలో ప్రధాన రహదారి గుంతల మయంగా మారి వర్షపు నీరు నిలుస్తుండడంతో గ్రామస్తులు పాదాచారాలు తీవ్ర ఇబ్బందులు పడుతుండేవారు డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో స్థానిక నాయకులు ఎమ్మెల్యే ద ృష్టికి తీసుకు వెళ్ళగా మంగళవారం పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గణేష్, స్థానిక నాయకులు తాలూకా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మంజు తారక్, డిఇ మననాయక్ తహసిల్దార్ నరసింహం, ఎంపీడీవో రామారావు, పంచాయతీ కన్వీనర్ ఎంజారప్ప, జనసేన మండల కార్యదర్శి గురు, తదితర నాయకుడు పాల్గొన్నారు.

# మార్పులతో నగర రూపురేఖలు మార్చాలి

## నగరపాలక అధికారులతో మంత్రి టీజీ భరత్

**ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాలపై సమీక్ష**

**అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి**

**బ్యానర్లు, పోస్టర్లు అతికించడం మానుకోకపోతే కేసులు**



కర్నూలు పల్లె వెలుగు...నగర రూపురేఖలు మార్చేందుకు అవసరమైన మార్పులు చేపట్టి, కర్నూలును రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్, నగరపాలక అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కమిషనర్ యస్.రవీంద్ర బాబుతో కలిసి ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాల అధికారులు, ప్లానింగ్ సెక్రటరీలతో సమీక్ష నిర్వహించారు. ముందుగా గుత్తేదారులతో మాట్లాడారు. అభివ ృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, లెస్‌లకు 5% కంటే ఎక్కువ పోవద్దని సూచించారు. 5% కంటే ఎక్కువ లెస్‌లకు టెండర్ వేసిన పనులపై, క్వాలిటీ కంట్రోల్ బోర్డు ద్వారా నాణ్యత ప్రమాణాలు తనిఖీలు చేశాకే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అదే విధంగా పనులు దక్కించుకుని ప్రారంభించకుండా జాప్యం చేస్తే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని మంత్రి హెచ్చరించారు. అనంతరం పట్టణ ప్రణాళిక విభాగ అధికారులతో, ప్లానింగ్ కార్యదర్శులతో మాట్లాడారు. నగరాన్ని సుందరంగా, అందంగా ఉండాలంటే పట్టణ ప్రణాళిక సిబ్బంది పర్యవేక్షణ చాలా కీలకమైనదన్నారు. ఆక్రమణలు ఉపేక్షించొద్దని, దీనిపై పైస్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. వెండర్స్ జోన్లను త్వరితగతిన ఏర్పాటు చేయాలని, బహిరంగ ప్రదేశాల రహదారులపై తోపుడు బండ్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో వీధి వ్యాపారులు ఎంతమంది ఉన్నారో, అనుమతులు ఎంత మంది తీసుకున్నారో వంటి వివరాలను వారంలోగా తనకు అందజేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బందులు ఎక్కువ ఉన్న ప్రదేశాల్లో రహదారుల ఆక్రమణలపై చర్యలు తీసుకునేందుకు ఎట్టిపరిస్థితుల్లోనూ ఆలస్యం చేయొద్దని స్పష్టం చేశారు. రహదారులపై, కూడళ్లపై బ్యానర్లు, పోస్టర్లు అతికించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత వ్యక్తులు జరిమానాతో వినకపోతే, కేసులు నమోదు చేసేందుకు వెనకాడొద్దని స్పష్టం చేశారు. అభివ ృద్ధి పనులకు ఆటంకం కలిగించే ఆక్రమణలు తక్షణమే తొలగించాలని, ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలు అన్వేషించి వెండర్ జోన్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రాంతాలు సుందరంగా తీర్చిదిద్దేందుకు, క్షేత్రస్థాయిలో ఉన్న సిబ్బంది ప్రణాళిక రూపొందించాలని, అందుకనుగుణంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఎంఈ లీల ప్రసాద్, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అంజాద్ బాష, కార్పొరేటర్ పరమేష్, డిఈఈలు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కేపసీ కళాశాల వైస్ ఛైర్మన్ డా. సునీల్ రాజ్ జన్మదిన వేడుకలు




పల్లె వెలుగు.. : కుప్పం జూన్ 17: కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్ సునీల్ రాజ్ జన్మదిన మంగళవారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గొప్ప మించినది కళాశాల అభ్యున్నతికి క ృషి చేస్తానని పేర్కొన్నారు. కళాశాలలో పరిశోధన, సాంకేతికత ఆవిష్కరణ ద్వారా పరిశ్రమకు సిద్ధంగా ఉన్న యువతను స ృష్టించడం, వారు కోర్సులు పూర్తి చేసిన తర్వాత పొందగలిగే విధంగా విద్యార్థులను తీర్చి దిద్దుతామన్నారు. ఒక నియోజకవర్గంలోని 50 ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కళాశాల చైర్మన్ బీసీ నాగరాజ్, డాక్టర్ సునీల్ రాజ్, సెక్రటరీ సాగర్ రాజ్ లు నగదు బహుమతితో పాటు ప్రశంశ పత్రం అందించి వారిని సత్కరించారు. రాళ్ళబుదూరులోని సోషల్ వెలేౌర్ గర్ల్స్ హాస్టల్లో ఆర్ ఓ ప్లాంట్ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ భాస్కర్, ఆర్ అండ్ డి డైరెక్టర్ కోదండరామయ్య, లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ మహేష్ పాల్గొన్నారు.

# కుప్పం మహిళ శిరీషను ఫోన్‌లో పరామర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**రూ.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటన....పిల్లల చదువుకు హామీ**

**అన్ని విధాలా అండగా ఉంటానని, ధైర్యంగా ఉండాలని సిఎం భరోసా**



అమరావతి,చీఫ్ బ్యూరో జూన్ 17 పల్లె వెలుగు..చిత్తూరు జిల్లా ,కుప్పం మండలం, నారాయణపురం గ్రామంలో అప్పు తీర్చలేదని చెట్టుకు కట్టేసి అమానుషంగా వ్యవహరించిన ఘటనలో బాధితురాలు శిరీషతో సిఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారు. ఫోన్‌లో మాట్లాడి శిరీషను పరామర్శించి, ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో ఎప్పుడైనా వారి నుంచి వేధింపులు ఎదురయ్యాయా అని అడిగారు. పలు సందరాల్లో తమను ఇబ్బందిపెట్టారని ఆమె చెప్పారు. ఈ ఘటనలో పిల్లలు, తాను భయపడుతున్నామని ముఖ్యమంత్రికి బాధితురాలు గోడు వెళ్లబోసుకుంది. ఇటువంటి ఘటన దురద ృష?కరమని, ఇలాంటి వాటిని సహించే ప్రసక్తే లేదని సిఎం స్పష్టం చేశారు. మానవత్వం లేకుండా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చానని సిఎం అన్నారు. శిరీష పిల్లలు ఏం చదువుతున్నారో అడిగి తెలుసుకున్నారు. వారిని బాగా చదివించాని సూచించారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటానని....ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. అప్పుల బాధ, ఆర్థిక ఇబ్బందులతో బిడ్డలను చదివించుకోవడానికి ఇబ్బంది పడుతున్న శిరీష పరిస్థితిని తెలుసుకున్న ముఖ్యమంత్రి...అప్పటికప్పుడు ఆమెకు రూ.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ముగ్గురు పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని శిరీషకు ఫోన్‌లో సిఎం హామీ ఇచ్చారు. ఘటన, తదనంతర పరిణామాలపై తనకు నివేదిక ఇవ్వాలని, బాధిత కుటుంబానికి అందుబాటులో ఉండి అవసరమైన సాయం పూర్తిగా అందేలా చూడాలని సియం అధికారులను ఆదేశించారు.

# మావోయిస్టు నక్సలైట్లు దుశ్చర్యకు పాల్పడ్డారు.

## ముగ్గురికి ఉరివేసి.... 12 మంది స్థానికులను కిడ్నాప్ చేసినారు.

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు..) జూన్ 17: ఛత్తీస్ గఢ్ లో మావోయిస్టులు మంగళవారం ఘాతుకానికి పాల్పడ్డారు. విద్యార్థి సహా ముగ్గురికి ఉరి వేసి పాశవికంగా హత్య చేశారు. బీజాపూర్ జిల్లా పెద్దకోర్మా గ్రామంలో నక్సలైట్లు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారు. అంతేకాదు గ్రామానికి చెందిన ఇతరులపై కూడా దాడి చేసి దాదాపు 12 మందికిపైగా స్థానికులను కిడ్నాప్ చేసి తీసుకువెళ్లినట్లు వార్తలు వస్తున్నాయి. జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ మావోయిస్టుల బంధువులే టార్గెట్ గా నక్సలైట్లు ఈ చర్యకు పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం, లొంగిపోయిన నక్సలైట్లతో సంబంధాలు నెరపుతున్నవారిని శిక్షించడమే నక్సలైట్ల దాడి లక్ష్యంగా స్థానిక పోలీసులు భావిస్తున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. పెద్దకోర్మా గ్రామానికి చెందిన జింగు మోడియం, సోమ మోడియం, అనిల్ మడివి అనే వ్యక్తులను మంగళవారం సాయంత్రం నక్సలైట్లు తాళ్ళతో ఉరి వేసి చంపారు. నక్సల్స్ చర్యకు బలైనవారిలో ఒక విద్యార్థి కూడా ఉన్నారు. ఈ ముగ్గురిలో ఇద్దరు బాధితులు కొద్ది నెలల క్రితం ఆయుధాలతో ప్రభుత్వానికి లొంగిపోయిన దినేష్ మోడియం అనే నక్సలైట్ బంధువులుగా చెబుతున్నారు. బీజాపూర్ జిల్లాలో దినేష్ మోడియం కరడుగట్టిన మావోయిస్టు నాయకుడు. ఇతని లొంగుబాటు వ్యూహాత్మకంగా పోలీసులు లాభించినట్లు తెలుస్తోంది. ఈ ఘాతుక చర్యలకు మావోయిస్ట్ కమాండర్ వెల్ల దళం నాయకత్వం వహించినట్లు సమాచారం. కాగా ముగ్గురు వ్యక్తులను ఉరి వేసి చంపిన నక్సలైట్లు ఏడుగురు గ్రామస్తులపై కూడా దాడి చేసి గాయపరిచారు. మరో డజనుకుపైగా స్థానికులను తమ వెంట తీసుకువెళ్లారు. వీరి ఆచూకీ ఇప్పటి వరకు లభించలేదు. ఈ రాత్రి 8.30 గంటల వరకు కూడా నక్సల్స్ చేతిలో హత్యకు గురైనవారి కుటుంబ సభ్యులు పోలీసులు సంప్రదించలేదు. పెద్దకోర్మా గ్రామంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. నక్సల్స్ తమ వెంట తీసుకువెళ్లిన డజన్ మంది గురించి గ్రామస్తులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. మారుమూల ప్రాంతమైన పెద్దకోర్మాకు పోలీసులు ఈ రాత్రికి వెళ్లే అవకాశం కూడా లేదు. ఎందుకంటే నక్సలైట్లు ఆకస్మిక దాడి, లేదా మందుపాతర పేల్చే అవకాశమున్నట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు.



## వరంగల్ జిల్లా జర్నలిస్ట్స్ పిల్లలకు ఫీజు రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ

**- వరంగల్ జిల్లా కలెక్టర్, డీఈఓ కు కృతజ్ఞతలు తెలియజేసిన టీఎస్ జేయూ**



ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు.. జూన్ 17: వరంగల్ జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని టీఎస్ జేయూ వరంగల్ జిల్లా నాయకులు జిల్లా కలెక్టర్ నీ కోరగా తక్షణమే జిల్లా కలెక్టర్ జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ని కల్పించాలంటూ వరంగల్ జిల్లా డిఈఓ కి తెలియపరచగా వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం రోజున వరంగల్ జిల్లా డీఈఓ ఎం. జ్ఞానేశ్వర్ జర్నలిస్టు పిల్లలకి రాయితీ కల్పిస్తూ ప్రొసీడింగ్ కాపీని టీఎస్జేయు నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా టీఎస్ జేయు వరంగల్ జిల్లా నాయకులు వరంగల్ జిల్లాలో పనిచేస్తున్నటువంటి వర్కింగ్ జర్నలిస్టు పిల్లలకి ప్రైవేట్ పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ ప్రొసీడింగ్ కాపీని ఇవ్వడం పట్ల వరంగల్ జిల్లా కలెక్టర్ మరియు డీఈఓ కి క ృతజ్ఞతలు తెలియజేశారు.

